తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
బుధవారం
26 ఆగష్టు 2026
పేజీలు : 8
Follow :

### బ్రాండ్ తెలంగాణ'ను ప్రపంచస్థాయిలో బలోపేతం చేసేలా

# పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు
- ఆగస్టు 30న నీట్-పీజీ పరీక్ష.. అన్ని ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి,ఆగస్టు 25(జనంసాక్షి) :**
తెలంగాణను దేశ, విదేశీ పర్యాటకులకు ఆకర్షణీయమైన గమ్యస్థానంగా తీర్చిదిద్ది లి'బ్రాండ్ తెలంగాణ'ను ప్రపంచస్థాయిలో బలోపేతం చేయడంపైలి ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజ్జు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజ్జు వర్షాభావ పరిస్థితులు, నీట్-పీజీ పరీక్ష ఏర్పాట్లు, పర్యాటక అభివృద్ధి తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. లిపెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజ్జు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 27 ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను ప్రాధాన్యతా ప్రాతిపదికన అభివృద్ధి చేయాలని, ప్రతి జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను అనుసంధానిస్తూ సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.యాదాద్రి, భద్రాచలం, బాసర, వరంగల్, ఆలంపూర్, కీసరగుట్ట, కల్వకుర్తి, మెదక్, నల్గొండ, పోచంపల్లి, కరీంనగర్, చార్మినార్, గోల్కొండ, మేడిగడ్డ, పాఖల్, మణుగూరు, కవాల్, ఏటూరునాగారం, వేదురుకొండ, నాగార్జునసాగర్, మహబూబ్‌నగర్, నార్సాపూర్, చేర్యాల తదితర ప్రాంతాలతో పాటు బుద్ధ వాటర్ ట్రెయిల్ సర్క్యూట్, బౌద్ధ సర్క్యూట్‌లను సమగ్ర పర్యాటక గమ్యస్థానాలుగా అభివృద్ధి చేయాలని సీఎస్ సూచించారు.పర్యాటక ప్రాంతాల్లో రహదారులు, పార్కింగ్, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, శుభ్రత, సూచిక బోర్డులు, ఇతర సందర్శకుల సౌకర్యాలను మెరుగుపరచాలని సీఎస్ ఆదేశించారు. ప్రతి ప్రత్యేక పర్యాటక ప్రాంతానికి స్పష్టమైన అభివృద్ధి కార్యాచరణ, బాధ్యతలు, కాలపరిమితి రూపొందించి పనుల పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షించాలని సూచించారు. స్థానిక కళలు, హస్తకళలు, స్థానిక ఆహారం, సంస్కృతికి ప్రాధాన్యతనిస్తూ స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, హోమ్‌స్టేలు, స్థానిక గైడ్ సేవలను ప్రోత్సహించాలని తెలిపారు.తెలంగాణ సంస్కృతి, కళలు,హస్తకళలు,చారిత్రక వారసత్వం, స్థానిక ఆహారం, పండుగలు, సంప్రదాయాలను ప్రపంచానికి పరిచయం చేయడం ద్వారా 'బ్రాండ్ తెలంగాణ'కు ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని సీఎస్ తెలిపారు. ఫెయిర్లు, ఫెస్టివల్స్, వారసత్వ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. సమగ్ర తెలంగాణ పర్యాటక పోర్టల్, కృత్రిమ మేధ ఆధారిత ప్రయాణ ప్రణాళికలు, రియల్‌టైమ్ డేటా వ్యవస్థల ద్వారా పర్యాటకులకు సులభతరమైన, వ్యక్తిగతీకరించిన సేవలు అందించాలని తెలిపారు. పర్యాటక ప్రాంతాల సహజ, చారిత్రక ప్రత్యేకతలను కాపాడుతూ పర్యావరణహితంగా అభివృద్ధి చేయాలని ఆదేశించారు.ఆగస్టు 30న నిర్వహించనున్న



నీట్-పీజీ 2026 ప్రవేశ పరీక్షను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సీఎస్ ఆదేశించారు. రాష్ట్రంలోని 14 జిల్లాల్లో 56 పరీక్షా కేంద్రాల్లో 17,627 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్ష ఉదయం 9 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 12.30 గంటలకు ముగుస్తుందని, అభ్యర్థులు ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు.పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం, విద్యుత్, జనరేటర్ బ్యాకప్, వెలుతురు, వెంటిలేషన్ తదితర మౌలిక సదుపాయాలు సిద్ధంగా ఉండేలా ముందస్తు తనిఖీలు నిర్వహించాలని సీఎస్ తెలిపారు. అభ్యర్థుల గుర్తింపు, తనిఖీలను నిబంధనల ప్రకారం నిర్వహించాలని, మొబైల్ ఫోన్లు, బ్లూటూత్ పరికరాలు, ఏఐ గ్లాసెస్, స్పై కెమెరాలు తదితర నిషేధిత వస్తువులను అనుమతించరాదని ఆదేశించారు. ప్రశ్నాపత్రాల భద్రత, గోప్యతకు పూర్తి రక్షణ కల్పించాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.రాష్ట్రంలో ప్రస్తుతం 22 శాతం లోటు వర్షపాతం నమోదైందని, సెప్టెంబర్ చివరి వరకు పెద్దగా వర్షాలు కురిసే అవకాశం లేదని వాతావరణ నిపుణులు సూచించినట్లు సీఎస్ తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.20 కోట్ల ఎకరాల్లో పంటల సాగు జరిగిందని, గత వానాకాలంలో సుమారు 1.38 కోట్ల ఎకరాల్లో సాగు జరిగినట్లు తెలిపారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పంటలు, సాగునీరు, తాగునీటి లభ్యతను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డి.సి.పి.రామ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, డి.వై.ఎస్.ఓ.సురేష్ ,సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పురోగతి డబుల్ బెడ్ రూమ్ ల కేటాయింపుపై కలెక్టర్ సమీక్ష



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 25 జనంసాక్షి :**
ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల పురోగతి, రెండు పడక గదుల కేటాయింపుపై కలెక్టర్ భవేష్ మిశ్రా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత అధికారులతో మంగళవారం సమీక్ష జరిపారు. వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ళను లబ్దిదారులు వేగవంతంగా పూర్తి చేసుకునేలా అధికారులు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. మొదటి విడతలో కేటాయించిన ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేసి సత్వరమే గృహ ప్రవేశాలు జరిగేలా చొరవ చూపాలన్నారు. రెండు పడక గదుల ఇళ్ళను అర్హులైన వారికి కేటాయించడం జరుగుతోందని కలెక్టర్ గుర్తు చేశారు. ఇంకనూ అర్హుల జాబితాను ఖరారు చేయని ఆయా మండలాల అధికారులు తక్షణమే లాటరీ విధానం ద్వారా లబ్దిదారులను ఎంపిక చేసి జాబితా రూపొందించాలని, పారదర్శకంగా ఈ ప్రక్రియ నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని చోట్ల డబుల్ బెడ్ రూమ్ ల లబ్దిదారుల ఎంపిక పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం, ప్రస్తుత పరిస్థితి, మిగిలి ఉన్న పనులు, అవసరమైన మరమ్మతులకు సంబంధించిన వివరాల గురించి కలెక్టర్ మండలాల వారీగా అడిగి తెలుసుకున్నారు. కేటాయింపులకు సిద్ధంగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు అవసరమైన చోట తక్షణమే మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి వచ్చేలా చూడాలన్నారు. విద్యుత్, నీటి సరఫరా, ఇతర మౌలిక వసతులు కల్పించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. లబ్ధిదారులకు ఇళ్లు కేటాయించిన తర్వాత ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందుగానే అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.సమావేశంలో ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, డీ.ఆర్.ఓ గీత, నిజామాబాద్, బోధన్ ఆర్డీఓలు రాజేంద్రకుమార్, విజయ కుమారి, హౌసింగ్ డీ.ఈ లు గంగాధర్, రాజ్యలక్ష్మి, ఎ.ఈ నివర్తి, అన్ని మండలాల తహసీల్దార్ లు, హౌసింగ్, పంచాయతీరాజ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గేమింగ్ యాక్ట్ కేసులో ఏడుగురు నిందితుల అరెస్ట్

**- రూ. 7,730 నగదు, 8 మొబైల్ ఫోన్లు స్వాధీనం**

**కరీంనగర్, క్రైమ్ ఆగస్టు 25(జనంసాక్షి ) :**
కరీంనగర్ పట్టణంలోని శర్మనగర్‌లోని ఒక ఇంట్లో జూదం (గేమింగ్ యాక్ట్) ఆడుతున్న స్థావరంపై దాడి చేసి ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ దాడి మంగళవారం (25-08-2026) సాయంత్రం 06 గంటల సమయంలో జరిగింది. సంఘటనా స్థలం నుండి నిందితుల వద్ద నుంచి రూ. 7,730/- ల నగదు తో పాటు 08 మొబైల్ ఫోన్లను పోలీసులు సీజ్ చేశారు.
అరెస్టయిన నిందితుల వివరాలు:
బండ హరిబాబు (నివాసం: శర్మనగర్, కరీంనగర్)
బొల్లబత్తిని శ్రీనివాస్ (నివాసం: భగత్‌నగర్, కరీంనగర్)
గసిగంటి సంపత్ (నివాసం: కిసాన్ నగర్, కరీంనగర్)
చెల్లోజు అరుణ్ కుమార్ (నివాసం: కిసాన్ నగర్, కరీంనగర్)
రావుల అనిల్ కుమార్ (నివాసం: శర్మనగర్, కరీంనగర్)
బుసుమల్ల కిషోర్ (నివాసం: ఆర్‌టీసీ కాలనీ, కరీంనగర్)
చల్లోజి హరికృష్ణ (నివాసం: శర్మనగర్, కరీంనగర్)
అరెస్టయిన వారిపై తెలంగాణ గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు.



## హరిత గ్రామాలే లక్ష్యంగా వన మహోత్సవం



**గంగాధర:న్యూస్ 25 ఆగస్టు (జనం సాక్షి)** గంగాధర మండలం చర్లపల్లి (ఆర్) గ్రామంలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నూతనంగా నిర్మిస్తున్న గ్రామపంచాయతీ ఆవరణలో స్థానిక సర్పంచ్ ఎట్టెపు కనుకయ్యతో కలిసి ఎంపీడీవో దమ్మని రాము మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీవో దమ్మని రాము మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి సంరక్షించాలని, పర్యావరణాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. చెట్లు నాటడం వల్ల భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన గాలిని అందించవచ్చని తెలిపారు. హరితహారంలో భాగంగా గ్రామాన్ని పచ్చగా, పరిశుభ్రంగా ఉంచాలని పిలుపునిచ్చారు. అలాగే గ్రామంలోని ప్రధాన వీధుల్లో మొక్కలు నాటి వాటి సంరక్షణకు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నేరళ్ళ అయిలయ్య, ఆర్ఐ రాజు, కుమార్, సత్యప్రకాష్, ప్రశాంత్, పంచాయతీ కార్యదర్శి శేఖర్,మరియు వార్డు సభ్యులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



చిట్టాపూర్ **న్యూస్ 25 ఆగస్టు (జనం సాక్షి)**బాల్కొండ మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని గౌరవనీయులు చిట్టాపూర్ గ్రామ సర్పంచ్ సట్ల ప్రవీణ్ గారి అధ్యక్షతన పంపిణీ చేయటం జరిగింది. ఇందులో భాగంగా సర్పంచ్ సట్ల ప్రవీణ్ గారు మాట్లాడుతూ కొత్తగా రేషన్ కార్డులను పంపిణీ చేసి ప్రతి ఇంటికి రేషన్ బియ్యం అందేలా చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ ఉదయ్ అలాగే కాంగ్రెస్ నాయకులు మాటిగం గంగాధర్, గంగామల్లు, పవన్, శీను అలాగే అంగన్వాడీ టీచర్స్ గ్రామ యువకులు శేఖర్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

### ఫ్రీజర్‌ను వితరణ చేసిన రెడ్డి యువజన సంఘము

**ఎర్రట్ల న్యూస్ 25 ఆగస్టు (జనం సాక్షి)** గుమ్మిర్యాల్ గ్రామం రెడ్డి యువజన సంఘం వారు గ్రామపంచాయతీకి శవపేటిక (ఫ్రీజర్ను)వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ సర్పంచ్ మాట్లాడుతూ రెడ్డి యువజన సంఘం ఇంకా ఇలాంటి సామాజిక కార్యక్రమాలు చేయడంలో మీయొక్క భాగస్వామ్యం ఇలానే కొనసాగాలని కోరడమైనది. అదే విధంగా గ్రామంలో సివిల్ యూస్ ప్లాస్టిక్ నివారించడంలో తమ యొక్క భాగస్వామ్యం కావాలని కోరగా రెడ్డి యూత్ సంఘం సభ్యులు పూర్తిగామద్దతు ఇస్తామని తెలియజేసినారు. కార్యక్రమంలో సర్పంచ్ దేశ బోయిన జమున సంజీవ్, ఉపసర్పంచ్ జైడీ.కిషోర్, కార్యదర్శి రామకృష్ణ, కరోబార్ మారుతి మరియు రెడ్డి యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు

### వనమహోత్సవంలో మొక్కలు నాటిన సహకార అధికారులు

**సదాశివనగర్ ఆగస్టు 25 (జనంసాక్షి)** సదాశివనగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా సహకార అధికారి రాంమోహన్, క్లస్టర్ ఆఫీసర్ జి. నర్సిములు, సొసైటీ చైర్మన్ వర్కల్ కమలాకర్‌రావు మొక్కలు నాటారు.ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని వారు సూచించారు. కార్యక్రమంలో సెక్రెటరీ విగ్నేష్ గౌడ్, సొసైటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కార్డులతో పారదర్శకంగా సరుకుల పంపిణీ



**గన్నేరువరం, ఆగస్టు 25 (జనంసాక్షి):** చౌకదుకాణాల ద్వారా సరుకుల పంపిణీలో పారదర్శకత పాటించేందుకు ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులను ప్రవేశపెట్టిందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. మంగళవారం గన్నేరువరం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర గార్డెన్స్‌లో రేషన్ కార్డుదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ.. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన పేద, మధ్యతరగతి కుటుంబాలకు మరింత పారదర్శకంగా, సులభంగా సరుకుల పంపిణీ జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నారని అన్నారు. రేషన్ కార్డులు లేని అర్హులైన కుటుంబాలు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పేద ప్రజలకు ఆహార భద్రత కల్పించడంతో పాటు వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో గన్నేరువరం తాసిల్దార్ ఇప్ప నరేందర్, ఇన్చార్జి ఎంపీడీవో సురేందర్, స్థానిక సర్పంచ్ లచ్చిరెడ్డి, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ రఘు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొడ్డు సునీల్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముస్కు ఉపేందర్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కటుకం తిరుపతి, ఖాసీంపేట సర్పంచ్ కర్రె చంద్రయ్య, పార్టీ నాయకులు అలువాల కోటి, కొమ్మెర రవీందర్ రెడ్డి, మాతంగి అనిల్, , జెల్ల రాజేశ్వరి, శ్రీనివాస్, జైపాల్ రెడ్డి, అంజిరెడ్డి తోపాటు వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# నశాముక్త్ సమాజ నిర్మాణంలో యువత భాగస్వామ్యం కీలకం




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 25 జనం సాక్షి** :నశాముక్త్ సమాజ నిర్మాణంలో యువత భాగస్వామ్యం అత్యంత కీలకమని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు. మాదకద్రవ్యాల ప్రభావానికి యువత దూరంగా ఉండి, విద్య, క్రీడలు, నైపుణ్యాభివృద్ధి, నవకల్పన, దేశసేవ వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చార ు.మంగళ వారం నిజామాబాద్ భూమారెడ్డి కన్వెన్షన్ సెంటర్‌లో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమ ంలో భాగంగా నిర్వహించిన 'యాంటీ డ్రగ్ అవగాహన కార్యక్రమానికి' గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 'నశాముక్త భారత్ అభియాన్' విస్తృత ప్రజా ఉద్యమంగా రూపుదిద్దుకు ంటోందన్నారు. మాదకద్రవ్యాలపై చట్టపరమైన చర్యలతోపాటు యువతలో అవగాహన, చైతన్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించ చడం కూడా ఈ ఉద్యమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.యువతే దేశానికి బలం"యువతలోని శక్తి, ప్రతిభ, కలలే దేశానికి అతిపెద్ద సంపద. వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ మాదకద్రవ్యాలకు బలి చేయొద్దు" అని గవర్నర్ విద్యార్థులకు సూచించారు. స్వామి వివేకానంద పిలుపైన 'లేచి నిలబడండి.. మేల్కొనండి లక్ష్యాన్ని చేరుకునే వరకు ఆగకండి' అనే సందేశాన్ని యువత స్ఫూర్తిగా తీసుకోవాల న్నారు.. మిత్రుల్లో ఎవరైనా నశా వైపు వెళ్తున్నట్లు గుర్తిస్తే వారిని ఒంటరిగా వదిలేయకుండా మార్గదర్శనంతో సరైన దారిలోకి తీసుకురావాలని అన్నారు.'నశాకు నో.. జీవితానికి ఎస్' అనే నినాదం కేవలం నినాదంగా కాకుండా ప్రతి యువకుడి జీవిత సంకల్పంగా మారాలని ఆకాంక్షిం చారు.తల్లిదండ్రులు, ఉపాధ్యాయులదే కీలక పాత్రపిల్లలతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిరంతరం సంభాషిస్తూ నమ్మకం, ఆప్యాయతతో వ్యవహరించాలని గవర్నర్ సూచించారు. హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్‌గా తాను పనిచేసిన సమయంలో నశా వ్యతిరేక కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని స్వయంగా చూశానని తెలిపారు. యువత, కుటుంబాలు, విద్యాసంస్థలు, స్థానిక సమాజం కలిసికట్టుగా పనిచేస్తే సామాజిక సమస్యలను సమర్థంగా ఎం దాన కిషోర్, నగర మేయర్‌ఉమారాణి,నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ గుప్తా ఆర్మూర్ ఎమ్మెల్యే పి. రాకేష్ రెడ్డి,నిజామాబాద్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య లు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



**కామారెడ్డి, జిల్లా ప్రతినిధి ఆగస్టు 25 (జనం సాక్షి)**పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, పచ్చదనాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ పిలుపునిచ్చారు. మొక్కల పెంపకంతో పర్యావరణ సమతుల్యతను కాపాడుతూ భావితరాలకు పచ్చని, ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందించవచ్చని తెలిపారు.వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాఘవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆవరణలో డీఎఫ్ఓ నిరజ్, డీఆర్‌డీఓ దామోదర్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ అధికారి ముకుంద రెడ్డి, అధికారులు, గీత కార్మికులతో కలిసి అదనపు కలెక్టర్ విక్టర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రాఘవపూర్‌లో 1,200 ఈత మొక్కలను నాటారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వన మహోత్సవం కింద చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా రాఘవపూర్‌లో 1,200 ఈత మొక్కలు నాటినట్లు తెలిపారు. వివిధ శాఖలకు కేటాయించిన మొక్కలు నాటే లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించాలని అధికారులను ఆదేశించారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో మొక్కలు, అడవులు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయని విక్టర్ పేర్కొన్నారు. పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించడంతో పాటు వాతావరణ సమతు ల్యతను కాపాడేందుకు పచ్చదనాన్ని విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. వన మహోత్సవాన్ని కేవలం మొక్కలు నాటే కార్యక్రమంగా కాకుండా ప్రకృతి పరిరక్షణలో ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా భావించాలని సూచించారు. భావితరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, అవి వృక్షాలుగా ఎదిగే వరకు సంరక్షించాలని పిలుపు నిచ్చారు. నాటిన ప్రతి మొక్కను కాపాడినప్పుడే వన మహోత్సవం లక్ష్యం నెరవేరుతుందని తెలిపారు. పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా ఆరోగ్యకర మైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని నిర్మించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ రవి తేజ, అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్.వై. గిరి, తహసీల్దార్ హిమబిందు, పీడీ మెప్మా శ్రీధర్ రెడ్డి, అటవీ శాఖ, ఎక్సైజ్ శాఖ అధికారులు, గీత కార్మికులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కంటి దానం పట్ల ప్రజల్లో అవగాహన పెంచాలి




**కామారెడ్డి, జిల్లా ప్రతినిధి ఆగస్టు 25( జనం సాక్షి)**కంటి దానం పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించి, చూపు కోల్పోయిన వారికి కార్నియా మార్పిడి ద్వారా దృష్టిని అందించాలనే లక్ష్యంతో కంటి దాన పక్షోత్సవాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జె. వెంకటి తెలిపారు.కంటి దాన పక్షోత్సవాల్లో భాగంగా మంగళవారం కామారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నుంచి కామారెడ్డి రైల్వే స్టేషన్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, పారా మెడికల్ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య శాఖ సిబ్బంది, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ర్యాలీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ జె. వెంకటి మాట్లాడుతూ.. కంటి దానం అనేది మరణానంతరం కూడా మరొకరి జీవితంలో వెలుగులు నింపే మహోన్నత మానవతా సేవ అని అన్నారు. ఒక వ్యక్తి మరణానంతరం దానం చేసిన కార్నియాల ద్వారా చూపు కోల్పోయిన వారికి దృష్టిని పునరుద్ధరించే అవకాశం ఉంటుందని తెలిపారు.కంటి దానం గురించి ప్రజల్లో ఉన్న అపోహలు, అనుమానాలను తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. కంటి దానం చేయాలనే సంకల్పాన్ని ముందుగానే కుటుంబ సభ్యులకు తెలియజేయాలని , మరణం సంభవించిన వెంటనే సంబంధిత కంటి బ్యాంకు లేదా అధీకృత ఆరోగ్య సంస్థకు సమాచారం అందించడం ద్వారా కంటి సేకరణకు సహకరిం చవచ్చని సూచించారు .ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం లు, ఇతర ఫ్రంట్‌లైన్ సిబ్బంది ద్వారా కుటుంబ స్థాయిలో అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ రవీందర్ గౌడ్, డాక్టర్ స్వప్న, ఆప్తాల్మాలజిస్ట్, డాక్టర్ రాజు, డాక్టర్ చందన ప్రియా, ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ మల్లికార్జున్, రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షుడు రాజన్న, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ప్రదీప్ కుమార్, గంగాధర్, లింబాద్రి హరికిషన్, రవీందర్డ్డ్, వేణుగోపాల్, చెలపతి, శ్రీనివాస్ రెడ్డి, శ్యామల, రవి, రమణ, గణేష్ తదితరులు, వర్ద్ సఖి, ఎన్జీవో ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉదయం పాఠశాలకు మధ్యాహ్నం భోజనం ఆపై విశ్రాంతి




**ముత్తారం ఆగస్టు 25(జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారిస్తున్నాయి. పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రత్యేక నిధులు కేటాయించడంతో పాటు.. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు పలు కార్యక్రమాలు చేపడుతున్నాయి. 'మన ఊరు--మన బడి' వంటి కార్యక్రమాలతో సర్కారు బడుల రూపురేఖలు మార్చే ప్రయత్నం చేస్తోంది. అయితే కొందరు ఉపాధ్యాయుల తీరుతో ప్రభుత్వ లక్ష్యానికి విఘాతం కలుగుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓ గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఓ ఉపాధ్యాయురాలు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉదయం పాఠశాలకు వచ్చిన అనంతరం విద్యార్థుల బోధనపై పూర్తిస్థాయిలో దృష్టి సారించకుండా విశ్రాంతి తీసుకుంటున్నారని, పాఠశాల సమయంలోనే గాఢ నిద్రలోకి జారుకుంటున్నారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. దీంతో పిల్లలకు విద్యాబోధన ఎలా సాగుతుం దంటూ వారు ప్రశ్నిస్తున్నారు ..విద్యార్థుల కు పాఠాలు బోధించాల్సిన సమయం లో ఉపాధ్యా యురాలు విశ్రాంతి తీసుకుంటే తమ పిల్లలకు నాణ్యమైన విద్య ఎలా అందుతుందని వారు ప్రశ్నిస్తున్నారు. ఉపాధ్యాయుల పనితీరు విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉంటుందని.. ఇలాంటి వ్యవహారాలపై విద్యాశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పేర్కొంటు న్నారు.ఉదయం రాక మధ్యాహ్నం భోజనం ఆపై నిద్ర పాఠశాలకు ఉదయం వచ్చి.. మధ్యాహ్న భోజన సమయంలో భోజనం చేసి.. అనంతరం పాఠశాలలోనే విశ్రాంతి తీసుకుంటున్నారంటూ తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు .అంతేకాకుండా సహాయం అందించడంతో పాటు.. విద్యార్థుల చదువుకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయ బోధనా ఏర్పాట్లు చేయాలని తల్లిదండ్రులు సూచిస్తున్నారు.అదే సమయంలో విధుల పట్ల నిర్లక్ష్యం జరిగినట్లు విచారణలో తీసుకోవాలనిడిమాండ్ చేస్తున్నారు.

# పచ్చదనం కోసం మన అడుగు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 25( జనం సాక్షి)**పర్యావరణ పరిరక్షణతో పాటు పచ్చదనం పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కామారెడ్డి జిల్లా ఎస్పీ శ్రీ ఎం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి జిల్లాలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఎస్పీ స్వయంగా మొక్కలు నాటి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ పరిసరాల్లో మొక్కలు నాటి, వాటిని బాధ్యతగా సంరక్షించాలని సూచించారు. మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడటమే కాకుండా, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు.మొక్క నాటడం మాత్రమే కాదు.. దానిని సంరక్షించడం కూడా మన బాధ్యత" అని ఎస్పీ పేర్కొన్నారు. వనమహోత్సవాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రజలు, యువత, విద్యార్థులు పెద్ద ఎత్తున మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేస్తే పచ్చని కామారెడ్డిని నిర్మించవచ్చని ఎస్పీ తెలిపారు. మొక్కలను సంరక్షించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడటంతో పాటు రాబోయే తరాలకు ఆరోగ్యకరమైన జీవన వాతావరణాన్ని అందించ వచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అడ్మిన్ కె. నర్సింహారెడ్డి, ఏఆర్ డీఎస్పీ ఉదయభాస్కర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్, ఆర్ఐలు సంతోష్ కుమార్, నవీన్, కృష్ణ, టు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు చివరి గడపకు చేర్చేలా కృషి చేయాలి



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 25 జనం సాక్షి :**ప్రభుత్వ పథకాలు చివరి గడపకు చేర్చేలా అధికారులు కృషి చేయాలని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు.జిల్లా పర్యటన లో భాగంగా గవర్నర్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.కలెక్టర్ భవేష్ మిశ్రా జిల్లా అధికారులను గవర్నర్ కు పరిచయం చేశారు.అధికారులు తమ శాఖ చేపడుతున్న కార్యక్రమాల పురోగతిని గవర్నర్ కు వివరించారు.జిల్లా పై ఎల్ నీనో ప్రభావం ఉందా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు క్రాప్ డైవర్సిటీనీ ప్రోత్సహిస్తున్నారా అంటూ జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ప్రశ్నించారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు, జిల్లా ప్రజల జీవన ప్రమాణాలను పెంచేందుకు కృషి చేయాలన్నారు.గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం దాన కిషోర్, నిజామాబాద్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య లు పాల్గొన్నారు.

## సులభతరంగా బాధితులకు రక్తదాన సేవలు




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 25 జనం సాక్షి :**రక్తం కావాలంటే ఇక వాట్సాప్‌లో వెతకాల్సిన అవసరం లేకుండా సులభతరంగా బాధితులకు రక్తదాన సేవలను అందిస్తున్నట్లు వైద్యో యాప్ నిర్వాహకులు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుండె వైద్య నిపుణులు డాక్టర్ మిను స్పందన,గుండె శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ కార్తీక్ వల్లల మాట్లాడుతూ యాక్సిడెంట్, ఆపరేషన్ లేదా ప్రసవ సమయంలో అత్యవసరంగా రక్తం అవసరమైనప్పుడు డోనర్ కోసం సోషల్ మీడియాలో వెతకడం చాలా కష్టంగా ఉంటుందని ముఖ్యంగా అరుదైన బ్లడ్ గ్రూపులకు ఈ సమస్య మరింత ఎక్కువగా ఉంటుందన్నారు.ఈ సమస్యకు పరిష్కారంగా వైద్యో యాప్ లో "బ్లడ్ కనెక్ట్ " సేవను ప్రారంభించారు. పేషెంట్ యాప్‌లో బ్లడ్ గ్రూప్, అవసరమైన యూనిట్లతో బ్లడ్ రిక్వెస్ట్ అని పెట్టగానే, అదే బ్లడ్ గ్రూప్‌కు చెందిన రిజిస్టర్ అయిన డోనర్లకు సమాచారం వెళు ందన్నారు.స్పందించిన డోనర్ వివరాలను పేషెంట్‌కు అందిస్తామన్నారు.బ్లడ్ కనెక్ట్ పేషెంట్లకు పూర్తిగా ఉచితంగా ఒక సామాజిక సేవగా అందిస్తున్నామన్నారు.వైద్యో లో డాక్టర్ అపాయింట్‌మెంట్స్, డాక్టర్ సెర్చ్‌తో పాటు హోమ్ హెల్త్‌కేర్, ఫిజియోథెరపీ, నర్సింగ్ సేవలు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో ఆపరేషన్స్ మేనేజర్ డాక్టర్ మోనిష్ రెడ్డి,మార్కెటింగ్ మేనేజర్ వంశీ సల్ల లు పాల్గొన్నారు.

## జీవ ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన



**ముత్తారం ఆగస్టు 25(జనంసాక్షి):** రసాయన ఎరువులు,పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి జీవ శిలీంద్ర నాశనులు,జీవ ఎరువులు,సహజ కీటక నాశనులను వినియోగించాలని మండల వ్యవసాయ అధికారి జే.అనుష సూచించారు.మంగళవారం ముత్తారం మండలంలోని మైదంబండ రైతు వేదికలో ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.ట్రైకోడెర్మా విరిడీ,సూడోమోనాస్ ఫ్లోరోసెన్స్ ,పీఎస్‌బీ, అజోస్పైరిలం,వేపనూనె వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు లో భాగంగా ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ సాగు,నానో యూరియా, ఆయిల్‌పామ్ సాగుపై వివరించారు.అనంతరం పశువుల పేడలో ట్రైకోడెర్మా విరిడీ కలిపే విధానాన్ని ప్రయోగాత్మకంగా చూపించారు.సన్న రకాల వరి విత్తనాల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని,ప్రతి మంగళవారం జరిగే రైతు నేస్తం కార్యక్రమానికి హాజరు కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ బి.శశిధర్, రైతులు తదితరులు పాల్గొన్నారు

## ఎరువుల దుకాణాల్లో ఏడీఏ అంజని ఆకస్మిక తనిఖీలు



**ముత్తారం,ఆగస్టు 25(జనంసాక్షి):** ముత్తారం మండలంలోని ఎరువుల దుకాణాల్లో వ్యవసాయ సహాయ సంచాలకులు ఎన్. అంజని మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణా ల్లోని ఎరువుల రిజిస్టర్లు, ఈ-పాస్ వివరాలు, గ్రౌండ్ బ్యాలెన్స్‌ను పరిశీలించారు.ఎరువుల విక్రయాల్లో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని డీలర్లకు సూచించారు. ఎరువులను ఫర్టిలైజర్ యాప్ ద్వారా మాత్రమే విక్రయించాలని స్పష్టం చేశారు.ఎరువులను అధిక ధరలకు విక్రయించినా,నిబంధనలు ఉల్లంఘించినా సంబంధిత డీలర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎరువుల రిజిస్టర్లు, ఇతర రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.రైతులు కూడా లైసెన్స్ కలిగిన అధీకృత డీలర్ల వద్దే ఎరువులను కొనుగోలు చేయాలని, యాప్ ద్వారా బుక్ చేసుకున్న అనంతరం మాత్రమే ఎరువులు పొందాలని ఏడీఏ అంజని సూచించారు. రైతులు ఎరువుల కొనుగోలులో అప్రమత్తంగా ఉండాలని కోరారు.ఈ తనిఖీల్లో వ్యవసాయ అధికారి జె.అనుష పాల్గొన్నారు.



# పసుపు విలువ ఆధారిత ఉత్పత్తులతో రైతుల ఆదాయం పెంచాలి




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 25 జనం సాక్షి** :రైతుల సంక్షేమమే రాష్ట్ర, దేశ సంక్షేమమని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు.పసుపు సాగులో ఆధునిక సాంకేతికత, సహజ వ్యవసాయ పద్ధతులు, ప్రాసెసింగ్, విలువ ఆధారిత ఉత్పత్తులు, బలమైన మార్కెట్ అనుసంధానంతో రైతుల ఆదాయాన్ని పెంచాలని గవర్నర్ పిలుపునిచ్చారు .నిజామాబాద్ లోని జాతీయ పసుపు బోర్డు ప్రధాన కార్యాలయంలో మంగళవారం పసుపు రైతులతో ముఖాముఖి నిర్వహించారు.రైతుల సమక్షంలో ''సునహరి మిట్టి అభియాన్', మార్కెట్ అనుసంధాన కార్యక్రమాలను గవర్నర్ ప్రారంభించారు. ఉత్తమ రైతు సంఘాలకు గవర్నర్ మెమంటో లు అందించి అభినందించారు.అనంతరం గవర్నర్ పసుపు రైతులను ఉద్దేశించి మాట్లాడారు.నిజామాబాద్‌కు పసుపు సాగులో ప్రత్యేక గుర్తింపు ఉందని గవర్నర్ అన్నారు. సారవంతమైన నేలలు, రైతుల కష్టంతో ఈ ప్రాంతం దేశంలోని ప్రముఖ పసుపు ఉత్పత్తి కేంద్రంగా ఎదిగిందన్నారు. ఇక్కడ జాతీయ పసుపు బోర్డు ప్రధాన కార్యాలయం ఏర్పాటు కావడం ఈ ప్రాంత రైతుల చిరకాల ఆకాంక్షకు ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు. ఎంపీ ధర్మపురి అరవింద్ ప్రత్యేక చొరవ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆశీస్సులతో ఇది సాకారం అయ్యిందన్నారు. సాగును లాభదాయకంగా మార్చేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని చెప్పారు.పసుపు కేవలం వ్యవసాయ ఉత్పత్తి మాత్రమే కాదని.. భారతీయ సంస్కృతి, సంప్రదాయం, ఆయుర్వేదం, ఆధ్యాత్మికత, నిత్యజీవితంతో ముడిపడిన విలువైన సంపద అని గవర్నర్ పేర్కొన్నారు. భారతదేశ వ్యవసాయ వారసత్వానికి పసుపు ప్రతీకగా నిలుస్తోందన్నారు.భారత్‌ను ప్రపంచంలోనే అతిపెద్ద పసుపు ఉత్పత్తిదారుగా కొనసాగించడంతో పాటు.. పసుపు ప్రాసెసింగ్, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీకి ప్రపంచ కేంద్రంగా అభివృద్ధి చేయడమే జాతీయ పసుపు బోర్డు లక్ష్యమని గవర్నర్ అన్నారు. పసుపు పండించే రైతుకు కష్టానికి తగిన గిట్టుబాటు ధర లభించడంతో పాటు.. అంతర్జాతీయ మార్కెట్‌లో భారత పసుపుకు ప్రత్యేక గుర్తింపు లభించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. రైతులకు నాణ్యత పెంపు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, పంటకోత అనంతర నిర్వహణపై శిక్షణ అందించడం అభినందనీయమన్నారు.

# నిజామాబాద్‌లో ఘనంగా ఖేలో ఇండియా అస్మిత సూపర్ లీగ్ సెపక్‌తక్రా టోర్నమెంట్



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 25 జనం సాక్షి** :నిజామాబాద్‌లోని ప్రెసిడెన్సీ స్కూల్‌లో ఖేలో ఇండియా అస్మిత సూపర్ లీగ్ సెపక్‌తక్రా టోర్నమెంట్ ఘనంగా నిర్వహించారు.ఈ పోటీల్లో ప్రెసిడెన్సీ స్కూల్, గిరిరాజ్ స్కూల్‌కు చెందిన జూనియర్ విద్యార్థులు సుమారు 100 మంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రెసిడెన్సీ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ ఎన్. శామతా రెడ్డి, తెలంగాణ రాష్ట్ర సెపక్‌తక్రా అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఆర్. శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. అలాగే స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (సాయి ) అబ్జర్వర్ ప్రీతా కార్యక్రమానికి ప్రత్యేకంగా విచ్చేశారు.కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా సెపక్‌తక్రా అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జి. సంజీవ రెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ భాగారెడ్డి, ఇంటర్నేషనల్ ప్లేయర్ దీపిక, సురేష్, రజిత, వ్యాయమ ఉపాధ్యాయులు శ్రీనివాస్, లక్ష్మణ్ కుమార్, పవన్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, 2036 ఒలింపిక్ గేమ్స్‌ను దృష్టిలో ఉంచుకుని భారత ప్రధాని నరేంద్ర మోదీ చేపట్టిన అస్మిత కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రీడల్లో ప్రతిభను పెంపొందించుకుని భవిష్యత్తులో భారతదేశం తరఫున ఆడి దేశానికి మంచి పేరు, ప్రతిష్ఠ తీసుకురావాలని ఆకాంక్షించారు.ప్రథమ బహుమతి: గిరిరాజ్ కళాశాల ద్వితీయ బహుమతి: ప్రెసిడెన్సీ హై స్కూల్ తృతీయ బహుమతి: ప్రెసిడెన్సీ స్కూల్ విజేతలకు ముఖ్య అతిథులు శమంతా రెడ్డి , సాయి అబ్జర్వర్ ప్రణతి , ఆర్. శ్రీనివాస్ రెడ్డి , జి. సంజీవ రెడ్డి , భాగారెడ్డి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ సెపక్‌తక్రా అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఆర్. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రెసిడెన్సీ స్కూల్‌లో ఖేలో ఇండియా అస్మిత సూపర్ లీగ్ సెపక్‌తక్రా పోటీలను విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు క్రీడలపై మరింత ఆసక్తి పెంచుకుని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమాన్ని విజయవం తంగా నిర్వహించిన ప్రెసిడెన్సీ స్కూల్ యాజమాన్యం, సెపక్‌తక్రా అసోసియేషన్ ప్రతినిధులు, కోచ్‌లు విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు.

# వనమహోత్సవంలో భాగంగా మాస్ ప్లాంటేషన్



**ముత్తారం ఆగస్టు 25(జనంసాక్షి)** మండలంలోని మైదంబండ గ్రామంలో వనమహోత్సవంలో భాగంగా మాస్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్,ఎపీవో దయమని,ఏపీఎం స్వరూప పాల్గొని మొక్కలు నాటారు.పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామాల్లో పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని వారు సూచించారు .హరిపురం ,ముత్తారం ,ధర్యాపూర్,కేశన్‌పల్లి,పోతారంలక్కారం,అడవిశ్రీరాంపూర్‌తోపాటు ఆయా గ్రామాల్లో సర్పంచ్‌ల ఆధ్వర్యంలో వనమహోత్సవంలో భాగంగా మాస్ ప్లాంటేషన్ కార్యక్రమాలను నిర్వహించారు .గ్రామాల్లో విస్తృతంగా మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు చేపట్టారు.ఈ కార్యక్రమాల్లో సర్పంచ్‌లు మెంగని సమత తిరుపతి,సుధాటి రవీందర్‌రావు,రాపెల్లి రాజయ్య,పెగడ తిరుమల కుమార్, కొట్టె అన్నపూర్ణ ఉపేందర్,ఊట్ల చరణ్,ఉపసర్పంచ్ కూస తిరుపతి,గ్రామపంచాయతీ కార్యదర్శులు,టెక్నికల్ అసిస్టెంట్లు అంజన్న, మహేశ్,భాస్కర్,మాజీ ,సుదీర్ వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**కామారెడ్డి, జిల్లా ప్రతినిధిఆగస్టు 25 (జనం సాక్షి)**రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రజల ప్రాణాల రక్షణే లక్ష్యంగా కామారెడ్డి జిల్లా పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక తనిఖీలను ముమ్మరం చేశారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసి, న్యాయస్థానం ద్వారా శిక్షలు విధించేలా చర్యలు చేపడుతున్నారు.జిల్లాలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 38 మంది వాహనదారులకు శిక్షలు విధించడంతో పాటు మొత్తం రూ.40,700 జరిమానా విధించబడింది. మద్యం సేవించి వాహనం నడిపిన మరో ఐదుగురికి ఒకరోజు జైలు శిక్ష విధించబడింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాల ముప్పు గణనీయంగా పెరుగుతుందని తెలిపారు. మద్యం మత్తులో వాహనం నడిపే వ్యక్తి మాత్రమే కాకుండా, ఇతర వాహనదారులు, ప్రయాణికులు, పాదచారుల ప్రాణాలకు కూడా ప్రమాదం ఏర్పడుతుందని పేర్కొన్నారు.మద్యం సేవించి వాహనం నడిపే వారిపై



కేవలం జరిమానాతో సరిపెట్టకుండా, చట్ట ప్రకారం జైలు శిక్ష వంటి కఠిన చర్యలు కూడా తప్పవని ఎస్పీ స్పష్టం చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌ను అరికట్టేందుకు జిల్లాలో పోలీసులు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నారని తెలిపారు.ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని, మద్యం సేవించిన సమయంలో వాహనం నడపకుండా ప్రత్యామ్నాయ ప్రయాణ మార్గాలను ఎంచుకోవాలని ఎస్పీ సూచించారు. ప్రజల భద్రత కోసం పోలీసులు చేపడుతున్న చర్యలకు కోరారు.

# టెక్రియల్ చెరువులో గణేష్ విగ్రహాల నిమజ్జనం వద్దు

### కలెక్టర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 25 (జనం సాక్షి )**టెక్రియాల్ చెరువులో వినాయకుల నిమజ్జనం చేయడం వల్ల నీటి కలుషితకాలుష్యంతో రైతులు, పశువులకు తీవ్ర ఇబ్బందులువినాయక విగ్రహాల నిమజ్జనంతో నీరు కలుషితంపంటలపై ప్రభావం చెరువు నీటిపై ఆధారపడుతున్న రైతులకు న్యాయం చేయాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి పత్రం అందజేయడం జరిగింది.కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని టెక్రియాల్ గ్రామంలో సుమారు 560ఎకరాల విస్తీర్ణంలో ఉన్న చెరువు కాలుష్యంతో రైతులు, పశువుల పెంపకం దారులు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటు న్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకప్పుడు ఈ చెరువు నీటిని గ్రామ ప్రజలు తాగునీటి అవసరాలకు సైతం వినియోగించ ుకునేవారని, ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా మారిపోయి ందని వారు చెబుతున్నారు.దాదాపు పది నుంచి పదిహేనేళ్ల క్రితం వరకు చెరువు నీటిని ప్రజలు వినియోగించుకునే స్థాయిలో ఉండేదని స్థానికులు పేర్కొంటున్నారు. అయితే కాలక్రమేణా చెరువులో వినాయక విగ్రహాల నిమజ్జనాలు పెద్దఎత్తున నిర్వహించడం, విగ్రహాల తయారీలో ఉపయోగించే రంగులు, రసాయనాలు నీటిలో కలవడం తదితర కారణాలతో చెరువు నీరు తీవ్రంగా కలుషితమైందని వారు ఆరోపిస్తున్నారు.పశువులు తాగక.. రైతులకు నష్టం చెరువు నీరు కలుషితం కావడంతో ప్రస్తుతం పశువులు సైతం ఆ నీటిని తాగేందుకు నిరాకరిస్తున్నాయని గ్రామస్థులు




చెబుతున్నారు. కలుషిత నీటిని తాగిన పశువులు అనారోగ్యానికి గురికావడంతో పాటు, కొన్ని సందర్భాల్లో పశువులు మృతి చెందిన ఘటనలు కూడా చోటుచేసు కున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తిటెక్రియాల్ చెరువు నీటి నాణ్యతపై సంబంధిత అధికారులు సమగ్రంగా పరిశీలన చేపట్టి, నీటి నమూనాలను పరీక్షించాలని గ్రామస్థులు కోరుతున్నారు. చెరువు కాలుష్యానికి గల కారణాలను గుర్తించి, నీటిని శుద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే భవిష్యత్తులో చెరువు నీరు మరింత కలుషితం కాకుండా వినాయక విగ్రహాల నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. చెరువు నీటిపై ఆధారపడుతున్న రైతులు, పశువుల పెంపకందారుల సమస్యలను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా పరిశీలించి, వారికి న్యాయం చేయాలని టెక్రియాల్ గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.చెరువు నీటి కాలుష్యంపై శాస్త్రీయ పరీక్షలు నిర్వహించి, వాస్తవ పరిస్థితులను వెలుగులోకి తీసుకువచ్చి, రైతులకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.నిత్యము అనేకమంది ప్రజలు ఉదయం పూట స్నానాలు చేస్తారు వారికి చర్మ వ్యాధులు వస్తున్నాయి. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి చిట్టిబాబు, దూలంనారాయణ,గ్రామస్తులు పాల్గొన్నారు.

# వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటిన కరీంనగర్ రూరల్ పోలీసులు

**కరీంనగర్, క్రైమ్ ఆగస్టు 25 ( జనంసాక్షి )** :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో, ఆ ఆదేశాల మేరకు కరీంనగర్ రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు కరీంనగర్ రూరల్ మండలంలోని దుర్శేడు గ్రామంలో ఉన్న జెడ్పిపిఎస్ పాఠశాల ఆవరణలో సుమారు 100 మొక్కలను పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బందితో కలిసి నాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది మరియు సుమారు 250 మంది విద్యార్థులు పాల్గొన్నారు.అదేవిధంగా చర్లబుత్కూర్ గ్రామంలోని చెరువు కట్టపై సుమారు 100 ఈత, తాటి చెట్లను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, గౌడ కులస్తులు, గ్రామ సర్పంచ్



మరియు సుమారు 200 మంది పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాల్లో కరీంనగర్ రూరల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ ఏ. నిరంజన్ రెడ్డితో పాటు పోలీస్ స్టేషన్‌కు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

## మహా ధర్నా ను విజయవంతం చేయండి



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 25 జనం సాక్షి :**టి జి ఇ జే ఏ సి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 27 గురువారం ఉదయం 10 గంటలకు ధర్నా చౌక్ నిజామాబాద్ లో నిర్వహించబోయే మహాధర్నాను విజయవంతం చేయాలని టి జి ఇ జే ఏ సి జిల్లా చైర్మన్ నాశెట్టి సుమన్ కుమార్ పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ 6 పెండింగ్ డి ఏలు విడుదల,2 అమలు,ఉద్యోగులకు రావలసిన పెండింగ్ బిల్లులు ప్రతినెల 2000 కోట్లు చెల్లించాలని, నూతన పెన్షన్ విధానం రద్దు చేసి, పాత పెన్షన్ విధానం ను అమలు చేయాలని,ఉద్యోగుల నూతన ఆరోగ్య పథకం విధివిధానాలు అమలు చేసి తక్షణమే ఆరోగ్య సేవలు ప్రారంభించాలని ఇతర 64 అంశాలతో కూడిన ఉద్యోగుల డిమాండ్లను త్వరితగతిన పరిష్కరించేందుకు నిర్వహించబోతున్న ఈ మహా ధర్నా కార్యక్రమానికి అన్ని శాఖల ఉద్యోగులు, అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లుడ కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులందరూ పైన సూచించిన సమయానికి ఉద్యమ స్ఫూర్తితో విధిగా హాజరై, మన హక్కుల సాధనకై విచ్చేసి, మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరారు.

## సిద్ధార్థ విద్యాలయంలో గ్రీన్ డే వేడుకలు



**భిక్కనూరు ఆగస్టు 25 జనం సాక్షి:**–భిక్కనూరు మండల కేంద్రంలో ప్రైవేట్ విద్యా సంస్థ సిద్ధార్థ విద్యాలయంలో వనమహోత్సవం సందర్భంగా”ఏక్ పెడ్ మాకే నామ్”కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, పర్యావరణ పరిరక్షణ పచ్చదనం ప్రాధాన్యతపై విద్యార్థులలో అవగాహన కల్పించే ఉద్దేశంతో పాఠశాల ఆవరణంలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కలిసి మొక్కలు నాటారు, ఈ క్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మొక్కలను నాటి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకున్నారు, పచ్చని చెట్లు మానవ జీవనానికి ప్రకృతి సమతుల్యతకు ఎంతో అవసరమని పాఠశాల ప్రిన్సిపల్ శ్రీకాంత్ గౌడ్ విద్యార్థులకు సూచించారు ,అనంతరం పాఠశాల కరస్పాండెంట్ బండి సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులకు చిన్ననాటి నుంచి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడమే తమ పాఠశాల ప్రధాన లక్ష్యమని,భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన ఆరోగ్యకరమైన వాతావరణము అందించాలంటే పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు

## యూరియా యాప్ పనిచేయడం లేదని రైతుల నిరసన



**గంభీరావుపేట, ఆగస్టు 25, జనం సాక్షి:**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని వ్యవసాయ సొసైటీ దగ్గరయూరియా బుకింగ్ కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫర్టిలైజర్ సేల్ యాప్ సక్రమంగా పనిచేయడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. యూరియా కోసం యాప్‌లో బుకింగ్ చేసుకునేందుకు ప్రయత్నించిన రైతులు ఫోన్లు చేత పట్టుకుని ఇబ్బందులు ఎదుర్కొన్నారు. యాప్‌లో సాంకేతిక సమస్యలు, సర్వర్ ఇబ్బందులతో బుకింగ్ ప్రక్రియ ముందుకు సాగడం లేదని రైతులు వాపోయారు.యూరియా కోసం రోజుల తరబడి ఇబ్బందులు పడుతున్న సమయంలో కొత్త యాప్‌తో సమస్యలు మరింత పెరిగాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సాంకేతిక సమస్యలను పరిష్కరించి, రైతులకు సులభంగా యూరియా అందేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు

# బంధానకల్ గ్రామానికి రెగ్యులర్ ఏ ఈ ఓను నియమించాలి



**ముస్తాబాద్ ఆగస్టు 25 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండలం బంధానకల్ గ్రామానికి రెగ్యులర్ వ్యవసాయ విస్తరణ అధికారి ఏ ఈ ఓ ని వెంటనే నియమించాలని కోరుతూ డి ఏ ఓ గారికి, ఆత్మ కమిటీ చైర్మన్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది.ప్రస్తుతం రెగ్యులర్ ఏ ఈ ఓ లేకపోవడంతో రైతులు వ్యవసాయ శాఖకు సంబంధించిన పనుల కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతులకు ఎరువులు, విత్తనాలు, పంటల వివరాలు, ప్రభుత్వ పథకాలు తదితర సేవలు సకాలంలో అందేలా బంధానకల్ గ్రామానికి రెగ్యులర్ ఏ ఈ ఓ ను నియమించాలని అధికారులను కోరడం జరిగింది.రైతుల సమస్యలను దృష్టిలో పెట్టుకుని అధికారులు వెంటనే స్పందించి రెగ్యులర్ ఏ ఈ ఓ ను నియమించాలని డిమాండ్ చేస్తున్నాము.కస్తూరి కార్తీక్ రెడ్డిరైతు నాయకుడు ఆత్మ కమిటీ మెంబెర్ తుపాకుల శ్రీనివాస్ గౌడ్ బంధానకల్ రైతులు ఉన్నారు

# రాజన్న సిరిసిల్ల జిల్లా అథ్లెటిక్స్ పోటీలో మాస్త్రో పాఠశాల విద్యార్థి ప్రతిభ



**కథలాపూర్ ఆగస్టు 25 (జనం సాక్షి)** కథలాపూర్ మండల కేంద్రానికి చెందిన మాస్త్రో పాఠశాల విద్యార్థి లింగంపల్లి వరుణ్ తేజ ఈనెల 20వ తేదీన రాజన్న సిరిసిల్ల జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో జిల్లా స్థాయి అండర్ 14 విభాగంలో కిడ్స్ జావేలిను త్రో విభాగంలో ద్వితీయ స్థానం, ట్రాయత్లను విభాగంలో తృతీయ స్థానం సాధించినందుకు మాస్త్రో పాఠశాల కరస్పాండెంట్ ఆకుల రాజేష్ ప్రిన్సిపల్ ఆకుల రంజిత్ డైరెక్టర్ ఆకుల రాజేందర్ మరియు వ్యాయామ ఉపాధ్యాయలు ఉపాధ్యాయు బృందం అభినందించడం జరిగింది

# కమాన్‌పూర్‌లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం



కమాన్‌పూర్, ఆగస్టు 25, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో అర్హులైన కొంతమంది లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. గ్రామపంచాయతీ పరిధిలోని మిగతా అర్హులైన లబ్ధిదారులకు గురువారం నుంచి స్మార్ట్ రేషన్ కార్డులను పూర్తిస్థాయిలో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాము, జీపీఓ రాజేందర్, ఉపసర్పంచ్ మహమ్మద్ రఫీక్ సోహెల్, వార్డు సభ్యుల్, పంజా సాయిరాం, పచ్చునూరి రాజ్‌కుమార్, మేరుగు కుమార్, రేషన్ డీలర్ శంకరమ్మ, గ్రామ ప్రజలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి చేయలేక బిఆర్ఎస్ పై అసత్యపు ఆరోపణలు



**గంగాధర ఆగస్టు 25 (జనంసాక్షి):**అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేయలేక బిఆర్ఎస్ పార్టీ పై అసత్యపు ఆరోపణలు చేస్తూ బురద జల్లే ప్రయత్నం చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మేచినేని నవీన్ రావు అన్నారు.మంగళవారం మధురానగర్ ఎక్స్ రోడ్డు చౌరస్తాలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నారాయణపూర్ రిజర్వాయర్ కుడి కాలువ పనులను బిఆర్ఎస్ పార్టీ అడ్డుకుంటుందని కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే నారాయణపూర్ కుడి కాల్వ పనులు తొంబది ఎనిమిది శాతం మేరకు పూర్తి జరిగిందని అన్నారు మిగిలిన రెండు శాతం పనులను కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేకపోతుందని అన్నారు.అవగాహన లేని కాంగ్రెస్ నాయకులు కుడి కాలువ పనులు ఎక్కడ మొదలు పెట్టినారు అడ్డుకున్న సన్నాసులు ఎవరో చెప్పాలని డిమాండ్ చేశారు.కుడి కాలువ పనిలో ఒక బాక్స్ కల్వర్టు మినహాయించి పూర్తి స్థాయిలో పదిహేడు కిలోమీటర్ల వరకు కుడి కాలువ పనులు బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు.అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడ తట్టెడు మట్టి తీయలేదు అసత్యపు ఆరోపణలు మానుకుని అభివృద్ధి చేయాలని లేకుంటే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులకు తగిన గుణపాఠం చెపుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కంకణాల విజేందర్ రెడ్డి.వేముల దామోదర్.రామిడి సురేందర్.శ్రీమల్ల మెగరాజ్. జోగు సాగర్.వడ్లూరి ఆదిమల్లు.బొల్లాడి శ్రీనివాస్ రెడ్డి .మామిడి మధుసుదన్ రెడ్డి.అక్కెనపెల్లి .మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ, డిజిటల్ లెర్నింగ్ శిక్షణ తరగతులు ముగింపు




**కరీంనగర్ టౌన్, ఆగస్టు,( జనం సాక్షి)**తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 'అన్న అక్క మెంటార్షిప్' కార్యక్రమంలో భాగంగా ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ స్వయంప్రతిపత్తి కళాశాల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించిన ఏఐ, డిజిటల్ లెర్నింగ్ శిక్షణ తరగతులు విజయవంతంగా ముగిశాయి. కరీంనగర్‌లోని తీగలగుట్టపల్లి, రాగంపేట, కొక్కెరకుంట జిల్లా పరిషత్ పాఠశాలలతో పాటు గంగాధర మండలంలోని కేజీబీవీ విద్యార్థులకు 15 రోజుల పాటు 30 గంటలపాటు శిక్షణ అందించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కల్వకుంట రామకృష్ణ, జిల్లా నోడల్ అధికారి మధు రాజేష్ మాట్లాడుతూ డిగ్రీ విద్యార్థులు పాఠశాల విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాధనాలు, అనువర్తనాలు, కోడింగ్, పైథాన్, డిజిటల్ లెర్నింగ్, కంప్యూటేషనల్ థింకింగ్, ఆర్డునో బోర్డు ప్రయోగాలపై శిక్షణ ఇచ్చారని తెలిపారు. విద్యార్థులు ఆచరణాత్మకంగా నేర్చుకునేలా తరగతులు నిర్వహించినట్లు పేర్కొన్నారు.కళాశాల నోడల్ అధికారులు డాక్టర్ ఎం. మల్లారెడ్డి, ఎం. ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులు వివిధ పాఠశాలల్లో ఇంటర్న్‌షిప్ పూర్తి చేయడం అభినందనీయమన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణ, బోయినపల్లి దినకర్, బాలకృష్ణ, ప్రత్యేక అధికారి ఎన్. పూర్ణిమ గౌతమి మాట్లాడుతూ ఏఐ, డిజిటల్ లెర్నింగ్‌పై శిక్షణ విద్యార్థులకు ఎంతో ఉపయోగక రంగా ఉందన్నారు .కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ పి. నితిన్, టి. రాజయ్య, ఐక్యూఏసీ చైర్మన్ డాక్టర్ కదారు సురేందర్‌రెడ్డి, సమన్వయకర్తలు ఎలిజబెత్ రాణి, సాయి ప్రణీత్ చౌదరి, బి. గౌతమి, అధ్యాప కులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి



**రాజన్న సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 25 (జనం సాక్షి);**మాదక ద్రవ్యాలను నియంత్రించేందుకు, వినియోగం అరికట్టేందుకు, క్షేత్ర స్థాయిలో చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మాదక ద్రవ్యాల వినియోగం, రవాణా నియంత్రణకు చేపడుతున్న చర్యలపై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ కమిటీ సమావేశం అదనపు కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో మాదక ద్రవ్యాలు,డ్రగ్స్ నియంత్రణ చర్యలు, వినియోగం అరికట్టడానికి చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ .. జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం,అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేలా నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని అధికారులకు సూచించారు.ముఖ్యంగా యువత డ్రగ్స్ బారిన పడకుండా పాఠశాలలు, కళాశాలలు,గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.మాదక ద్రవ్యాలకు బానిసలైన వారిని గుర్తించి, వారికి అవసరమైన వైద్య చికిత్సతో పాటు కౌన్సెలింగ్ అందేలా సమన్వయంతో చర్యలు చేపట్టాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని డీ-అడిక్షన్ కౌన్సెలింగ్ కేంద్రం ద్వారా మాదకద్రవ్యాల వినియోగానికి బానిసైన వారికి అవసరమైన వైద్య సేవలు ,కౌన్సెలింగ్, మానసిక పరమైన మార్గదర్శకత్వం అందిస్తున్నట్లు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అదనపు కలెక్టర్‌కు వివరించారు.ఇట్టి సమావేశంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ హిమశ్రీ , ఎస్పీ డీఎస్పీ వెంకటేశ్వర్లు, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# ఆజాంగంజ్ పాఠశాలలో బోధన్‌లో బేటీ బచావో బేటీ పడావో అవగాహన




**బోధన్, ఆగస్టు 25 ( జనంసాక్షి ) :** బోధన్ పట్టణంలోని ఆజాంగంజ్ హైస్కూల్‌లో బేటీ బచావో -- బేటీ పడావో కార్యక్రమాన్ని జిల్లా మహిళా సాధికారత కేంద్రం, న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మిషన్ కోఆర్డినేటర్ స్వప్న మాట్లాడుతూ, బాలికలు విద్యను అభ్యసించి అన్ని రంగాల్లో ముందుకు రావాలని, బాలికల హక్కులు, రక్షణ మరియు సాధికారతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. బాల్య వివాహాలను అరికట్టడంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు సమాజం కీలక పాత్ర పోషించాలని సూచించారు. బాలల హక్కుల పరిరక్షణ సభ్యులు శ్రీమతి పద్మసింగ్ గారు మాట్లాడుతూ, బాలల హక్కులను ప్రతి ఒక్కరూ గౌరవించి పరిరక్షించాలని, బాలికలపై ఎలాంటి వివక్ష లేకుండా సమాన అవకాశాలు కల్పించాలని తెలిపారు. బాల్య వివాహాలు, బాలలపై హింస, వేధింపులు వంటి సమస్యలు ఎదురైనప్పుడు సంబంధిత అధికారులను సంప్రదించి న్యాయ సహాయం పొందాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాలికల విద్య, బాలల హక్కులు, బాల్య వివాహాల నిర్మూలన, మహిళా సాధికారత, బాలికల రక్షణ తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్ని పాఠశాలలు తప్పనిసరిగా ఇన్‌స్పైర్ అవార్డ్స్ నామినేషన్లు పూర్తి చేయాలి



**బోధన్, ఆగస్టు 25 ( జనంసాక్షి ) :** అన్ని యాజమాన్యాల పాఠశాలలు ఇన్‌స్పైర్ అవార్డ్స్ నామినేషన్లను తప్పనిసరిగా పూర్తి చేయాలని నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి పి. అశోక్ సూచించారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల జె.సి. బోధన్‌లో ప్రైవేటు పాఠశాలల ప్రిన్సిపాళ్లు, సైన్స్ ఉపాధ్యాయులకు ఇన్‌స్పైర్ అవార్డ్స్ నామినేషన్లు, ఎకో క్లబ్స్ కార్యక్రమాలు, ఏక్ పేడ్ మా కే నామ్, ఎన్ఎస్పీఎస్, ఎస్హెచ్వీఆర్ తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి నాగయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి పి. అశోక్ మాట్లాడుతూ, ప్రతి పాఠశాల నుంచి కనీసం ఐదు ఇన్‌స్పైర్ అవార్డ్స్ నామినేషన్లు తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. అలాగే పాఠశాలల్లో విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా విధానం, సృజనాత్మకత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించే విధంగా వివిధ కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. జిల్లా సైన్స్ అధికారి కె. గంగా కిషన్ ఎకో క్లబ్స్ యాక్టివిటీస్, ఏక్ పేడ్ మా కే నామ్, ఎన్ఎస్పీఎస్, ఎస్హెచ్వీఆర్ తదితర అంశాలపై అవగాహన మరియు ఇన్‌స్పైర్ అవార్డ్స్ నామినేషన్ల ప్రక్రియపై ప్రిన్సిపాళ్లు, సైన్స్ ఉపాధ్యాయులకు సమగ్ర అవగాహన కల్పించారు. ఆగస్టు 31వ తేదీలోపు అన్ని పాఠశాలలు ఇన్‌స్పైర్ అవార్డ్స్ నామినేషన్లతో పాటు ఎకో క్లబ్స్‌కు సంబంధించిన నమోదు, నోటిఫికేషన్లు మరియు ఇతర కార్యక్రమాలను తప్పనిసరిగా పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. మండల విద్యాశాఖ అధికారి నాగయ్యశ్రీ మాట్లాడుతూ, బోధన్ పట్టణంలోని ప్రతి పాఠశాల ఎకో క్లబ్స్‌కు సంబంధించిన నోటిఫికేషన్లు, కార్యక్రమాలు మరియు ఇన్‌స్పైర్ అవార్డ్స్ నామినేషన్లను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. పాఠశాలల యాజమాన్యాలు, ప్రిన్సిపాళ్లు ఈ కార్యక్రమాలకు ప్రాధాన్యతనిచ్చి విద్యార్థులను చురుకుగా భాగస్వామ్యం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రైవేటు పాఠశాలల , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీపై వచ్చిన ఆరోపణలు అవాస్తవం



**సిరిసిల్ల టౌన్ ఆగస్టు 25 (జనం సాక్షి)** రేషన్ డీలర్లు కార్డు దారుల నుండి ఎలాంటి డబ్బులు వసూలు చేయలేదని, ఓ పేపర్లో వచ్చిన వార్త అవాస్తవమని జిల్లా అధ్యక్షులు రెడ్డిమల్ల హన్మాండ్లు తెలిపారు. సిరిసిల్లలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియలో రేషన్ డీలర్లు, కార్డుదారుల నుండి ఎటువంటి డబ్బులు వసూలు చేయలేదని, అసలు ఇంతవరకు కార్డులో పంపిన ప్రక్రియనే ప్రారంభించబడలేదని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ తహసీల్దార్ల ఆధ్వర్యంలో జి,పి,ఓలు, పాఠశాలల అంగన్వాడి సిబ్బంది సహకారంతో నిర్వహించాల్సి ఉందని, రేషన్ డీలర్లకు స్మార్ట్ రేషన్ కార్డులు అప్పగించకూడదని స్పష్టమైన ఆదేశాలు కూడా ఉన్నాయని తెలిపారు. ఏ రేషన్ డీలర్ అయినా డబ్బులు వసూలు చేసినట్లు ఆధారాలు ఉంటే సంబంధిత డీలర్ పేరు, షాప్ నెంబరు, వసూలు చేసిన మొత్తానికి సంబంధించిన ఆధారాలను బహిర్గతం చేయాలన్నారు. ఆధారాలు లేకుండా మొత్తం రేషన్ డీలర్లను అనుమానాస్పదంగా చూపించే విధంగా వార్తలు ప్రచురించడం వల్ల నిజాయితీగా విధులు నిర్వహిస్తున్న డీలర్ల ప్రతిష్ట దెబ్బతింటుందని అన్నారు. రేషన్ డీలర్ల పై వచ్చిన ఆరోపణలు నిరాధారమైనవని అన్నారు. ఈ సమావేశంలో రేషన్ డీలర్లు వావిలాల ఆనందం తదితరులు పాల్గొన్నారు.

# భావితరాల భవిష్యత్తు కోసమే వన మహోత్సవం



**బోయినపల్లి ఆగస్టు 25 (జనం సాక్షి)**భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకునే రాష్ట్ర ప్రభుత్వం వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు .బోయినపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద వన మహోత్సవంలో భాగంగా సర్పంచ్ నల్లమోహన్‌తో కలిసి ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎల్లేష్ యాదవ్ మాట్లాడుతూ స్వచ్ఛమైన పర్యావరణాన్ని భావితరాలకు అందించడమే వన మహోత్సవం ప్రధాన లక్ష్యమన్నారు. పచ్చదనం పెంపొందించడంతో ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నిరంతర సహకారంతో బోయినపల్లి గ్రామంలో పచ్చదనాన్ని పెంచేందుకు వివిధ ప్రణాళికలతో కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారుఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్లమోహన్, ఏపీవో సబిత, కార్యదర్శి అనిల్, నాయకులు మెరుపుల , వార్డు సభ్యుడు దూస శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాలకు 75 వేల రూపాయలు విరాళం

**రాయికల్ ఆగస్టు25 జనం సాక్షి** :రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలోని గడికోట ప్రాథమిక పాఠశాల కు కిచెన్ షెడ్ కు చుట్టూ గోడలు మరియు ఫ్లోరింగ్ డోర్, మొదలగు పనులు కావాలి అని మాజీ ఎంపీటీసీ బాలే చంద్రశేఖర్, పద్మశాలి సంఘం అధ్యక్షులు వేముల సతీష్ కోరాగానే విద్యార్థుల కొరకు ఎన్నా కుల రాజేశం స్పందించి దానికి అయ్యే అన్ని ఖర్చులు నేను చేపిస్తాని చెపి దాదాపు 75 వేల రూపాయలు పాఠశాలకు ఇవ్వడం జరిగింది. ఎన్నా కుల రాజేశం గారిని గ్రామ ప్రజలు మరియు విద్యార్థులు అభినందించారు.

# వావిలాల పిహెచ్సి ని ఆకస్మికంగా తనిఖీ చేసిన వొడితల ప్రణవ్



**జమ్మికుంట, ఆగస్టు 25 (జనం సాక్షి)**:జమ్మికుంట మండల పరిధిలోని వావిలాల పిహెచ్సి నీ ఆకస్మికంగా తనిఖీ చేశారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.ఆసుపత్రి చుట్టూ తిరుగుతూ పేదలకు అందుతున్న వైద్యంపై ఆరా తీశారు.ఆసుపత్రి నిర్వహణపై సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం విద్య,వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ముందుకు వెళుతుందని,పేదలకు అందించే వైద్యం విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.దీనిపై జిల్లా కలెక్టర్,సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వావిలాల సర్పంచ్ అర్జున్,మండల అధ్యక్షుడు పరశు రామారావు,పొనగంటి మల్లయ్య,సారంగపాణి,సజ్జు జమ్మికుంట,వావిలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రామ కార్యదర్శి జన్మదిన వేడుకలు



**ముత్తారం ఆగస్టు 25(జనంసాక్షి):** మండలంలోని ఓడేడు గ్రామంలో గ్రామపంచాయతీ కార్యదర్శి బూర్ల రాజేందర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పోతుపెద్ది కవిత కిషన్‌రెడ్డి కేక్ కట్ చేసి రాజేందర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.గ్రామాభివృద్ధిలో గ్రామపంచాయతీ కార్యదర్శిగా రాజేందర్ అందిస్తున్న సేవలను పలువురు అభినందించారు.ఆయన మరింతకాలం ప్రజలకు సేవలందిస్తూ ఆయురారోగ్యాలతో,సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ప్రశాంత్‌గౌడ్,వార్డు సభ్యులు నరేడ్ల రమేష్,దాసరి దామోదర్,పూదరి స్వప్న మహేందర్,గ్రామస్తులు మొగిలి శ్రీను,దాసరి రవీందర్,ముష్కే సది,షేర్ స్వామి,ఐత రాజు,ఎర్రబెల్లి పాపారావు,మురళి సేటు,కరోబార్ అక్కపాక ప్రభాకర్,ఫీల్డ్ అసిస్టెంట్ రత్న సురేష్ తదితరులు పాల్గొని బూర్ల రాజేందర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# మండల సమాఖ్య అధ్యక్షురాలిగా ఎన్ కృష్ణవేణి ఎన్నిక



**నిజాంసాగర్, ఆగస్టు 25:** నిజాంసాగర్ మండల కేంద్రంలోని మండల సమాఖ్య భవనం (స్త్రీ శక్తి భవనం)లో ఐకేపీ ఆధ్వర్యంలో 19వ మండల వార్షిక మహాజన సభను మంగళవారం నిర్వహించారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు డి. అనిత అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి మండల అభివృద్ధి అధికారి శివకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండల సమాఖ్య సహాయ పథక నిర్వహణ అధికారి వి. ప్రసన్న రాణి ఆధ్వర్యంలో సమావేశం కొనసాగింది. మండల పరిధిలోని ఆయా గ్రామ సంఘాల్లో ఇటీవల ఎన్నికైన నూతన ప్రతినిధులు మహాజన సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల సమాఖ్య నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల సమాఖ్య అధ్యక్షురాలిగా ఆరేడు గ్రామ సంఘానికి చెందిన ఎన్. కృష్ణవేణి, కార్యదర్శిగా నర్సింగ్‌రావుపల్లికి చెందిన జి. సావిత్రి, కోశాధికారిగా వడ్డేపల్లి గ్రామ సంఘానికి చెందిన ఓ. లావణ్యలను ఎన్నుకున్నారు. మహిళా సంఘాల బలోపేతం, స్వయం సహాయక సంఘాల ఆర్థిక పురోగతి, సభ్యులకు రుణ సదుపాయాలు, పొదుపు కార్యక్రమాలు, జీవనోపాధి అవకాశాల కల్పన తదితర అంశాలపై మండల సమాఖ్య ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను సమావేశంలో సమీక్షించారు. గ్రామ సంఘాలు మరింత బలోపేతం కావడానికి సభ్యులు సమన్వయంతో పనిచేయాలని అధికారులు సూచించారు. ఉత్తమ సేవలు అందించిన వారికి సన్మానం గత ఆర్థిక సంవత్సరంలో గ్రామ సంఘాలకు అత్యధిక లాభాలు రావడానికి, సంఘాల కార్యకలాపాల అభివృద్ధికి కృషి చేసిన గ్రామ సంఘం సహాయకులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. మల్లూర్ గ్రామ సంఘం సహాయకురాలు ఎస్. లక్ష్మి, మహ్మద్‌నగర్‌కు చెందిన శ్రీమతి సరిత, వెల్గనూర్‌కు చెందిన శ్రీ అంజయ్య, గున్కులకు చెందిన మంజు పాషా, బంజపల్లికి చెందిన శ్రీమతి లక్ష్మి, మల్లూర్ జై హనుమాన్ గ్రామ సంఘానికి చెందిన పి. పద్మలను అభినందించి సన్మానించారు. మహిళా సంఘాల ద్వారా గ్రామీణ మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు చేస్తున్న కృషిని ఈ సందర్భంగా అధికారులు అభినందించారు. మహిళలు పొదుపును అలవర్చుకోవడంతో పాటు వివిధ జీవనోపాధి కార్యక్రమాలను చేపట్టి కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఈ మహాజన సభలో కమ్యూనిటీ సమన్వయకర్తలు, మండల సమాఖ్య సిబ్బంది, పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన మండల సమాఖ్య కార్యవర్గానికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# బూత్ స్థాయి కార్యకర్తలకు అరవింద్ భరోసా



**సిరికొండ, ఆగస్టు 25 (జనం సాక్షి ):** పార్టీకి వెన్నెముకగా నిలుస్తున్న బూత్ స్థాయి కార్యకర్తల కష్టసుఖాల్లో అండగా నిలిచేందుకు నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ చేపడుతున్న సహాయ కార్యక్రమాల్లో భాగంగా సిరికొండ మండలంలో తొమ్మిది మంది కార్యకర్తలకు రూ.1.66 లక్షల ఆర్థిక సాయం అందించారు. ఎంపీ ధర్మపురి అరవింద్ జన్మదినాన్ని పురస్కరించుకుని ాణఖీఅరవింద్ ధర్మపురి సహాయనిధి ద్వారా ఈ సాయాన్ని అందజేశారు. గృహప్రవేశ కార్యక్రమాలు, కుటుంబ సభ్యుల వైద్య ఖర్చుల కోసం కార్యకర్తలకు ఆర్థిక సహాయం అందించినట్లు బీజేపీ నాయకులు తెలిపారు. తుంపల్లికి చెందిన మిరుదొడ్డి ప్రశాంత్‌కు రూ.14 వేలు, సిరికొండకు చెందిన సురినీడ గోపి, పెద్ద వాల్గోట్‌కు చెందిన క్యాదరి కార్తిక్‌కు రూ.16 వేల చొప్పున, సిరికొండకు చెందిన జాడిగం భరత్, ముస్తాబాద్ నగర్‌కు చెందిన కమ్మరి భాస్కర్, నాగులపల్లి బాల తిరుపతి, గడ్డం నాగేశ్ యాదవ్, రావుట్లకు చెందిన బట్టు శ్రీనివాస్, పెద్ద వాల్గోట్‌కు చెందిన మాలావత్ గోవింద్‌లకు రూ.20 వేల చొప్పున సాయం అందించారు. అవసరమైన సమయంలో తమ కుటుంబాలకు అండగా నిలిచిన ఎంపీ ధర్మపురి అరవింద్‌కు కార్యకర్తలు కృతజ్ఞతలు తెలుపుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యకర్తల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ వారి కుటుంబాలకు భరోసా పేర్కొన్నారు.

# ముస్తాబాద్ మండలంలో ముమ్మరంగా వనమహోత్సవం



ముస్తాబాద్ ఆగస్టు 25 (జనం సాక్షి)ప్రభుత్వ ఆదేశాల మేరకు ముస్తాబాద్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని గ్రామాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాలను చేపట్టారు. ఇంటింటికి మొక్కలు పంపిణీ చేశారు. మద్దికుంట గ్రామంలో నిర్వహించిన కమ్యూనిటీ ప్లాంటేషన్ కార్యక్రమంలో ఎంపీడీవో గారి ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులు, సిబ్బంది 500 మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొని మొక్కలు నాటారు. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో మండల పంచాయతీ అధికారి, ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, క్షేత్రస్థాయి సిబ్బంది, గ్రామ ప్రజల భాగస్వామ్యంతో వనమహోత్సవ కార్యక్రమాలను నిర్వహించి పెద్ద సంఖ్యలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపు, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు పంచాయితీ కార్యదర్శులు ఏపిం ఆనంద్ కుమార్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఉపాదాన్ని కూలీలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో వనమహోత్సవం



**పెద్ద కొడప్గల్ ఆగస్టు 25 (జనంసాక్షి):** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైద్యుడు ఉమాకాంత్ సూచించారు. మంగళవారం పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ తమవంతుగా చెట్లను పెంచుతూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



**పెద్ద కొడప్గల్ ఆగస్టు 25 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలోని కాటేపల్లి గ్రామంలో మంగళవారం వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. శివాలయం ఆవరణలోని పల్లె ప్రకృతి వనంలో మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని పంచాయతీ కార్యదర్శి ప్రదీప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాల ప్రసాద్, సీనియర్ నాయకులు జానీ పటేల్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కరీంనగర్ హుస్నాబాద్ ఆర్టీసీ బస్సుల్లో జేబుదొంగల కలకలం



**కరీంనగర్ టౌన్, ఆగస్టు 25, ( జనం సాక్షి)**కరీంనగర్ హుస్నాబాద్ మార్గంలో నడిచే ఆర్టీసీ బస్సుల్లో జేబుదొంగల బెడద ప్రయాణికులను ఆందోళనకు గురిచేస్తోంది. బస్సుల్లో రద్దీని ఆసరాగా చేసుకుని కొందరు కేటుగాళ్లు ప్రయాణికుల దృష్టి మళ్లించి పర్సులు, నగదు, విలువైన వస్తువులు అపహరిస్తున్నట్లు తెలుస్తోంది. తాజాగా ఈ మార్గంలో ప్రయాణిస్తున్న ఓ బస్సులో ప్రయాణికుల డబ్బులు కొట్టేస్తున్న ఓ జేబుదొంగను ప్రయాణికులు, బస్సు సిబ్బంది రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు సమాచారం. దీంతో తోటి ప్రయాణికులు అప్రమత్తమయ్యారు. హుస్నాబాద్ కరీంనగర్ మార్గంలో ప్రయాణించే వారు బస్సు ఎక్కే, దిగే సమయంలో మరింత జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. రద్దీ సమయంలో పర్సులు, నగదు, హ్యాండ్‌బ్యాగులు, మొబైల్ ఫోన్లను భద్రంగా ఉంచుకోవాలని కోరుతున్నారు. ప్రయాణికుల భద్రత కోసం బస్సుల్లో అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ప్రయాణికులు పేర్కొంటున్నారు.

# మంచిప్ప రిజర్వ్ ఫారెస్ట్ లో ఘనంగా వన మహోత్సవం



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 25 జనం సాక్షి** :పనమహోత్సవం సందర్భంగా నిజామాజాద్ అటవీ శాఖ అధ్వర్వంలో మాంచిప్ప రిజర్వ్ ఫారెస్టోని కంపార్ట్మెంట్ నం.180, మల్లారం బిట్, మల్లారం సెక్షన్, నిజామాబాద్ నార్త్ రేంజ్ పరిధిలో మొక్కల నాటే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డివిజనల్ ఫారెస్ట్ అఫీసర్ (ఙఖీూ), ఫారెస్ట్ డివిజనల్ అఫీసర్ (ఖీఙూ), ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ (ఖీ=ూ), నిజామాజాద్ నార్త్ తో పాటు అటవీ శాఖ సిబ్బంది హాజరయ్యారు. అలాగే మాల్వాపూర్, మల్లారం, గాంధీనగర్, ధర్మారం,చక్రధర్ నగర్ గ్రామాల సర్పంచ్లు కార్యక్రమంలో పాల్గోన్నార్ళ్ళూ మల్లారం సెయింట్ జేవియర్ స్కూల్, నిజామా బాద్ విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సహంగా పాల్గొని మొక్కలు నాటారు. కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా మొక్కలు నాటి, పనమహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో తమ వంతు సహకారం అందించారు. ఈ కార్యక్రమం ద్వారా హరితవనం పెంపొందించడం, అడవుల పరిరక్షణ, పర్యావరణ పరిరిక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడం, ముఖ్యంగా విద్వార్థుల్లో ప్రకృతి పట్ల బాధ్యతను పెంపొందించడం వంటి అంశాలకు ప్రాధాన్యత కల్పించారు. వనమహోత్సవం మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, కృతజ్ఞతలు తెలియజేసింది.

# రైలులో అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 25 (జనం సాక్షి)**రైలులో అక్రమంగా మద్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను కామారెడ్డి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు మంగళవారం కామారెడ్డి ఎక్సైజ్ సిబ్బంది, రైల్వే ఆర్పీఎఫ్ సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు.సికింద్రాబాద్ నుంచి నిజామాబాద్ వైపు వెళ్తున్న రైలు నంబర్ 20811లో మద్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 5 ఫుల్ బాటిళ్లు, 9 క్వార్టర్ బాటిళ్ల స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. మొత్తం సుమారు 2 లీటర్ల మద్యం ఉన్నట్లు గుర్తించారు.నిందితులపై కేసు నమోదు చేసి తదుపరి చర్యలు చేపట్టారు. అక్రమంగా మద్యం రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ అధికారులు హెచ్చరించారు. రైళ్లలోనూ మద్యం అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తామని తెలిపారు. ఈ తనిఖీల్లో కామారెడ్డి ఎక్సైజ్ సీఐ, ఎక్సైజ్ ఎస్ఐలు, రైల్వే ఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు. పోలీస్, ఎక్సైజ్ శాఖల సమన్వయంతో రైల్వే అధికారులు వెల్లడించారు.

# ఫలవంతమైన తెలుగు పాఠశాల సముదాయ సమావేశం



**బాల్కొండ న్యూస్ 25 ఆగస్టు( జనం సాక్షి )**జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాల్కొండలో నిర్వహించిన తెలుగు పాఠశాల సముదాయ సమావేశం ఫలవంతంగా ముగిసింది. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బట్టు రాజేశ్వర్ గారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర స్థాయి తెలుగు విషయ నిపుణులు, పద్యకోకిల, అష్టావధాని డాక్టర్ బోచ్కర్ ఓంప్రకాశ్, పాఠశాల సముదాయ కార్యదర్శి శ్రీలక్ష్మి, ఆర్పీ నాగుల రాజేందర్ గౌడ్తో పాటు 40 మందికి పైగా ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో తెలుగు విషయ బోధనకు సంబంధించిన పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. విద్యార్థుల్లో భాషా నైపుణ్యాలు, సృజనాత్మకత, పఠనాసక్తి పెంపొందించేందుకు అనుసరించాల్సిన ఆధునిక బోధనా పద్ధతులపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బట్టు రాజేశ్వర్ మాట్లాడుతూ, ఉపాధ్యాయులు కాలానుగుణంగా మారుతున్న బోధనా పద్ధతులను అవగాహన చేసుకుని, వాటిని తరగతి గదిలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. విద్యార్థుల్లో అవసరమైన నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రతి ఉపాధ్యాయుడు ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. అలాగే (పనితీరు శ్రేణి సూచిక) గురించి ప్రధానోపాధ్యాయులు బట్టు రాజేశ్వర్ వివరించారు. విద్యా రంగంలో పాఠశాలలు, జిల్లాలు సాధిస్తున్న పురోగతిని వివిధ సూచికల ఆధారంగా అంచనా వేయడంలో ప్రాముఖ్యతను వివరించారు. విద్యా ప్రమాణాల మెరుగుదలకు ఉపాధ్యాయులు, పాఠశాలలు సమష్టిగా కృషి చేయాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. కార్యక్రమం నిర్ణీత సరళి ప్రకారం కొనసాగగా, రాష్ట్ర స్థాయి విషయ నిపుణులు డాక్టర్ బోచ్కర్ ఓంప్రకాశ్, శ్రీలక్ష్మి, నాగుల రాజేందర్ గౌడ్లు తెలుగు బోధనకు సంబంధించిన వివిధ అంశాలపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులకు నూతన బోధనా పద్ధతులు, విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి,సూచికలు తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించిన ఈ పాఠశాల సముదాయ విజయవంతంగాముగిసింది.

## తాత్కాలిక మట్టిరోడ్డు కొట్టుకుపోయి రాకపోకలకు అంతరాయం



**గంభీరావుపేట, ఆగస్టు 25, జనం సాక్షి:**గంభీరావుపేట లింగన్నపేట మధ్య ఉన్న తాత్కాలిక మట్టిరోడ్డు అకాల వర్షాలకు ఎగువ మానేరు ఉప్పొంగడంతో కొట్టుకుపోయింది. దీంతో గంభీరావుపేట లింగన్నపేట మధ్య రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.మండల ప్రజలతోపాటు వివిధ గ్రామాల ప్రజలు, డిగ్రీ కళాశాల విద్యార్థులు, చిరు వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అత్యవసర పనుల కోసం రాకపోకలు సాగించడం కష్టంగా మారిందని ప్రజలు వాపోతున్నారు.తక్షణమే తెగిపోయిన తాత్కాలిక మట్టిరోడ్డును పునరుద్ధరించాలని, అలాగే గంభీరావుపేట--లింగన్నపేట మధ్య హై లెవెల్ బ్రిడ్జి పనులను వేగవంతం చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వం, అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తున్నారు.

## రాజన్న గోశాలలో ఐదు కోడెలు మృతి



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 25(జనంసాక్షి)** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన తిప్పాపురం గోశాలలో సోమవారం ఐదు కోడెల మృతి చెందాయి. 250 లోపు కెపాసిటీ ఉన్న గోశాలలో దాదాపు 460 కోడెలు ఉండడంతో కోడెలు మృతి చెందాయి. గోశాలలో అపరిశుభ్ర వాతావరణం,మధ్య పశువులు ఇబ్బందులు పడుతున్నాయి.వైద్య సేవలు కూడా నామమాత్రంగానే ఉన్నాయని పలువురు విమర్శిస్తున్నారు.భక్తుల విశ్వాసానికి ప్రతీకగా ఉండాల్సిన ఈ గోశాలలో ఇప్పుడు కోడెల పరిస్థితి అధ్వానంగా మారింది. కోడెలకు అందుతున్న వైద్య సేవలపైనా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అసిస్టెంట్ వెటర్నరీ డాక్టర్తో నామమాత్రంగా వైద్య సేవలు చేస్తున్నారు. ఇదిలా ఉంటే గత కొన్ని నెలలుగా గోశాలను అభివృద్ధి చేస్తున్నామని ఆలయ అధికారులు చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మృతి చెందిన కోడెలను గుట్టుచప్పుడు కాకుండా నిర్మానుష్య ప్రాంతానికి తరలించి ఖననం చేయడం వివాదాస్పదం అయింది.

## మత్తడి దూకుతున్న ఎగువ మానేరు

**గంభీరావుపేట, ఆగస్టు 10, జనం సాక్షి:**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల వద్ద ఉన్న ఎగువ మానేరు జలాశయం మత్తడి దూకుతోంది. భారీ వర్షాలతో వరదనీరు చేరడంతో జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 31 అడుగులకు చేరుకుంది.జలాశయం 2 టీఎంసీల పూర్తి సామర్థ్యానికి చేరుకోవడంతో మత్తడి ద్వారా నీరు దిగువకు ప్రవహిస్తోంది. ప్రాజెక్టు ద్వారా గంభీరావుపేట, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట మండలాల్లోని సుమారు 16 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందనుంది. జలాశయం నిండడంతో ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మత్తడి పరిసరాల్లో నీటి ప్రవాహం పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## పసి ప్రాణాలకు ప్రాణదాత అరవిందన్న

**ధర్మారం, ఆగస్టు 25 (జనం సాక్షి):** నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ జన్మదినాన్ని పురస్కరించుకుని ధర్మారంలో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో సర్పల్లి తండా ఉప సర్పంచ్ పిట్ల కళ్యాణ్ పాల్గొని రక్తదానం చేశారు.చిన్నారుల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తు కోసం ఎంపీ ధర్మపురి అరవింద్ చేస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమని పిట్ల కళ్యాణ్ అన్నారు. పేద కుటుంబాల్లో అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారులకు వైద్య సహాయం అందించడంతో పాటు, విద్య, ఆహారం వంటి అవసరాల్లో అండగా నిలుస్తూ అరవింద్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు.పసి హృదయాల్లో చిరునవ్వులు నింపాలనే తపనతో అరవింద్ అన్న చేస్తున్న సేవలకు గుర్తుగా ఆయన జన్మదినం రోజున రక్తదానం చేయడం ఎంతో సంతోషంగా ఉంది" అని పిట్ల కళ్యాణ్ తెలిపారు. రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడవచ్చని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.సేవే లక్ష్యంగా, పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ఎంపీ అరవింద్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆయన సేవలను కొనియాడారు.

## బెంగళూరులో కర్ణాటక మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 25 (జనం సాక్షి)**కర్ణాటక రాష్ట్ర కేబినెట్ మంత్రులుగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన రిజ్వాన్ అర్షద్ మరియు డా. అజయ్ ధరం సింగ్‌ను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి బెంగళూరులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు మంత్రులను శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.శివాజీనగర్ శాసనసభ నియోజకవర్గ ఎమ్మెల్యేగా కొనసాగుతున్న రిజ్వాన్ అర్షద్ కర్ణాటక రాష్ట్ర కేబినెట్ మంత్రిగా ఆహారం, పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ బాధ్యతలను నిర్వహిస్తున్నారు. ప్రజలకు సంబంధించిన కీలకమైన శాఖలకు బాధ్యతలు చేపట్టిన ఆయనకు గడ్డం చంద్రశేఖర్ రెడ్డి అభినందనలు తెలిపారు. అదేవిధంగా జేవర్గి శాసనసభ నియోజకవర్గ ఎమ్మెల్యేగా కొనసాగుతున్న డా. అజయ్ ధరం సింగ్ కర్ణాటక కేబినెట్ మంత్రిగా పెద్ద, మధ్య తరహా నీటిపారుదల, చిన్న నీటిపారుదల, విజ్ఞాన శాస్త్రం, సాంకేతిక శాఖల బాధ్యతలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయనకు కూడా గడ్డం చంద్రశేఖర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.ఇరువురు మంత్రులు తమ శాఖల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ రాష్ట్ర అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ మర్యాదపూర్వక భేటీలో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన పలు అంశాలు, పార్టీ కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై కూడా చర్చ జరిగినట్లు గడ్డం చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

## గుండంపల్లి గ్రామంలో ఘనంగా వన మహోత్సవం



**మల్లాపూర్ ఆగస్టు25 (జనం సాక్షి)** మండలంలోని గుండంపల్లి గ్రామంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. గ్రామ సర్పంచ్ దప్పుల పద్మ నర్సయ్య మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరూ పచ్చదనం పెంపొందించి, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దప్పుల పద్మ నర్సయ్య, ఉప సర్పంచ్ జగ్గుల గంగాధర్ , ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రౌషొకత్ అలీ , డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మోనిక రెడ్డి , గ్రామ కార్యదర్శి కవిత, జడ్పిహెచ్ఎస్ హెచ్ఎం చంద్ర ప్రకాష్ , ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, జడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొని మొక్కలు నాటారు.

# పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యులు కావాలి



**గంభీరావుపేట, ఆగస్టు 25 జనం సాక్షి:**పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ మొక్కలు నాటాలని.. వాటిని సంరక్షించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో గంభీరావుపేట మండలం గోరంటాల బీట్ పరిధి గజ సింగవరం శివారులో మంగళవారం వన మహోత్సవం కింద మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై మొక్కలు నాటి ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. అడవులను అందరూ సంరక్షించాలని పిలుపు నిచ్చారు. దీంతో పర్యావరణ పరిరక్షణ సాధ్యమని తెలిపారు. అడవులతోనే వర్షాలు కురుస్తాయని వివరించారు. అటవీ విస్తీర్ణం తగ్గడంతో వన్యప్రాణులు, పక్షుల మనుగడకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. వన్యప్రాణులు ఇండ్లల్లోకి వస్తున్నాయని పేర్కొన్నారు. అలాగే పర్యావరణ సమస్యలు తలెత్తుతున్నాయని వివరించారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉందని వివరించారు. జిల్లా మొత్తం లక్ష్యం 8,65,200 కాగా, 6,89, 212 మొక్కలు నాటి.. 79.66 శాతం లక్ష్యం పూర్తి చేశామని వెల్లడించారు. వన మహోత్సవంలో భాగంగా రెండు మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల్లో ప్రతి ఇంటికి మూడు నుంచి ఐదు మొక్కలు పంపిణీ చేస్తామని, అందరూ నాటి సంరక్షించాలని పిలుపు నిచ్చారు. మునగ మొక్కలు నాటాలని, దీంతో ఆరోగ్య పరంగా ఎన్నో లాభాలు ఉన్నాయని వివరించారు. ప్రతి ఇంటికి ఇచ్చిన తడి, పొడి చెత్త బుట్టలను సద్వినియోగం చేసుకోవాలని, ఇంటి నుంచే చెత్తను వేరు చేసి ఇవ్వాలని సూచించారు. ప్లాస్టిక్ కవర్లు వాడటంతో పర్యావరణ ఇబ్బందులు వస్తున్నాయని, అనారోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. మార్కెట్, షాపుకి వెళ్లినప్పుడు బట్ట సంచితో వెళ్లాలని తెలిపారు. ప్రతి ఇంట్లో, అన్ని ఫంక్షన్లలో స్టీల్ ప్లేట్లు, గ్లాసులు వాడాలని పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమురిశెట్టి విజయ, సర్పంచ్ లతిక, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, సిరిసిల్ల ఆర్డీఓ శ్రీధర్ బాబు, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, మిషన్ భగీరథ ఈఈలు అన్వర్, సుమలత, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, ఎంపీడీఓ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచంలోనే అతిపెద్ద రూఫ్ టాప్ సోలార్ సిస్టం



**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 25 (జనంసాక్షి) :** పేదల పై విద్యుత్ భారాన్ని తగ్గించడం, తద్వారా కర్బన ఉద్గారాలు, వాతావరణ కాలుష్యాన్ని నివారించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకాన్ని తీసుకువచ్చిందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. జైవిక్ కంపెనీ భాగస్వామ్యంలో తెలంగాణలో ఈ పథకాన్ని అమలు చేయడానికి మారుతి ఏజెన్సీస్ ముందుకు రావడం అభినందనీయమని అన్నారు.నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, మారుతి ఏజెన్సీస్ నిర్వాహకుడు తిప్పారపు ఆంజనేయులు, ఆ సంస్థ ప్రతినిధులు దేవోజు వెంకటరమణాచారి, తిప్పారపు రవివర్మ లతో కలిసి ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకం పోస్టర్లను మంగళవారం రోజు ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... 2027 మార్చి నాటికి దేశంలోని కోటి కుటుంబాలకు సౌర విద్యుత్ అందించే లక్ష్యంతో కేంద్రం పనిచేస్తున్నదని తెలిపారు. ప్రధానమంత్రి సూర్యఘర్ పథకాన్ని ప్రపంచంలోనే అతిపెద్ద రూఫ్ టాప్ సోలార్ స్కీమ్ గా ఆయన అభివర్ణించారు. ఈ పథకం కింద ప్రతి కుటుంబానికి సగటున రూ.77,800 సహాయం అందుతుందన్నారు. ఒక కిలో వాట్ వరకు రూ.30,000, రెండు కిలోవాట్లకు రూ. 60,000, మూడు కిలోవాట్లకు 78 వేల సబ్సిడీ లబ్ధిదారులకు లభిస్తుందన్నారు.ఈ పథకానికి సంబంధించిన వివరాలను విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన మారుతి ఏజెన్సీస్ నిర్వాహకులను కోరారు.

# విద్యార్థుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలి



**గంభీరావుపేట, ఆగస్టు 25 జనం సాక్షి:**విద్యార్థుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు మెరుగైన వసతులు, సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, స్టోర్ రూమ్ పరిశీలించి, తరగతి గదులు, వసతి, తదితర అంశాలపై వివరాలు ఆరా తీశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సౌకర్యార్థం నిర్మిస్తున్న అదనపు తరగతి గదుల పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. సాధ్యమైనంత త్వరగా తరగతి గదుల నిర్మాణాలు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే పంచాయితీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న టాయిలెట్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచి, వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలతో పనులు చేపట్టి, గడువులోగా పూర్తి చేయాలని అన్నారు. విద్యాలయంలో నీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా చూడాలని మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, ఇతర సదుపాయాలపై కలెక్టర్ ఆరా తీశారు. విద్యార్థులకు ప్రతిరోజూ మెనూ ప్రకారం నాణ్యమైన, పోషక విలువలతో కూడిన భోజనం అందించాలని సూచించారు. వంటకు ఉపయోగించే సరుకుల నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు, సౌకర్యాలు కల్పించాలని అన్నారు. సందర్శనలో సర్పంచ్ మల్లుగారి పద్మ, పంచాయితీ రాజ్ ఈఈ సుదర్శన్ రెడ్డి, మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా ఈఈ లు అన్వర్, సుమలత, ఎంపీడీఓ రాజేందర్, జీసీడీఓ పద్మజ, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

# బీసీ ఉద్యోగుల సమస్యలపై సంఘటితంగా ఉద్యమిద్దాం

**8వ కాలనీ, ఆగస్టు 25 (జనంసాక్షి ):** సింగరేణిలో బీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని బీసీ అండ్ ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి రమేష్ అన్నారు. 8 ఇంక్లైన్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో అసోసియేషన్ నాయకుడు అయిలి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో వారు మాట్లాడారు. సింగరేణి వ్యాప్తంగా బీసీ ఉద్యోగుల సంఖ్యను సమగ్రంగా సమీక్షించడంతో పాటు మైన్లు, విభాగాలు, హోదాల వారీగా ఉద్యోగుల వివరాలను సేకరించాల్సిన అవసరం ఉందన్నారు. అప్పుడే బీసీ ఉద్యోగులకు దక్కాల్సిన ప్రమోషన్లు, ఇతర అవకాశాలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ అంశాలపై త్వరలో చీఫ్ లైజన్ ఆఫీసర్, వివిధ ఏరియాల లైజన్ అధికారులతో కలిసి డైరెక్టర్ (పా)ను కలసి సింగరేణి వ్యాప్తంగా బీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. కార్పొరేట్ ఏరియాలో నిర్మించిన బీసీ అండ్ ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్




అసోసియేషన్ నూతన కార్యాలయ భవనాన్ని త్వరలో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్యోగులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఎక్కడైనా బీసీ ఉద్యోగులకు ఇబ్బందులు ఎదురైతే అసోసియేషన్ వారి తరఫున అండగా నిలిచి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని నాయకులు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, లైజన్ ఆఫీసర్లు ఫణికుమార్, కిషన్‌కుమార్, గంధం సాంబశివ రావు, రమేష్, మార్కండేయ, సతీష్, చెరుకూరి, చేలుపురి, మామిడి తిరుపతి, మోట పలుకుల మహేందర్, సామల లక్ష్మీనారా యణ, బొడ్డు రమేష్, దాసరి శ్రీనివాస్, కుమారస్వామి, వెంకటేశం, రాజేష్, సతీష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాఠశాలలో ఘనంగా ప్రమాణ స్వీకార మహోత్సవం

**కరీంనగర్ అర్బన్, ఆగస్టు 25 (జనంసాక్షి)** స్థానిక కొత్తపల్లి మండలం పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ సి.బి.యస్.ఇ పాఠశాలలో ఇటీవల జరిగిన ఎన్నికలలో విజయం సాధించిన విద్యార్థుల ప్రమాణ స్వీకార వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్ డా.ఇ. ప్రసాదరావు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం క్రీడా పతాకాన్ని ఎగురవేసి, క్రీడా పరుగును నిర్వహించి క్రీడా జ్యోతిని వెలిగించారు. ఇందులో భాగంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా. ఇ. ప్రసాదరావు నూతనంగా ఎన్నికైన హెడ్ బాయ్, హెడ్ గర్ల్, స్పోర్ట్స్ హెడ్, కల్చరల్ హెడ్, డిసిప్లేన్ హెడ్, డిప్యూటీ హెడ్ లచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్కూల్ క్యాబినెట్ లో ఎన్నికైన విద్యార్థులందరూ కేవలం చదువులోనే కాకుండా అద్భుతమైన నాయకత్వ లక్షణాలను



అలవరుచుకుని అన్ని రంగాలలో ముందుడాలని, అప్పుడే ఆ విద్య సంపూర్ణ విద్య అవుతుందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే నిర్వహించబడిన సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, రశ్మిత, అనుకర్ రావు, వి.యు.యం. ప్రసాద్,వినోద్ రావు, హన్మంతరావు, ప్రిన్సిపాల్ గోపీకృష్ణ, సమన్వయకర్తలు నాగరాజు, రాము, పి.ఈ.టి.లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇల్లంతకుంట గ్రామంలో ఘనంగా వనమహోత్సవం

**ఇల్లంతకుంట ఆగస్టు 25(జనంసాక్షి )**తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నేడు ఇల్లంతకుంట మండల కేంద్రంలో అధికారులు, ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మొక్కలు నాటిన అనంతరం అధికారులు,ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం ఎంతో ముఖ్యమని, పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని, ప్రతి కుటుంబం మొక్కలు నాటి నాటిన ప్రతి మొక్కను సంరక్షించి పెంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఇల్లంతకుంట గ్రామాన్ని పచ్చదనంతో నింపే లక్ష్యంతో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. పచ్చని వాతావరణం కోసం ప్రజలందరూ వన మహోత్సవంలో భాగస్వాములై మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి (డీసీవో ) రామకృష్ణ ఎంపీడీవో శశికళ అసిస్టెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ (ఏపీవో ) చంద్రయ్య గ్రామ సర్పంచ్ మండల సర్పంచుల ఫోరం



అధ్యక్షులు మామిడి రాజు , ఉప సర్పంచ్ మూగు నాగరాజు శర్మ వార్డు సభ్యులు దయ్యల శ్రీలత మహేష్ ,ఎర్రోజు దీపిక రవితేజ మామిడి సుశీల మామిడి శ్రీనివాస్ చేరాల వంశీకృష్ణ , రాకం సుమన్ , కొట్టే ప్రమీల వెంకన్న అంతటి శ్రీకాంత్ ,కూనబోయిన ఎల్లవ్వ దేవయ్య , కూనబోయిన రఘు , పాక్స్ డైరెక్టర్ ఒగ్గు రమేష్ , పంచాయతీ సెక్రటరీ చంద్రశేఖర్ , ఫీల్డ్ అసిస్టెంట్ వేణు , మామిడి రాజు , గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ మొబైల్ ఫోన్ వ్యసనాలకు దూరంగా ఉండాలి



**ఆర్మూర్,ఆగస్ట్ 25(జనంసాక్షి):** ఆర్మూర్ పట్టణంలోని నలంద హై స్కూల్ లో విద్యార్థులకు డ్రగ్స్ దుష్ప్రభావాలు,మొబైల్ ఫోన్ వ్యసనం,సైబర్ నేరాలు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్మూర్ ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ పాల్గొని విద్యార్థులకు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని,మొబైల్ ఫోన్‌ను పరిమితంగా, బాధ్యతాయుతంగా ఉపయోగించాలని సూచించారు. అలాగే ట్రాఫిక్ నిబంధనలు పాటించడం,రోడ్డు భద్రతపై అప్రమత్తంగా ఉండటం, సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండటం వంటి ముఖ్యమైన అంశాలను విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో నలంద హైస్కూల్ కరస్పాండెంట్ ప్రసాద్,సాగర్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక



**పెద్ద కొడప్గల్ ఆగస్టు 25 (జనంసాక్షి):** ఎమ్మార్పీఎస్ పెద్ద కొడప్గల్ మండల నూతన కమిటీని జిల్లా అధ్యక్షులు సర్వగల్ల రవీందర్ అధ్యక్షతన మంగళవారం ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షునిగా జోగు బలరాం, కార్యనిర్వాహక అధ్యక్షునిగా (వర్కింగ్ ప్రెసిడెంట్) మైత్రి సంజు, ఉపాధ్యక్షులుగా ఎర్రోళ్ల శ్రీమాన్, యువసేన అధ్యక్షునిగా శివరామ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా జిల్లా గౌరవ అధ్యక్షునిగా అంబయ్య, జుక్కల్ నియోజకవర్గం గౌరవ అధ్యక్షునిగా ఆయిల్ వార్ మారుతి లను నియమించారు. నూతనంగా ఎన్నికైన వారిని జిల్లా అధ్యక్షులు సర్వగల్ల రవీందర్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. నూతన ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ... తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మార్పీఎస్ కోసం ఎల్లవేళలా పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు శంకర్, సలహాదారులు సాయిలు, ప్రచార కార్యదర్శి రవికుమార్, కమిటీ సభ్యులు ఉన్నారు.

## బీసీల రిజర్వేషన్ పితామహుడు బీపీ మండల్



**మంథని, ఆగష్టు 25, (జనంసాక్షి ) :** వెనుకబడిన తరగతుల రిజర్వే షన్‌లు కల్పించిన మహనీయుడు బీపీ మండల్ అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ కొనియాడారు. బిందేశ్వరి ప్రసాద్ జయంతి సంద ర్భంగా మంథని పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిందేశ్వరి ప్రసాద్ మండల్ జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ ఛైర్మన్‌గా పనిచేశారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో విద్యాసంస్థలలో ప్రవేశాలలో వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు కల్పించాలని ఆయన తన నివేదిక ద్వారా చేసిన నివేదిక 'మండల్ కమిషన్ నివేదిక'గా చరిత్ర సృష్టించిందని వివరించారు. ఆనాడు ఆయన చేసిన పోరాటాల ఫలితంగానే ఈనాడు బీసీల రిజర్వేషన్‌లు పొందుతున్నారని, ఆయనను ప్రతి బీసీ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు.

# కెపాసిటర్ బ్యాంకులతో వోల్టేజ్ మెరుగుదల

## విద్యుత్ నష్టాల తగ్గింపు.. అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల అవసరానికి అడ్డుకట్ట

**కరీంనగర్ టౌన్, ఆగస్టు 25,( జనం సాక్షి)**
వ్యవసాయ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నాణ్యతను మెరుగుపరిచేందుకు కెపాసిటర్ బ్యాంకులను ఏర్పాటు చేస్తున్నట్లు టీజీఎన్‌పీడీసీఎల్ కరీంనగర్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆర్. రవీందర్ తెలిపారు. మోటర్ల కారణంగా ఏర్పడే రియాక్టివ్ పవర్ డిమాండ్‌ను నియంత్రించేందుకు 33/11 కేవీ సబ్‌స్టేషన్లలో 2 ఎంవీఏఆర్ సామర్థ్యం కలిగిన 90 కెపాసిటర్ బ్యాంకులు, 1 ఎంవీఏఆర్ సామర్థ్యం కలిగిన 19 కెపాసిటర్ బ్యాంకులు, 11 కేవీ ఫీడర్ల వద్ద 23 కెపాసిటర్ బ్యాంకులను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.గ్రామీణ విద్యుత్ ఫీడర్లపై ఇండక్షన్ లోడ్ అధికంగా ఉండటంతో పవర్ ఫ్యాక్టర్ తగ్గి విద్యుత్ నష్టాలు పెరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. గత రెండున్నరేళ్లలో కెపాసిటర్ బ్యాంకుల ఏర్పాటు ద్వారా ఈ సమస్యను నియంత్రించినట్లు చెప్పారు.రైతులకు నాణ్యమైన, స్థిరమైన వోల్టేజ్‌తో విద్యుత్ సరఫరా అందించడంతో పాటు సాంకేతిక విద్యుత్ నష్టాలను గణనీయంగా తగ్గించగలిగామని పేర్కొన్నారు. కెపాసిటర్ బ్యాంకుల ఏర్పాటుతో పవర్ ట్రాన్స్‌ఫార్మర్లపై భారం తగ్గుతుందని, దీంతో పలు ప్రాంతాల్లో వెంటనే అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉండదన్నారు.ముఖ్యంగా ఫీడర్ల చివరి ప్రాంతాల్లో వోల్టేజ్ స్థాయి మెరుగుపడుతుందని, వ్యవసాయ పంపుసెట్లతో పాటు ఇతర వినియోగదారులకు కూడా స్థిరమైన విద్యుత్ సరఫరా అందుతుందని ఎస్ఈ తెలిపారు. వ్యవసాయ ఫీడర్లలో సమస్యలు తలెత్తకుండా కెపాసిటర్ బ్యాంకులు, వోల్టేజ్ బూస్టర్లను ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు మెరుగైన విద్యుత్ అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.





## ఎడపల్లి మండల సమాఖ్య నూతన అధ్యక్షురాలుగా హేమలత

**ఎడపల్లి, ఆగస్టు 25 ( జనంసాక్షి ) :**
ఎడపల్లి మండల అధ్యక్షురాలుగా పి హేమలతను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు ఎడపల్లి ఏపీఎం రాజేందర్ ఆధ్వర్యంలో వివిధ సంఘాల మహిళలతో మంగళవారం సర్వసభ్య సమావేశాను ఏర్పాటు చేయడం జరిగింది . ఈ సమావేశంలో 2025–26 సంబంధించి ఆర్థిక లావాదేవీలను వినిపించడం జరిగింది. అదేవిధంగా రాబోయే 2026 27 సంవత్సరానికి సంబంధించిన కార్యాచరణ ప్రణాళిక ఏర్పాటు చేసుకోవడం ఆమోదించడం జరిగింది. కొత్త బైల ప్రకారము ఈసీ మెంబర్స్ 15 మందిని ఎంపిక చేసుకొని వారికి కాలపరిమితి ఒకటి నుంచి మూడు సంవత్సరాలుగా నిర్వహిస్తూ పాలకవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ మేరకు మండల సమాఖ్య అధ్యక్షురాలుగా పి హేమలత, ఉపాధ్యక్షులుగా సంగీత, కార్యదర్శిగా శ్రీదేవి, సహాయ కార్యదర్శిగా బీ లక్ష్మి, కోశాధికారిగా సరోజినీ దేవిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా శ్రీనిధి ఆర్ఎం, ఏపీఎం రాజేందర్, సీసీలు, ఎంఎస్ సిబ్బంది, అన్ని గ్రామాల అధ్యక్షులు కార్యదర్శిలు పాల్గొన్నారు.

## కాపులపల్లిలో మొక్కలు నాటిన పాలకవర్గం

**పెద్దపల్లి రూరల్,ఆగస్టు 25(జనంసాక్షి) :**
పెద్దపల్లి మండలం కాపులపల్లె గ్రామంలో మంగళవారం స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ అలాగే వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన సర్పంచ్ మల్లేష్ యాదవ్,ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులు,పంచాయితీ సెక్రెటరీ,గ్రామపంచాయితీ సిబ్బంది,తదితరులున్నారు.






## టీఆర్ఎస్ పార్టీలో చేరికలు

**సదాశివనగర్ ఆగస్టు25 (జనంసాక్షి)**
టిఆర్ఎస్ విడుదల చేసిన మేనిఫెస్టోలో భాగంగా పాంచజన్య పథకాల్లో చేపట్టిన ఉచిత విద్య ఉచిత వైద్యంకై ఆకర్షితులై టిఆర్ఎస్ పార్టీలో సదాశివనగర్ మండల మాజీ బిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు కడ్తాల రాజు, తన తన అనుచరులు రవి, కాంతయ్యలతో టిఆర్ఎస్ లో చేరగా, అడ్లూర్ ఎల్లారెడ్డి కి చెందిన అఫ్రోజ్ ఖాన్ లు టిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సాయిగౌడ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టిఆర్ఎస్ పార్టీ పాంచ జన్యపతకాలతో ప్రతి ఒక్కరు ఆకర్షితులవుతున్నారన్నారు. ప్రతి ఒక్కరికి ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించాలన్నదే తమ పార్టీ ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా ఇంచార్జ్ మోసార్ల శ్రీకాంత్ రెడ్డి, కుప్రియల్ గ్రామ అధ్యక్షుడు లింగం, సాయిలు తదితరులు పాల్గొన్నారు

## నవాబుపేటలో ఘనంగా వనమహోత్సవం..

### మొక్కలు నాటిన అధికారులు ప్రజాప్రతినిధులు

**చిగురుమామిడి ఆగస్టు 25 (జనంసాక్షి):**
మండలంలోని నవాబుపేట గ్రామంలో మనమే వనం, మనమే మనం వనమహోత్సవ కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ పాలకవర్గము ఆధ్వర్యంలో మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించారు.గ్రామ సర్పంచ్ గుళ్ళ రజిత రాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి(ఎంపీడీవో) రామ్మోహన్ చారి, చిగురుమామిడి ఎస్సై జగదీశ్వర్,ఏపీవో రాజు, టీఏ వెంకటేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని, వాటిని సంరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,వార్డు సభ్యులు పిల్లి తిరుపతి,బోయిని వేణుగోపాల్,ఠాగూర్ రానా ప్రతాప్ సింగ్,గ్రామ కార్యదర్శి సంపతి, గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ బోయిని మల్లయ్య,సీఏలు బిళ్ళ శారద,చెప్యాల రజిత, కాశపాక సరిత,మేకల రాజేందర్,బోయిని ప్రశాంత్, స్థానిక గ్రామ నాయకులు,పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని మొక్కలు నాటి విజయవంతం చేశారు.



## మైనారిటీ మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

రూ.70 వేల విలువైన



**○ టీజీఎంఎఫ్‌సీ చైర్మన్ మహమ్మద్ ఒబైదుల్లా కోత్వాల్○ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముస్లిం మైనారిటీల అభ్యున్నతికి పెద్దపీట○ 600 మంది మైనారిటీ మహిళలకు రూ.72 లక్షల విలువైన కుట్టు మిషన్ల పంపిణీ○ 60 మంది కాశ ముస్లిం లబ్ధిదారులకు రూ.36 లక్షల సబ్సిడీతో రాతి కటింగ్ యంత్రాలు ○ పెద్దపల్లిలో మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసిన టీజీఎంఎఫ్‌సీ చైర్మన్ మహమ్మద్ ఒబైదుల్లా కోత్వాల్, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు**

**పెద్దపల్లి,ఆగస్టు 25(జనంసాక్షి) :**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ముస్లిం మైనారిటీల అభ్యున్నతికి ఆర్థికంగా స్వావలంబన సాధించేలా స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ (టీజీఎంఎఫ్‌సీ) చైర్మన్ మహమ్మద్ ఒబైదుల్లా కోత్వాల్ అన్నారు. మంగళవారం పెద్దపల్లిలోని ఎంబీ గార్డెన్స్‌లో ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావుతో కలిసి మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లను,కాశ ముస్లిం లబ్ధిదారులకు రాతి కటింగ్ యంత్రాలు చైర్మన్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా టీజీఎంఎఫ్‌సీ చైర్మన్ మహమ్మద్ ఒబైదుల్లా కోత్వాల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముస్లిం మైనారిటీ వర్గాల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మైనారిటీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యావంతులైన మైనారిటీ యువతకు నైపుణ్య శిక్షణ అందించి ఆర్థికంగా బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.మైనారిటీ మహిళలు ఆర్థికంగా స్వతంత్రంగా నిలబడాలనే ఉద్దేశంతో స్వయం ఉపాధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు.రూ.50 వేల వరకు సబ్సిడీ అందించే పథకాల్లో భాగంగా కుట్టు మిషన్లను పంపిణీ చేస్తున్నామని, వీటి ద్వారా మహిళలు ఇంటి వద్దే కుట్టు పనులు చేసుకుంటూ ఆదాయం పొందుతూ కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలవవచ్చని అన్నారు.కాశ ముస్లిం కుటుంబాలకు రూ.70 వేల విలువైన రాతి కటింగ్ యంత్రాలను రూ.60 వేల సబ్సిడీతో అందిస్తున్నామని తెలిపారు.ఈ యంత్రాల ద్వారా వారి పనిభారం తగ్గడంతో పాటు ఉపాధి, ఆదాయ అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు.ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పనిచేసిన అధికారులే ప్రస్తుతం కూడా పనిచేస్తున్నప్పటికీ ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాల అమలు వేగం గణనీయంగా పెరిగిందన్నారు. వీటి మొత్తం సబ్సిడీ విలువ రూ.36 లక్షలు అని వివరించారు. అదేవిధంగా 600 మంది మైనారిటీ కుటుంబాలకు ఒక్కొక్కటి రూ.12 వేల విలువైన కుట్టు మిషన్లను పంపిణీ చేస్తున్నామని, వీటి మొత్తం విలువ రూ.72 లక్షలు అని తెలిపారు.మైనారిటీల సంక్షేమానికి పెద్దపల్లి నియోజకవర్గంలో ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని ప్రభుత్వ విప్ తెలిపారు. రాఘవాపూర్ గ్రామంలో మైనారిటీల శ్మశానవాటిక కోసం రెండు ఎకరాల భూమిని కేటాయించడంతో పాటు ప్రహరీ నిర్మాణానికి రూ.10 లక్షలు కేటాయించామని చెప్పారు. పెద్దపల్లి పట్టణంలో కూడా మైనారిటీల శ్మశానవాటిక కోసం 8 గుంటల విలువైన స్థలాన్ని కేటాయించామని తెలిపారు. పెద్దపల్లిలో షాదీఖానా నిర్మాణానికి కూడా స్థలం కేటాయించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. మైనారిటీ కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందేలా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి పి. నరేష్ కుమార్ నాయుడు, మైనారిటీ ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, మైనారిటీ మహిళలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రత్యామ్నాయ పంటల వైపు రైతుల అడుగులు



## ◆ఈ సీజన్లో 1700 ఎకరాల్లో ఆయిల్ పామ్, కూరగాయలు,పూల మొక్కల సాగు
## ◆సత్ఫలితాలు ఇస్తున్న అవగాహన కార్యక్రమాలు
## ◆ఉత్తమ రైతులకు అభినందనలు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 25 (జనం సాక్షి);** ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు రైతుల అడుగులు వేస్తున్నారు. దీర్ఘకాలికంగా ఆదాయం ఇచ్చే ఆయిల్ పామ్,అలాగే కూరగాయలు,పూల తోటల సాగు చేస్తున్నారు.కాలానికి అనుగుణంగా పంటలు సాగు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రత్యేక దృష్టి.. పక్కా కార్యాచరణ సత్ఫలితాలు ఇస్తున్నాయి. ప్రతి వారం జిల్లా కలెక్టర్ ప్రత్యామ్నాయ పంటలు సాగు చేస్తున్న రైతులను నేరుగా కలిసి సాగు విధానాలు,పంట దిగుబడి, ఆదాయం తదితర వివరాలు సేకరిస్తూ, ప్రభుత్వ సబ్సిడీలు సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తున్నారు.వారికి అభినందనలు తెలియజేస్తున్నారు.

**విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు..**

జిల్లా కలెక్టర్ ప్రణాళిక ప్రకారం జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో రైతు వేదికలు,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో,క్షేత్రస్థాయి ప్రదర్శనలు నిర్వహించారు. ఆయిల్ పామ్, కూరగాయలు,పూల మొక్కల సాగుతో లాభాలను వివరిస్తూ జిల్లాలో ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు, యాసంగి సీజన్ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తూ,కరపత్రాలు రైతులకు పంచి విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు ఉద్యానవన, వ్యవసాయ శాఖ,సహకార శాఖ అధికారులతో నిర్వహించారు.దీంతో జిల్లావ్యాప్తంగా ఇప్పటివరకు 420 ఎకరాల్లో రైతులు వరి సాగు నుంచి ఆయిల్ పామ్ సాగులోకి మారారు.

**1250 ఎకరాల్లో కూరగాయల సాగు**

ఎల్ నినో ప్రభావం, ఇబ్బందులు అధిగమించేందుకు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసి ఆదాయం పొందాలనే ఉద్దేశం జిల్లాలోని రైతులు దాదాపు 1250 ఎకరాల్లో వివిధ రకాల కూరగాయలు,35 ఎకరాల్లో వివిధ రకాల పూల మొక్కలు సాగు చేస్తున్నారు.ఆయా పంటల సాగుతో రైతులకు నిరంతర ఆదాయం సమకూరుతున్నది.

సంప్రదాయ వరిసాగుకు స్వస్తి పలికి 25 నుంచి ముప్పై ఏండ్ల పాటు ఆదాయం ఇచ్చే ఆయిల్ పామ్ తోటల సాగు వైపు రైతులు మారారు.ఈ సీజన్లో జిల్లాలో ఇప్పటివరకు 162 మంది రైతులు 420 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేశారు.మొదటి మూడు ఏండ్లపాటు అంతర పంటలు సాగు చేసి ఆదాయం పొందవచ్చు. ప్రస్తుతం ఆయిల్ పామ్ ఒక టన్నుకు రూ. 23 వేలపైగా ధర ఉంది.జిల్లాలో సంప్రదాయ వరి సాగుకు స్వస్తి పలుకుతూ.. మిగితా పంటలు సాగు చేస్తున్న ఆదర్శ రైతులను జిల్లా కలెక్టర్ ప్రతి మంగళవారం క్షేత్రస్థాయిలో కలిసి,సాగు విధానాలు,దిగుబడి, లాభాలు తదితర అంశాలు తెలుసుకొని, అభినందిస్తున్నారు.

**రెండు ఎకరాల్లో బంతి పూల సాగు**

గంభీరావుపేట మండలం గజ సింగవరంలో రైతు బోయిని మల్లేశం తనకు ఉన్న మూడున్నర ఎకరాల నుంచి రెండు ఎకరాలలో జూలైలో బంతి పూల సాగు చేపట్టారు.ఈ పంట నాటిన 60-65 రోజుల నుంచి సెప్టెంబర్ నుండి ప్రారంభమై డిసెంబర్ వరకు కొనసాగుతుంది.ప్రతి 2-3 రోజుల వ్యవధిలో పూల కోత చేయవచ్చు,ఇది 60-75 రోజుల పాటు కొనసాగుతుంది.ఎకరానికి సుమారు 45-50 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది.రెండు ఎకరాల సాగుకు గాను రైతు రూ. 50 వేల నుంచి రూ. 60వేల వరకు ఖర్చు చేశారు.ఇందులో ఉద్యాన శాఖ ద్వారా విత్తనాలు, ఎరువులకు కలిపి 50% రాయితీ లేదా ఎకరానికి రూ. 8వేల చొప్పున గరిష్టంగా ఐదు ఎకరాల వరకు రాయితీ అందనుంది.రైతుకు సగటున ఒక్కో కిలో బంతి పూలకు రూ. 60/- ధర లభిస్తుంది.దసరా, దీపావళి,శుభకార్యాలు, అయ్యప్ప పూజా కార్యక్రమాలతో ఇంకా ఎక్కువ ఆదాయం వచ్చే ఉంది.

**జిల్లా కలెక్టర్ అభినందన..**

గజ సింగవరంలో రైతు బోయిని మల్లేశం వరి సాగును వదిలి బంతి పూల సాగు చేస్తుండగా,జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మంగళవారం పరిశీలించారు.ఎన్ని ఎకరాల్లో సాగు చేశారు? పంట ఎన్ని రోజుల్లో చేతికి వస్తుంది?ఎంత ఆదాయం వస్తుంది?అనే వివరాలను రైతు మల్లేశంను అడిగి తెలుసుకున్నారు.అతడిని శాలువాతో సన్మానించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వరి పంటకు ప్రత్యామ్నాయంగా బంతి పూల సాగు చేయడం అభినందనీయమని కొనియాడారు.మిగితా రైతులు ఆదర్శంగా తీసుకొని తమకు ఉన్న భూమిలో ఆరుతడి పంటలు,కూరగాయలు సాగు చేసి ఆదాయం పొందాలని ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని పిలుపు నిచ్చారు. ఉద్యానవన శాఖ,ఇతర శాఖల నుంచి వచ్చే ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు.ఇట్టి పరిశీలనలో సర్పంచ్ ఉమ్మారెడ్డి విమల, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, ఎంపీడీఓ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## భక్తాంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యుల మర్యాదపూర్వక భేటీ

**8వ కాలనీ (జనంసాక్షి)ఆగస్టు 25:** ఆర్జీ-2 జనరల్ మేనేజర్ శ్రీ లక్ష్మీపతి గౌడ్‌ను శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జీఎం శ్రీ లక్ష్మీపతి గౌడ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి, ఆలయంలో నిర్వహించనున్న ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలకు హాజరుకావాల్సిందిగా ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.18వ డివిజన్ కార్పొరేటర్ దేవనపల్లి చక్రపాణి, ఆలయ గౌరవ అధ్యక్షుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి, భక్తులకు అందిస్తున్న సేవలు, దేవాలయంలో నిర్వహిస్తున్న వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాల వివరాలను కమిటీ సభ్యులు జీఎంకు వివరించారు.ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానాన్ని స్వీకరించిన శ్రీ లక్ష్మీపతి గౌడ్, భక్తాంజనేయ స్వామి ఆలయ కార్యక్రమాలు విజయవంతం కావడానికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఆలయ అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు.ఈ కార్యక్రమంలో అర్చకులు శ్రీ సుమంత్ కుమార్ ఆచార్యులు, బండారి శివ, మార్క రాజు, వెంకటేష్, నరేష్, నర్సింగారావు, క్రాంతి, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ములసాల లో మొక్కలు నాటిన సర్పంచ్ జూపాక శ్వేత. అండ్ పాలకవర్గం



**పెద్దపల్లి రూరల్,ఆగస్టు 25 (జనంసాక్షి) :** పెద్దపల్లి మండలం మూలసాల గ్రామంలో మంగళవారం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జూపాక శ్వేతా వెంకటేష్ ఉప సర్పంచ్ కేశవేణి అశోక్ యాదవ్,మరియు వార్డు సభ్యులు సెక్రెటరీ సిఏలు ఫీల్డ్ అసిస్టెంట్ మరియు గ్రామపంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పచ్చని చెట్లు ప్రగతికి మెట్టు
### గొర్రెపల్లి సర్పంచ్ వెంకట్ రెడ్డి



**మల్లాపూర్ ఆగస్టు25 (జనం సాక్షి)** వనమాహోత్సవం కార్యక్రమం లో భాగంగా గొర్రెపల్లి గ్రామం లోని మల్లాపూర్ రోడ్ ఫారెస్ట్ లో మొక్కలు నాడడం నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటరెడ్డి మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి మెట్టు, నాటిన ప్రతి మొక్కను ప్రతి ఒక్కరు సంరక్షించాలని దాని ద్వారానే స్వచ్ఛమైన వాతావరణం పడుతుందని అన్నారు. అలాగే మండలాన్ని పచ్చద)నంగా మన జిల్లా నే పచ్చని చెట్లతో ఆకుపచ్చ జిల్లాగా మార్చాలని వివరించారు. మార్చాలి ఆయన అన్నారు దీనికి ప్రతి ఒక్కరు తోడ్పడాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో స ఉప సర్పంచ్. తోట రాజు కుమార్ వార్డ్ మెంబెర్స్ రాజు మదం మహేష్ మాజీ సర్పంచ్ లింగాల భూమయ్య పంచాయతీ కార్యదర్శి ఎఫ్ ఎ సత్తాన్న .పన్నుల రవి.బోయిని శేఖర్ . బోడా నర్సయ్య పతిపాక మల్లయ్య బొక్కల శ్రీను నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి వార్డు మెంబర్ చేయూత

**ఎడపల్లి, ఆగస్టు 25 ( జనంసాక్షి ) :** నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి జన్మదినాన్ని పురస్కరించుకొని ఎడపల్లి 6వ వార్డుకు చెందిన బోదికే లక్ష్మి కుటుంబానికి వార్డు మెంబర్ కట్కం అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో నిత్య అవసరాల సరుకులను పంపిణీ చేశారు. వీధి కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడి, ప్రాణాలతో పోరాడిన లక్ష్మికి అవసరమైన సరుకులు అందించి సహాయం చేసిన అరుణ్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, సర్పంచ్ కందగట్ల రాంచందర్, బాలరాజ్, వార్డు మెంబర్ శంకర్, మల్లెపూల శ్రీనివాస్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## గునుకుల కొండాపూర్ గ్రామంలో ఘనంగా వనమహోత్సవం కార్యక్రమం

గన్నేరువరం, ఆగస్టు 25 (జనంసాక్షి): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మంగళవారం గన్నేరువరం మండలంలోని గునుకుల కొండాపూర్ గ్రామంలో అధికారులు, ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మొక్కలు నాటిన అనంతరం అధికారులు,ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం ఎంతో ముఖ్యమని, పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని, ప్రతి కుటుంబం మొక్కలు నాటి నాటిన ప్రతి మొక్కను సంరక్షించి పెంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గునుకుల కొండాపూర్ గ్రామాన్ని పచ్చదనంతో నింపే లక్ష్యంతో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. పచ్చని వాతావరణం కోసం ప్రజలందరూ వన మహోత్సవంలో భాగస్వాములై మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ, మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీ రామానుజన్, ఇన్చార్జి ఎంపీడీఓ సురేందర్, పాలకవర్గం సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# 27న తెలంగాణ ఉద్యోగ సంఘాల జేఏసీ

## ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ఎదుట మహాధర్నా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ - టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి



**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 25 (జనంసాక్షి) :** దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, ఆగస్టు 27న తెలంగాణ ఉద్యోగ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ఎదుట మహాధర్నా నిర్వహించనున్నట్లు ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మహాధర్నాకు సంబంధించిన అధికారిక నోటీసును మంగళవారం ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, సెక్రెటరీ జనరల్, టీజీఓ జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, ఐఏఎస్, కమిషనర్ ఆఫ్ పోలీస్ గౌస్ ఆలం, ఐపీఎస్ కు అందజేశారు. ఈ సందర్భంగా దారం శ్రీనివాస్ రెడ్డి పత్రిక విలేకరులను ఉద్దేశించి మాట్లాడుతూ... రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువచ్చేలా ఈ మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) పునరుద్ధరించాలని, పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగులు – పెన్షనర్లకు నగదు రహిత వైద్యం అందించే ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్‌ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల బిల్లులు, పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను తక్షణమే విడుదల చేయాలని కోరారు. తమకు రావాల్సిన సొంత డబ్బుల కోసం ఉద్యోగులు ధర్నాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడటం, న్యాయం కోసం న్యాయస్థానాలను ఆశ్రయించాల్సి రావడం అత్యంత దయనీయమైన పరిస్థితి అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆగస్టు 27న కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట జరిగే మహాధర్నాకు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గెజిటెడ్ అధికారులు, నాలుగో తరగతి ఉద్యోగులు, డ్రైవర్లు, పోలీస్ సిబ్బంది, అంగన్వాడీలు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, సెక్రెటరీ జనరల్ మడిపల్లి కాళీ చరణ్ గౌడ్, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి సంఘం లక్ష్మణరావు, అల్ల అరవింద్ రెడ్డి, పెన్షనర్ల సంఘం అధ్యక్షులు కేశవరెడ్డి, ఉస్మాన్ పాషా, ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, సర్దార్ అరవింద సింగ్, గూడ ప్రభాకర్ రెడ్డి, శారద సునీత, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం, కోట రామస్వామి తదితర వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఆగస్టు 27న టీజీజేఏసీ మహాధర్నాను విజయవంతం చేయాలి

### ఎస్‌టీయూ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సానా కిషన్



**కరీంనగర్ టౌన్, ఆగస్టు 25, (జనంసాక్షి)** ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 27న టీజీజేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని ఎస్‌టీయూ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సానా కిషన్ పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఆరు నెలల్లో పీఆర్సీ ప్రకటిస్తామని, పెండింగ్‌లో ఉన్న డీఏలను చెల్లిస్తామని, పెన్షనర్లు, ఇతర బకాయిలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిందన్నారు. ఆ హామీలను నమ్మి ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలు ప్రభుత్వ ఏర్పాటులో భాగస్వాములయ్యాయని తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు మూడేళ్లు కావస్తున్నా హామీలను అమలు చేయకుండా వివిధ కారణాలతో కాలయాపన చేస్తోందని విమర్శించారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల హక్కులైన రెండో పీఆర్సీ, పెండింగ్ డీఏలు, ఇతర బకాయిల సాధన కోసం మహాధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై మహాధర్నాను విజయవంతం చేసి ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేయాలని సానా కిషన్ కోరారు.



## గిద్దె పెరుమాండ్ల మైదానంలో

# ఘనంగా వన మహోత్సవం

### మొక్కలు నాటిన వన్‌టౌన్ సీఐ రాంచందర్‌రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సయ్య

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 25 (జనంసాక్షి) :** కరీంనగర్ నగరంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వన మహోత్సవం కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగుతోంది. నగరంలోని 11వ డివిజన్‌తో పాటు 10వ డివిజన్ పరిధిలోని గిద్దె పెరుమాండ్ల మైదానంలో మంగళవారం వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ రాంచందర్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సయ్య, ఎస్ఐ శేఖర్ హాజరై మొక్కలు నాటారు. అనంతరం వన్‌టౌన్ సీఐ రాంచందర్‌రావు, ఎస్ఐ శేఖర్‌ను మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సయ్య శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణకు చెట్ల పెంపకం ఎంతో కీలకమని, ప్రభుత్వం చేపడుతున్న వన మహోత్సవంలో ప్రజలు పెద్ద సంఖ్యలో భాగస్వాములు కావాలని కోరారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించి పెద్ద చెట్లుగా పెంచినప్పుడే వన మహోత్సవం లక్ష్యం నెరవేరుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాల్లో మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్లీ వాకర్స్ జీపీ గ్రౌండ్ మాజీ అధ్యక్షుడు బుర్ర జగదీశ్వర్ గౌడ్, మాజీ ప్రధాన కార్యదర్శి విష్ణుభక్తుల రాజేందర్, కేసీ మూర్తి, ప్రస్తుత అధ్యక్షుడు గంగ తిరుపతి, కార్యదర్శి బత్తిని మధుసూదన్ గౌడ్, కోశాధికారి కొండ రాజయ్య గౌడ్, వైస్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు..



**గన్నేరువరం, ఆగస్టు 25 (జనంసాక్షి):** గన్నేరువరం మండలంలోని జంగపల్లి గ్రామానికి చెందిన తాడూరు వంశీకృష్ణ రెడ్డి, గుండ్లపల్లి గ్రామానికి చెందిన ముదిగంటి మహేందర్ రెడ్డి అనే వ్యక్తులు మానకొండూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పైన కించపరిచే విధంగా, వర్గాల మధ్య విద్వేషాలు సృష్టిస్తూ సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నందున పై ఇద్దరి వ్యక్తుల పైన. వాట్సాప్ అడ్మిన్ల పైన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొడ్డు సునీల్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ జి. నరేందర్ రెడ్డి తెలిపారు.

## రాజీవ్ నగర్ తండాలో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కార్యక్రమం

**బోధన్, ఆగస్టు 25 ( జనంసాక్షి ) :** బోధన్ మండలం రాజీవ్ నగర్ తండాలో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కార్యక్రమంను సర్పంచ్ లక్ష్మీబాయి నారాయణ ఆధ్వర్యంలో నిరచించారు. ఈ మేరకు ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించి కేవలం పర్యావరణ తమతుల్యతను పాటించే విధంగా గ్రామస్తులు సహకరించాలని సర్పంచ్ కోరారు. ప్లాస్టిక్ కు సంబంధించి ఎలాంటి వస్తువులను వాడవద్దని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాయిలు, వార్డు మెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.



## సిరిసిల్లలో ఘనంగా కోటి కుంకుమార్చన పూజోత్సవాలు



**సిరిసిల్ల టౌన్ ఆగస్టు 25 (జనంసాక్షి)** సిరిసిల్ల పట్టణంలోని హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో మంగళవారం కోటి కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, కుంకుమార్చన కార్యక్రమాలు చేపట్టారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దాదాపు ఐదు వందల మంది మహిళలు మంది మహిళలు పాల్గొన్నారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది. ఈ కోటి కుంకుమార్చన కార్యక్రమం ఐదు రోజులపాటు కొనసాగనున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు. ఈ సందర్భంగా సాగర్ గురు స్వామి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా కోటి కుంకుమార్చన కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈనెల 23వ తేదీ నుండి 27వ తేదీ వరకు కోటి కుంకుమార్చన కార్యక్రమం నిర్వహిస్తామని, అనంతరం రాఖీ పౌర్ణమి రోజున వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి ఉచిత సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వ్రత కార్యక్రమంలో పాల్గొనేవారు సాంప్రదాయ దుస్తులు ధరించి కొబ్బరికాయ, పసుపు కుంకుమలతో రావాలని కోరారు. ఇప్పటివరకు దాదాపు పద్నాలుగు వందల మంది మహిళలు పాల్గొన్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 70 లక్షల వరకు ఖర్చు వచ్చిందని, ఇంకా రెండు రోజులు ఉంది కాబట్టి ఈ రెండు రోజులు అత్యధికంగా మహిళలు తరలి వచ్చి కుంకుమార్చనలో పాల్గొనాలని కోరారు.

## వన మహోత్సవంలో ఎస్సై నరేందర్ రెడ్డి



**గన్నేరువరం, ఆగస్టు 25 (జనంసాక్షి):** గన్నేరువరం మండలం లోని చీమలకుంటపల్లి గ్రామంలో మంగళవారం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గన్నేరువరం ఎస్ఐ జి. నరేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ జంగిటి ప్రకాష్ తో కలిసి మొక్కలను నాటారు. ఈకార్యక్రమంలో పాలకవర్గం, గ్రామస్తులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




# నాటిన మొక్కను ప్రతి ఒక్కరూ సంరక్షించాలి

## సర్పంచ్ పోతవేణి నారాయణ గౌడ్

మల్లాపూర్ ఆగస్టు25 (జనం సాక్షి)
మండలంలోని సాతారం గ్రామంలో ఎల్లమ్మ దేవాలయ ప్రాంగణంలోవన మహోత్సవం లో భాగంగా నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని అలాగే నాటిన మొక్కలకు క్రమం తప్పకుండా నీటిని అందించాలనిసాతారం రం సర్పంచ్ పోతవేణి నారాయణ గౌడ్ అన్నారు.ప్రతి ఒక్కరూ వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని తెలిపారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి పోషణ బాధ్యత కూడా తీసుకోవాలని అన్నారు. వర్షాలు సరైన సమయంలో పడాలన్న, వాతావరణం సమతుల్యంగా ఉండాలన్న మొక్కలను కాపాడాలని తెలిపారు. అలాగే మండలం లోని ఆయాగ్రామాలలో సర్పంచులు గ్ వనమహోత్సవం లో పాల్గొని మొక్కలను నాటారు.
ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వినోద్ కుమార్, ఉప సర్పంచ్ బేధి జగన్ రెడ్డి, వార్డు సభ్యులు దేవతి ముత్యం, ఎర్ర రాజయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ చిట్యాల కార్తీక్, కారోబార్ కుడి పెల్లి సురేష్, ఉపాధి కూలీ తదితరులు పాల్గొన్నారు



## గంగాధర కేజీబీవీ లో అన్న అక్క మెంటార్షిప్

## ఏఐ, డిజిటల్ లెర్నింగ్ శిక్షణ తరగతులు ఘనంగా ముగింపు

**గంగాధర ఆగస్టు 25 (జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన 'అన్న అక్క మెంటార్షిప్ – కార్యక్రమంలో భాగంగా ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ అటనామస్ కళాశాలకు చెందిన బీకాం, బీబీఏ ఐదవ సెమిస్టర్ విద్యార్థులు మరియు బీకాం ఆర్వో మూడవ సెమిస్టర్ విద్యార్థులు కరీంనగర్ జిల్లా గంగాధర మండలం న్యాలకొండపల్లిలోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు చేపట్టిన ఏఐ మరియు డిజిటల్ లెర్నింగ్ పై శిక్షణ తరగతులు విజయవంతంగా ముగిసాయి. ఈ సందర్భంగా ఎస్సార్ఆర్ ప్రభుత్వ అటనామస్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కల్వకుంట రామకృష్ణ మరియు అన్న అక్క మెంటార్షిప్ జిల్లా నోడల్ అధికారి మధు రాజేష్ మాట్లాడుతూ డిగ్రీ కళాశాల విద్యార్థులు పాఠశాల విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్స్ అండ్ అప్లికేషన్స్, కోడింగ్, పైథాన్ లాంగ్వేజ్, డిజిటల్ లర్నింగ్, కంప్యూటేషనల్ థింకింగ్ ఆర్డినో బోర్డు ప్రయోగం వంటి పలు అంశాలపై 15 రోజులలో 30 గంటల పాటు బోధన చేసి విద్యార్థుల చేత సాధన చేయించారు. కళాశాల కామర్స్ విభాగ నోడల్ అధికారి డాక్టర్ ఎం మల్లారెడ్డి మాట్లాడుతూ కామర్స్ మరియు బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ ఐదవ సెమిస్టర్ కు చెందిన విద్యార్థులు తొట్ల రమ్య బృంద నాయకత్వంలో గంగాధర కేజీబీవీ పాఠశాలలో ఇంటర్న్షిప్ కార్యక్రమాన్ని పూర్తి చేశారని, వారిని అభినందించారు. ఈ సందర్భంగా కేజీబీవీ పాఠశాల ప్రత్యేక అధికారి పూర్ణిమ గౌతమి మాట్లాడుతూ డిగ్రీ విద్యార్థులు పాఠశాల విద్యార్థులకు ఏఐ, డిజిటల్ లెర్నింగ్ పై శిక్షణ తరగతులను నిర్వహించడం చాలా అభినందనీయమని, ఇది విద్యార్థులకు ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కే రామకృష్ణ, జిల్లా నోడల్ అధికారి మరియు కామర్స్ విభాగ నోడల్ అధికారి విద్యార్థి బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కల్వకుంట రామకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ పి నితిన్, టి రాజయ్య , ఉన్నత విద్య ఐకాస చైర్మన్ డాక్టర్ కదారు సురేందర్ రెడ్డి, జిల్లా నోడల్ అధికారి మధు రాజేష్, కామర్స్ విభాగ నోడల్ అధికారి డాక్టర్ ఎం మల్లారెడ్డి, కేజీబీవీ ప్రత్యేక అధికారి పూర్ణిమ గౌతమి సమన్వయకర్త బి గౌతమి, కళాశాల స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ ఎం శ్రీనివాస్ రెడ్డి, ఐక్యూ ఏసి సమన్వయకర్త డాక్టర్ హర్ జ్యోతికౌర్, పాఠశాల ఉపాధ్యాయులు కళ్యాణి, జ్యోతి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




## మోడల్ స్కూల్లో బిజెపి యువ మోర్చా ఆధ్వర్యంలో రక్ష బంధన్ కార్యక్రమం

**కథలాపూర్ ఆగస్టు 25 (జనంసాక్షి)**
భారతీయ జనతా యువమోర్చ కథలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున మోడల్ స్కూల్లో రక్షా బంధన్ కార్యక్రమం నిర్వహించి విద్యార్థులందరికి రాఖీలు కట్టించారు మరియు రాఖీ పండగ యొక్క విశిష్టతను



తెలియజేసారు అలాగే నీకు నేను రక్షా–నాకు నువ్వు రక్షా మనిద్దరం దేశానికి రక్షా అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షులు ఆరె శివకుమార్, బీజేవైఎం జిల్లా నాయకులు కాసోజి ప్రతాప్, మల్యాల శ్రీకర్,తోకల వినోద్, ముంజ వెంకటేష్,సునీల్, సురేష్, రూపేష్,రాహుల్ పాల్గొన్నారు.

## జూలపల్లి లో ఉచిత కంటి వైద్య శిబిరం



**కమాన్ పూర్, ఆగస్టు 25, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జూలపల్లి సర్పంచ్ పోల్ దాసరి వనితా సాయికుమార్ సౌజన్యంతో కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, వార్డు సభ్యులు వేముల సత్యం బొల్లంపల్లి సంతోష్ కుమార్ గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## గుండారంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**కమాన్ పూర్, ఆగస్టు 25, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా గుండారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ జంగిలి పోచారం చేతుల మీదుగా మంగళవారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంబీర్ రాజేందర్, వార్డు సభ్యులు పిడుగు సదయ్య, దామెర దేవయ్య, వడ్లకొండ శంకర్, పిడుగు సదయ్య, ఎలువాక సతీష్, మచ్చ రవీందర్, దండే కాలేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జూలపల్లి ఒగ్గు పూజారి ఎల్లబోయిన పెద్ద తిరుపతి కి ప్రతిష్టాత్మకమైన రాష్ట్ర స్థాయి పురస్కారం

కమాన్ పూర్ ఆగస్టు 25, (జనంసాక్షి ): పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం జూలపల్లి మల్లికార్జున దేవాలయం ఒగ్గు పూజారి ఎల్లబోయిన పెద్ద తిరుపతి కి మరియు రామగిరి మండలం బేగంపేట్ గ్రామానికి చెందిన చీర్ల మల్లయ్య లకు ఒగ్గు కథలో రాష్ట్ర స్థాయి పురస్కారం ప్రదానం చేయడం జరిగింది. తెలంగాణ జానపద కళా వారసత్వంలో విశిష్ట స్థానాన్ని కలిగిన ఒగ్గు కథ కళారూపానికి, దాని కళాకారులకు గౌరవం కల్పించే ఉద్దేశంతో "ఒగ్గు కథ యూనివర్స్ 2025 ఆనర్స్" కార్యక్రమం యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించబడింది. తెలంగాణ వ్యాప్తంగా ఎంపికైన 25 మంది ప్రముఖ ఒగ్గు కథ కళాకారులను వారి కళా సేవలు, అంకితభావం మరియు తరతరాలుగా ఒగ్గు కథను పరిరక్షిస్తూ వస్తున్న కృషికి గుర్తింపుగా ఘనంగా సన్మానించారు. తెలంగాణ ఒగ్గు కథ చరిత్రలో ఈ కార్యక్రమం ఒక చారిత్రాత్మక ఘట్టంగా నిలిచిందని పలువురు ప్రముఖులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా అతిథులందరూ 25 మంది ఒగ్గు కథ కళాకారులను ఘనంగా సన్మానించి, వారి సేవలను అభినందించారు. తెలంగాణ సంస్కృతి, చరిత్ర, ఆధ్యాత్మికత మరియు ప్రజల జీవన విధానాన్ని తరతరాలకు చేరవేస్తున్న ఒగ్గు కథ కళాకారులను గుర్తించి గౌరవించడం ఎంతో అవసరమని వారు పేర్కొన్నారు. ఒగ్గు కథ వంటి సాంప్రదాయ కళారూపాలను భవిష్యత్ తరాలకు అందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా జరగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా "గాడ్స్ ఇన్ ది వాయిస్ అనే ఒగ్గు కథపై రూపొందించిన తొలి డాక్యుమెంటరీ చిత్రాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ కుమారస్వామి, సెలక్షన్ కమిటీ హెడ్ సింగారపు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ
ఈ కార్యక్రమానికి ప్రముఖ సినీ నటుడు బలగం సుధాకర్ రెడ్డి; ప్రొఫెసర్ వెంకట రమణ, మెదినేని శ్రీనివాసరావు, జ్యోతి రెడ్డి ఫౌండేషన్, డాక్టర్ రావుల కృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్; ప్రొఫెసర్ జోలీ పుతుశ్శేరి, తదితర ప్రముఖులు హాజరయ్యారు.



## కోర్కల్ గ్రామంలో కమ్యూనిటీ పోలీసింగ్ అవగాహన సమావేశం

**వీణవంక ఆగస్టు 25 (జనంసాక్షి)**
వీణవంక మండలంలోని కోర్కల్ గ్రామంలో మంగళవారం రోజున జమ్మికుంట రూరల్ సీఐ పులి వెంకట్, వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి లు కమ్యూనిటీ మీటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ముఖ్య సమావేశంలో గ్రామస్తులకు పోలీస్ శాఖ తరపున పలు అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ -గ్రామంలో గంజాయి, మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టడంలోప్రజలు పోలీసులకు సహకరించాలి సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్,లింకులను నమ్మవద్దు,ఏదైనా మోసం జరిగితే వెంటనే 1930 నంబర్ కు కాల్ చేయాలి అన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి,మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు చూడాలి,బాల్య వివాహాలు,మూఢ నమ్మకాలను ప్రోత్సహించవద్దు గ్రామంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగినా,ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా తిరిగినా వెంటనే డయల్ 112 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో సైకిలింగ్ చేస్తూ గ్రామాల్లో అవగాహన కల్పిస్తూ,ఫిట్‌నెస్ తోపాటు సామాజిక బాధ్యతపై గ్రామ యువతకు అవగాహన కల్పించారు.

## బోధన్ మండలంలో ఎంపీ అరవింద్ జన్మదిన వేడుకలు



బోధన్, ఆగస్టు 25 ( జనంసాక్షి ) :
బోధన్ మండలం అమ్దాపూర్ గ్రామంలో బోధన్ మండల బిజెపి అధ్యక్షులు సిర్ప సుదర్శన్ ఆధ్వర్యంలో ఇందూర్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ జన్మదినాన్ని పురస్కరించుకొని టపాకాయలు పేల్చి కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల ప్రధాన కార్యదర్శి జిల్కరి ప్రవీణ్, సీనియర్ నాయకులు నమిళ్ల లింగం, బోనేకర్ కిరణ్, బసప్ప, గాదె సురేందర్, శక్తి కేంద్రం ఇంచార్జి నమిళ్ల శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు మహేష్ కులకర్ణి, తోట సురేష్, బీజేపీ నాయకులు శ్రీనివాస్ గౌడ్, నీరడి బాబురావు, సిర్ప గోపి, నమిళ్ల సాయి, కర్రోళ్ల రమేష్, నమిళ్ల పరుశరామ్, విస్లావత్ శ్రీనివాస్, నమిళ్ల సతీష్, కాలేవార్ కృష్ణ, బూర్ల వినయ్, చింటు గౌడ్, జాదవ్ హన్మాండ్లు, సిర్ప ప్రశాంత్, అనయ్, బోయి శ్రీనివాస్, నాగ్గరి శంకర్, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

### అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడమే

# ప్రజా ప్రభుత్వ లక్ష్యం

◆ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

- ◆ ధర్మారం మండలంలో 18,106 కుటుంబాలకు రేషన్ కార్డులు
- ◆ యువతకు ఉపాధి కల్పించేందుకు ధర్మారంలో ఏటీసీ కేంద్రం ఏర్పాటు
- ◆ విదేశాల్లో ఉద్యోగ అవకాశాల కోసం టామ్‌కామ్ ద్వారా శిక్షణ, అవకాశాలు
- ◆ ప్రభుత్వ ఆసుపత్రులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- ◆ ధర్మారం మండలం లో విస్తృతంగా పర్యటించిన మంత్రి అడ్లూరి

**ధర్మారం,ఆగస్టు 25(జనంసాక్షి) :** అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడంతో పాటు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా మౌలిక వసతులను అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.మంగళవారం ధర్మారం మండలంలో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతోలి కలిసి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. లిఎంపీపీఎస్ ధర్మారం పాఠశాల ప్రాంగణంలో రూ.12 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రాన్ని, నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ధర్మారం మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అర్హులైన పేదలకు రేషన్ కార్డులు అందక అనేక ఇబ్బందులు ఎదురయ్యాయని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అనంతరం అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందించే ప్రక్రియను చేపట్టామని అన్నారు.ధర్మారం మండలంలో మొత్తం లిలి18,106 కుటుంబాలకు రేషన్ కార్డులులిలి ఉన్నాయని, తాజాగా సుమారు లిలి3 వేల మందిని రేషన్ కార్డుల పరిధిలోకిలిలి తీసుకువచ్చామని మంత్రి తెలిపారు. ప్రస్తుతం రేషన్ కార్డుదారులందరికీ ఆధునిక సౌకర్యాలతో కూడిన స్మార్ట్ రేషన్ కార్డులను అందిస్తున్నామని పేర్కొన్నారు.సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అన్నారు. రేషన్ కార్డుల ద్వారా పేద కుటుంబాలకు అవసరమైన ఆహార భద్రత కల్పిస్తున్నామని తెలిపారు.

**- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి పెండింగ్ బిల్లులు త్వరగా చెల్లింపు :** ఇందిరమ్మ ఇళ్ల పైలట్ ప్రాజెక్టు కింద ధర్మారం మండలంలోని బంజరపల్లి గ్రామాన్ని ఎంపిక చేసినప్పుడు తొలుత ఇళ్ల నిర్మాణానికి ఎవరూ ముందుకు రాలేదని మంత్రి తెలిపారు. ప్రస్తుతం పరిస్థితి మారిందని, లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారని అన్నారు.ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన బిల్లులు స్పష్టంగా అందుతున్నాయని, ఇటీవల గృహ నిర్మాణ శాఖ మంత్రి జగిత్యాల జిల్లాకు వచ్చిన సందర్భంగా పెండింగ్ బిల్లుల అంశంపై చర్చించామని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులందరికీ చివరి బిల్లును వీలైనంత త్వరగా చెల్లించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

**- యువతకు ఉపాధి కల్పించేందుకు ఏటీసీ కేంద్రం :** ధర్మారం ప్రాంతంలోని యువతకు నైపుణ్య శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు లిలిఅడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ)లిలి ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఇందుకు అవసరమైన భూమిని ఇప్పటికే కేటాయించామని పేర్కొన్నారు.విదేశాల్లో కూడా ఉద్యోగ అవకాశాలు పొందేలా లిలితెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ (టామ్‌కామ్)లిలి ద్వారా యువతకు శిక్షణ, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. యువత నైపుణ్యాలను పెంపొందించి వారికి మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని అన్నారు.






**- మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత :** సంక్షేమ పథకాల అమలుతో పాటు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే అభివృద్ధి కార్యక్రమాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి తెలిపారు. ధర్మారం మండలానికి అవసరమైన డబుల్ రోడ్లను ఇటీవల మంజూరు చేశామని, ప్రస్తుతం టెండర్ల ప్రక్రియ జరుగుతోందని అన్నారు. త్వరలోనే పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం వంటి మౌలిక వసతులను బలోపేతం చేసి గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు.

**- భూ భారతి ద్వారా భూ సమస్యలకు పరిష్కారం :** ప్రతి భూమికి ఆధార్ కార్డు తరహాలో లిలిభూధార్ కార్డులిలి అందించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు. భూముల రీ-సర్వే ద్వారా ప్రతి రైతు, భూ యజమానికి వారి భూమి సరిహద్దులు, కోఆర్డినేట్స్‌తో కూడిన మ్యాప్‌తో పట్టా అందుతుందని చెప్పారు. ప్రతి పట్టాకు ప్రత్యేక భూధార్ నంబర్ కేటాయిస్తామని తెలిపారు.భూ భారతి ద్వారా దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలకు పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. భూ రికార్డులను సమగ్రంగా పరిశీలించి, భవిష్యత్తులో భూ వివాదాలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

**- నిరుపేదలకు ఇళ్ల స్థలాల పంపిణీకి ప్రణాళిక రూపొందించాలి :** అత్యంత పేదలకు ఇళ్ల స్థలాలు అందించేలా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. ప్రభుత్వానికి అందుబాటులో ఉన్న భూములను గుర్తించి, వాటిని సక్రమంగా పరిశీలించి, అర్హులైన నిరుపేదలకు మాత్రమే ఇళ్ల స్థలాలు అందించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రభుత్వ భూములను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మంత్రి అన్నారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలకు తావులేకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**- ప్రభుత్వ ఆసుపత్రులను సద్వినియోగం చేసుకోవాలి :** జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. నందిమేడారం గ్రామంలో ఇప్పటికే 30 పడకల ఆసుపత్రి అందుబాటులో ఉండగా, తాజాగా ధర్మారంలో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం ప్రారంభించామని అన్నారు.సుమారు 10 కిలోమీటర్ల పరిధిలో ప్రజలకు రెండు మంచి ప్రభుత్వ వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా వైద్య సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండాలని అన్నారు.

**- భూ రీ-సర్వేకు ప్రజలు సహకరించాలి :** భూ సమస్యలను దీర్ఘకాలికంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం భూ భారతి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని కలెక్టర్ తెలిపారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా దశలవారీగా భూముల రీ-సర్వే నిర్వహిస్తున్నామని అన్నారు.ప్రస్తుతం మొదటి దశలో జిల్లాలో ఎంపిక చేసిన లిలి70 రెవెన్యూ గ్రామాల్లోలిలి భూ రీ-సర్వే నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. రీ-సర్వే సమయంలో రైతులు, భూ యజమానులు రెవెన్యూ అధికారులకు, సిబ్బందికి పూర్తి సహకారం అందించాలని కోరారు.భూ రికార్డుల సమస్యలను నిబంధనల ప్రకారం పరిష్కరించి ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా అధికారులు క్షేత్రస్థాయిలోనే సమస్యలను గుర్తించి పరిష్కరించాలని సూచించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత గడువులో పూర్తి చేయాలని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, జిల్లా వైద్య అధికారి డాక్టర్ పవిత్ర,ఎ.ఎం.సి.చైర్మన్ రూప్ లా నాయక్, ధర్మారం సర్పంచ్ రమాదేవి,పెద్దపల్లి ఆర్డీఓ బి. గంగయ్య, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో సుమలత,సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు,సిబ్బంది, లబ్ధిదారులు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థి




**సుల్తానాబాద్,ఆగస్టు 25 (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ఇండియన్ పబ్లిక్ పాఠశాల (ఐపీఎస్) విద్యార్థి ఎం. అక్షిత్‌కుమార్ ప్రతిభ కనబరిచాడు. అండర్-16 బాలుర లాంగ్‌జంప్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించాడు. ఈ నెల 26, 27 తేదీల్లో హనుమకొండలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో అక్షిత్ కుమార్ పాల్గొననున్నాడు.విద్యార్థి ప్రతిభ పై పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్‌కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణప్రియ హర్షం వ్యక్తం చేసి అభినందించారు.రాష్ట్ర, జాతీయ స్థాయిల్లోనూ రాణించి పాఠశాలకు,సుల్తానాబాద్‌కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.విద్యార్థికి శిక్షణ అందించిన కోచ్ సత్యంను అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సునీత, మేనేజర్ శివ, పీఈటీలు సతీష్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## నీరటి శంకర్ ఆధ్వర్యంలోబాబర్ సలీం పాషాను కలిసిన రైస్ మిల్ కార్మిక సంఘం నేతలు



**సుల్తానాబాద్,ఆగస్టు 25(జనంసాక్షి) :** సుల్తానాబాద్ మండలంలోని రైస్ మిల్లులలో జరుపుతున్న కార్మికుల శ్రమదోపిడి, ఎక్కువపని గంటలు, శ్రమకు తగ్గ వేతనం, లేబర్ ఇన్సూరెన్స్ తదితర సమస్యలపై మంగళవారం ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి నీరటి శంకర్ ఆధ్వర్యంలో రైస్ మిల్ హమాలి కార్మిక సంఘం నాయకులు ఐ ఎన్ టి యు సి జాతీయ కార్యదర్శి బాబర్ సలీం పాషాను కలిసి వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుల్తానాబాద్ మండలంలో ఉన్నటువంటి రైస్ మిల్లులలో పనిచేస్తున్న హమాలి కార్మికులతో పాటు కూ లీ పనులు నిర్వహిస్తున్న కార్మికులకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టి కార్మికుల పక్షాన నిలువాలని కోరారు.రైస్ మిల్లర్లు ఇష్టారాజ్యంగా కార్మికులను వెట్టిచాకిరికి గురి చేస్తున్నారని ఈ సందర్భంగా బాబులు సలీం పాషా దృష్టికి తీసుకువెళ్లారు.ఈ కార్యక్రమంలో నీరటి,శంకర్ తోపాటు రైస్ మిల్ కార్మిక నాయకులు పురం హరికిషన్,వేగోళపు శంకర్ గౌడ్,చొప్పరి శ్రీనివాస్ రెడ్డి,ఐలయ్య ,పోచవేని బాలకిషన్,చొప్పరి వెంకటేష్,కంకణాల మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సర్కారులో రైతాంగానికి పెద్దపీట

- వ్యవసాయ మార్కెట్లో రైతులకు అన్ని రకాల మౌళిక సదుపాయాలు
- సబితం లో వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటిన విప్
- రూ. 1.39 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం
- రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు



పెద్దపల్లి,ఆగస్టు 25(జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో రూ.1.39 కోట్ల నిధులతో డ్రైన్ ప్లాట్ ఫాం మరియు మరుగుదొడ్ల బ్లాక్ నిర్మాణాలకు మార్కెట్ చైర్మన్ మరియు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపనలు చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు సి ఎచ్ విజయ రమణారావు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతాంగానికి పెద్దపీట వేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల పట్ల చిత్తశుద్ధితో పని చేస్తున్నారని ఆయన అన్నారు. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్లో రూ.1.39 కోట్లతో డ్రైన్ ప్లాట్ ఫామ్ మరియు నూతన టాయిలెట్స్ నిర్మాణాలకు శంకుస్థాపనలు చేసుకోవడం జరిగిందని వ్యవసాయ మార్కెట్లో రైతులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో రైతులు అన్ని విధాలుగా మోసపోయారని కానీ ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు గింజ కటింగ్ లేకుండా సజావుగా కొనుగోళ్లు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్, డైరెక్టర్లు, సింగిల్ విండో చైర్మన్లు, పట్టణ కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, రైతులు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

**- సబితంలో వనమోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న విప్ :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి మొక్కలను నాటిన రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు. ఈ వన మహోత్సవ కార్యక్రమంలో మొక్కలను నాటే విషయంలో అలాగే మొక్కల పంపిణీ విషయంలో పలు సూచనలు సలహాలు అందించి పూర్తి స్థాయిలో మొక్కల సంరక్షణ చేసి వాటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ప్రభుత్వ విప్ విజయరమణ రావు ఆదేశించారు. అలాగే మొక్కల పెంపకం మరియు వాటి సంరక్షణను ఎప్పటికప్పుడు రికార్డు చేసుకోవాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, అటవీ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన 600 యూరియా బస్తాలు స్వాధీనం

**- పోలీస్ అదుపులో నిందితుడు**



పెద్దపల్లి,ఆగస్టు 25(జనంసాక్షి) : అక్రమంగా నిల్వ ఉంచిన 600 యూరియా బస్తాలను టాస్క్‌ఫోర్స్, పెద్దపల్లి రూరల్ పోలీసులు సంయుక్తంగా స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో ఒకరిని అదుపులోకి తీసుకున్నారు.రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాలు మేరకు టాస్క్ ఫోర్స్ ఏసిపి శ్రీనివాసులు నేతృత్వం లో పెద్దపల్లి జోన్ పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోనికు లికాసులపల్లి గ్రామంలో నిహకా ఫార్మర్స్ సర్వీస్ సెంటర్ లో యూరియా బస్తులనిలి అక్రమంగా డంప్ చేసి నిల్వ ఉంచినట్లు నార్కోటిక్/టాస్క్‌ఫోర్స్ టీమ్ కి వచ్చిన నమ్మదగిన సమాచారం టాస్క్‌ఫోర్స్ ఎస్ ఐ దీకొండ రమేష్, లక్ష్మణ్ రావు, పెద్దపల్లి రూరల్ ఎస్ ఐ మధుకర్ ఆధ్వర్యంలో, పెద్దపల్లి మండల వ్యవసాయ అధికారి కలిసి కాసులపల్లి గ్రామంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అదెపు సంపత్ (43),తండ్రి సత్యనారాయణ, కాసులపల్లి గ్రామం, పెద్దపల్లి మండలంను అదుపులోకి తీసుకుని, అతని వద్ద నుంచి 600 యూరియా బస్తాలను స్వాధీనం చేసుకున్నారు. ఒక్కో బస్తా బరువు 50 కిలోలు కాగా, ఒక్కో బస్తా విలువ రూ.600 చొప్పున మొత్తం స్వాధీనం చేసుకున్న యూరియా విలువ రూ.3,60,000గా ఉంటుంది. తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం అదుపులోకి తీసుకున్న వ్యక్తి, స్వాధీనం చేసుకున్న యూరియా బస్తాలను పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓకు అప్పగించడమైనది. ఈ ఘటనపై పోలీసులు తదుపరి దర్యాప్తు, చట్టపరమైన చర్యలు చేపట్టడం జరుగుతుంది.

## టాస్క్ శిక్షణతో యువతకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణారావు**

**- టాస్క్ శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి**



పెద్దపల్లి,ఆగస్టు 25 (జనంసాక్షి) : "పెద్దపల్లి జిల్లాలోని యువత టాస్క్ ద్వారా అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని మెరుగైన ఉద్యోగ అవకాశాలను పొందాలి" అని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు సూచించారు.మంగళవారం టాస్క్ పెద్దపల్లి రీజనల్ సెంటర్ ఇన్‌చార్జ్ కౌశల్యతో ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రీజనల్ సెంటర్‌లో నిర్వహిస్తున్న వివిధ శిక్షణ కార్యక్రమాలు, యువతకు కల్పిస్తున్న ఉద్యోగ అవకాశాలు, శిక్షణ పొందిన విద్యార్థుల ప్లేస్‌మెంట్ వివరాలను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ విజయ రమణా రావు మాట్లాడుతూ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతలో నైపుణ్యాలను పెంపొందించేందుకు టాస్క్ అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలను మరింత మంది యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిక్షణ ద్వారా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని మెరుగైన ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలని తెలిపారు. టాస్క్ ద్వారా శిక్షణ పొందిన విద్యార్థులు ఫాక్స్‌కాన్‌తో పాటు వివిధ ప్రముఖ కంపెనీలలో ఉద్యోగాలు పొందడంపై ప్రభుత్వ విప్ హర్షం వ్యక్తం చేసి, వారిని అభినందించారు. శిక్షణతో పాటు విద్యార్థులకు మెరుగైన ప్లేస్‌మెంట్ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల యువతకు కూడా టాస్క్ ద్వారా అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలు, ఉద్యోగ అవకాశాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని ప్రభుత్వ విప్ తెలిపారు. మరింత మంది యువత టాస్క్ శిక్షణ కార్యక్రమాల్లో చేరేలా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం టాస్క్ పెద్దపల్లి రీజనల్ సెంటర్ ఇన్‌చార్జ్ కౌశల్య రీజనల్ సెంటర్‌లో కొనసాగుతున్న శిక్షణ కార్యక్రమాలు, విద్యార్థుల పురోగతి,ఉద్యోగ అవకాశాలు, ప్లేస్‌మెంట్ వివరాలు, భవిష్యత్ కార్యాచరణకు సంబంధించిన అంశాలను ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే శ్రీ విజయరమణారావుకు వివరించారు.

ఫోటో 25 పెద్దపల్లి 07

## ఈ నెల 27 న చలో కలెక్టరేట్ మహాధర్నాకు తరలిరండి

**– జే ఏ సీ చైర్మన్ బొంకూరి శంకర్**

పెద్దపల్లి,ఆగస్టు 25(జనంసాక్షి) : తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం (టీజీఈ జేఏసీ,) రాష్ట్ర కమిటీ ప్రకటించిన ఉద్యమ కార్యాచరణలో భాగంగా నేడు జిల్లా వ్యాప్తంగా బొంకూరి శంకర్ ఆధ్వర్యంలో అవగాహన సమావేశాలు విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మిక సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు.జిల్లా నాయకులందరూ మొదట జిల్లా పరిషత్ హై స్కూల్ (బాయ్స్), పెద్దపల్లి నుండి ప్రారంభించి, కలెక్టరేట్ లోని ట్రెజరీ కార్యాలయం, అగ్రికల్చర్ కార్యాలయం, ఎడ్యుకేషన్ కార్యాలయం, మెడికల్ కార్యాలయం, డీ ఆర్ డీ ఏ కార్యాలయం, జిల్లా పరిషత్ హై స్కూల్, అప్పన్నపేట, జిల్లా పరిషత్ హై స్కూల్, బేగంపేట్, మంథని యూనిట్ సమావేశం, జిల్లా పరిషత్ హై స్కూల్, మంథని వరకు పర్యటించి ఉపాధ్యాయులను, అన్ని శాఖల ఉద్యోగులను ఉత్సాహపరిచారు. ఉద్యోగులందరూ, ఉపాధ్యాయులందరూ కూడా నాయకులకు ప్రతి చోట నీరాజనాలు పలికి, మహాధర్నాలో తమ విధిగా పాల్గొంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీజీఈ జేఏసీ పెద్దపల్లి జిల్లా చైర్మన్ జిల్లా అధ్యక్షులు బొంకూరి శంకర్ మాట్లాడుతూ, ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం అన్ని సంఘాలు ఒకే వేదికపై ఐక్యంగా నిలవడం చారిత్రాత్మకమని అన్నారు. పి ఆర్ సి అమలు, పెండింగ్‌లో ఉన్న 6 ఏ లు లు విడుదల, సిపిఎస్ రద్దు చేసి ఓ పి ఎస్ పునరుద్ధరణ, హెల్త్ కార్డుల సమర్థ అమలు,

# 2బిహెచ్‌కే ఇళ్లను వెంటనే అర్హులైన లబ్ధిదారులకు కేటాయించాలి

**కలెక్టర్ కోయ శ్రీహర్ష**

- ఓదెల, కాల్వశ్రీరాంపూర్, రామగుండం, మంథని, పెద్దపల్లిలోని 2బిహెచ్‌కే ఇళ్లను పూర్తిస్థాయిలో కేటాయించాలి
- ఇందిరమ్మ ఇళ్ల రెండో విడతకు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలి

పెద్దపల్లి,ఆగస్టు 25(జనంసాక్షి) : జిల్లాలో ఓదెల, కాల్వశ్రీరాంపూర్, రామగుండం, మంథని,పెద్దపల్లి ప్రాంతాల్లో నిర్మించిన 2బిహెచ్‌కే ఇళ్లను పూర్తిస్థాయిలో అర్హులైన లబ్ధిదారులకు కేటాయించేలా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలి అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. జిల్లాలో గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనులు, నిర్మాణం పూర్తయిన 2బిహెచ్‌కే ఇళ్ల కేటాయింపు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పట్టణ) పథకం, ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణశ్రీతోలి కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలో నిర్మాణం పూర్తయి ఇంకా కేటాయించని 2బిహెచ్‌కే ఇళ్లను వెంటనే అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి కేటాయించాలని అధికారులను ఆదేశించారు. ఓదెల, కాల్వశ్రీరాంపూర్, రామగుండం, మంథని, పెద్దపల్లి ప్రాంతాల్లో నిర్మించిన 2బిహెచ్‌కే ఇళ్లను పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు కేటాయించేలా తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. నిర్మాణం పూర్తయిన ఇళ్లు ఖాళీగా ఉండకుండా అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, వారికి ఇళ్లను కేటాయించే ప్రక్రియను ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇందు కోసం సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో అవసరమైన పరిశీలన, ధ్రువీకరణ ప్రక్రియలను వేగవంతం చేయాలని సూచించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పట్టణ) పథకం కింద కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు పొందేందుకు అవసరమైన లబ్ధిదారుల వివరాలన్నింటినీ సెప్టెంబర్ 5, 2026లోగా ఎంఐఎస్ పోర్టల్‌లో తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. లబ్ధిదారుల వివరాల నమోదు, డేటా అప్‌లోడ్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు లేకుండా సంబంధిత అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ల రెండో విడతకు సంబంధించి అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకం ద్వారా ప్రయోజనం అందేలా క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి, అర్హులైన వారిని పారదర్శకంగా ఎంపిక చేయాలని సూచించారు. గృహ నిర్మాణ శాఖకు సంబంధించిన పథకాల పురోగతిని అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు త్వరితగతిన అందేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పీడీ హౌసింగ్ పి. పవన్ కుమార్, గృహ నిర్మాణ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఫీజు రియంబర్స్మెంట్ విద్యార్థులకు శాపంగా మారింది




- కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీలు విద్యార్థులను మోసం చేస్తున్నాయి
- విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న సీఎం రేవంత్ రెడ్డి
- రాహుల్ గాంధీ తీరు మారాలి. ప్రజల్లో కాంగ్రెస్ విశ్వాసం కోల్పోయింది
- వెంటనే 13వేల కో ట్ల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి
- బిజెపి ఫీజు బకాయి బిజెపి లడాయి కార్యక్రమం
- విలేకరుల సమావేశంలో బిజెపి సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే గుజ్జుల ధ్వజం

**సుల్తానాబాద్,ఆగస్టు 25(జనంసాక్షి) :**
ఫీజు రియంబర్స్మెంట్ పథకం నిరుపేద విద్యార్థుల పాలిట శాపంగా మారిందని, సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతూ వారి జీవితాన్ని నాశనం చేస్తున్నారని,గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ, నేడున్న కాంగ్రెస్ పార్టీ రెండు పార్టీలు దొందు దొందేనని,కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు 13 వేల కోట్లు వెంటనే విడుదల చేయాలని బిజెపి సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి ధ్వజమెత్తారు.మంగళవారం స్థానిక వైశ్య భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో గుజ్జుల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తమ సమస్యల పరిష్కారం కోసం తిరుగుతున్నారని,ప్రజా సమస్యలను పక్కనపెట్టి కేవలం నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వాన్ని విమర్శించడానికి పరిమితం అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ రెండు విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్నాయని విమర్శించారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి దూర దృష్టితో నిరుపేద విద్యార్థిని విద్యార్థుల కోసం ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టినా,అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు కళాశాలల యాజమాన్యానికి ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వక యాజమాన్యాలు ఇబ్బందులకు గురిచేస్తూ ఉన్నాయని, ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేస్తామంటే అధికారంలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం, అనుమతులు ఇవ్వక భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని, చివరికి బిజెపి రాష్ట్ర చీఫ్ రామచంద్ర రావు బిజెపి పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రెండు రోజుల ఫీజు బకాయి బిజెపి లడాయి నిరసన కార్యక్రమానికి పునుకోగా, 3000 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేశారని తెలిపారు.రాష్ట్ర బడ్జెట్ రెండు లక్షల 60 వేల కోట్ల బడ్జెట్ ఉండగా, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయక ఇంకా రెండు సంవత్సరాల బకాయిలు ఉన్నాయని తెలిపారు. రెండున్నర సంవత్సరాల లోనే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని,వీడు పోతే వాడు, వాడు పోతే వీడు అన్న చందంగా రాష్ట్రంలో అధికారంలోకి వస్తూ కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీ లు అసమర్థతతో విద్యార్థిని విద్యార్థుల జీవితాలు నాశనం అవుతున్నాయన్నారు. 140 కోట్ల మంది హిందువుల మనోభావాలు కాపాడుతున్న నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి రాహుల్ గాంధీ యువకులను రెచ్చగొడుతూ ఈ దేశ సంస్కృతి సంప్రదాయాలను మంట కలుపుతున్నారని ధ్వజమెత్తారు. అధికారంలోకి రాకముందు రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు,ఇప్పుడున్న పరిస్థితులను ప్రజలు గమనిస్తున్నారని, రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు.ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేసేంతవరకు తాను ఉద్యమాలు చేస్తానని, స్థానికంగా ఉంటానని రామకృష్ణారెడ్డి తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గమైన ఆలోచనలను మాని, మంచిని గుర్తించాలని ప్రభుత్వ విధానాలను మార్చుకోవాలని గుజ్జుల రామకృష్ణారెడ్డి సూచించారు.విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు, పల్లె సదానందం, శనిగరపు రమేష్, గర్రెపల్లి నారాయణస్వామి,కామణి రాజేంద్రప్రసాద్,మున్సిపల్ బిజెపి అధ్యక్షులు,కుకట్ల నాగరాజు, వేల్లంపల్లి శ్రీనివాసరావు,ఎల్లంకి రాజన్న, మోటం నర్సింగం,చాత్రాజ్ రమేష్,జంగా చక్రధర్ రెడ్డి,కందునూరి తిరుపతి,కొమ్ము తిరుపతి యాదవ్,నాగుల మల్యాల తిరుపతి,పర్శ సమ్మయ్య,పల్లె ఓదెలు,భూషణ వేణి శ్రీనివాస్,లంక శంకర్,కంకణాల జ్యోతిబస్, గజ బీమ్ కార్ పవన్,చిట్టవేణి సదయ్య,

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థి



**సుల్తానాబాద్,ఆగస్టు 25(జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ఇండియన్ పబ్లిక్ పాఠశాల (ఐపీఎస్) విద్యార్థి ఎం. అక్షిత్‌కుమార్ ప్రతిభ కనబరిచాడు. అండర్-16 బాలుర లాంగ్‌జంప్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించాడు. ఈ నెల 26, 27 తేదీల్లో హనుమకొండలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో అక్షిత్ కుమార్ పాల్గొననున్నాడు.విద్యార్థి ప్రతిభ పై పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్‌కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణప్రియ హర్షం వ్యక్తం చేసి అభినందించారు. రాష్ట్ర, జాతీయ స్థాయిల్లోనూ రాణించి పాఠశాలకు,సుల్తానాబాద్‌కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.విద్యార్థికి శిక్షణ అందించిన కోచ్ సత్యంను అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సునీత, మేనేజర్ శివ, పీఈటీలు సతీష్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఆరుతడి పంటలపై దృష్టి సారించాలి

**సుల్తానాబాద్,ఆగస్టు 25(జనంసాక్షి) :**
మండలంలోని,కనుకుల రైతు వేదికలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ వారి ఆధ్వర్యంలో రైతులకు ఆరుతడి పంటల ప్రాధాన్యం,వరి పత్తి పంట సాగు పై రైతు వేదికలో ఆత్మ-వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఆరు తడి పంటల ప్రాధాన్యం, వరి పత్తి పంటల సాగు యాజమాన్య పద్ధతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కునారం వ్యవసాయ శాస్త్రవేత్త డా. సతీష్ చంద్ర మాట్లాడుతూరైతులకు ఈ సీజన్ ఎల్ నినో ప్రభావం వల్ల ఉండబోయే నీటి ఎద్దడిని తట్టు కోవడానికి ఆరుతడి పంటల సాగు చేయాలని సూచించారు.వరి పత్తి పంటల లో విత్తన శుద్ధి మొదలు వివిధ దశలలో ఎరువులు,పురుగు మందుల వాడకం పై అవగాహన కల్పించారు.మండల వ్యవసాయ అధికారి పైడితల్లి మాట్లాడుతూ, వ్యవసాయం లో భూసార పరీక్ష ప్రాధాన్యం భూమి సారాన్ని కాపాడుకోవడం,ఖర్చులు తగ్గించుకోవడం పంటల దిగుబడిని పెంచుకోవడం వంటి అంశాలపై వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కర్రె కవిత,ఏఈవోలు పద్మ,అనూష,ఆనంద్,రవితేజ,రాజు,ప్రశాంత్ పలువురు రైతులు పాల్గొన్నారు.



# కమలంలో కలవరం!!

- బిజెపి లో భగ్గుమన్న వర్గ విభేదాలు
- ఒకే రోజు రెండు ప్రెస్ మీట్ లు
- బిజెపిలో ఎవరికి వారే యమునా తీరే!!!
- క్రమశిక్షణ ఎక్కడా? రామకృష్ణారెడ్డి ప్రెస్ మీట్ కు డుమ్మా కొట్టిన పలువురు బిజెపి నేతలు!!



సుల్తానాబాద్,ఆగస్టు 25(జనంసాక్షి) : పెద్దపల్లి బిజెపి అసెంబ్లీ నియోజకవర్గంలో జాతీయ పార్టీ కమలం,బిజెపిలో ఆధిపత్య వర్గ పోరు విభేదాలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి.సీనియర్ బిజెపి నేత మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి మంగళవారం స్థానిక వైశ్య భవన్ లో రాష్ట్ర బిజెపి అధిష్టానం ఆదేశాల మేరకు ఫీజు బకాయి బిజెపి లడాయి అనే అంశంపై ప్రెస్ మీట్ ఏర్పాటు చేయగా,ఇంకో వర్గం నాయకులు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్, బిజెపి మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్,స్థానిక ఎస్సార్ గార్డెన్లో ఇదే అంశంపై ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం వర్గ విభేదాలకు ఆజ్యం పోశాయి. జాతీయ పార్టీ బిజెపిలో రోజురోజుకు వర్గ విభేదాలు ఎక్కువై నాయకులు పెరిగిపోవడంతో కార్యకర్తలు నాయకులు, పార్టీ శ్రేణులు అయోమయంలో పడుతున్నారు. అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతుండడంతో బిజెపిలో వర్గాలుగా ఏర్పడి పార్టీ ప్రతిష్టకు దెబ్బతీస్తున్నారని పలువురు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. క్రమశిక్షణ కలిగిన బిజెపి పార్టీలో అన్ని వర్గాలు, సమన్వయంతో పని చేయడం లేకపోగా, వర్గ విభేదాలకు ఆజ్యం పోయడం ఎంతవరకు సమంజసం అని పలువురు వాపోతున్నారు. పార్టీకి నష్టం కలిగించే కార్యక్రమాలతో రానున్న ఎన్నికల్లో బిజెపికి నష్టం జరిగే పరిస్థితులు ప్రభావాలు ఉన్నాయని పలువురు వాపోతున్నారు. గతంలో గుజ్జుల రామకృష్ణారెడ్డి వర్గం పెద్దపల్లిలో బలంగా ఉండేదని, గుజ్జుల నియోజకవర్గం లో పర్యటించకపోవడంతో,నాయకులు కార్యకర్తలు వర్గాలుగా విడిపోయి,ఎవరికి వారే యమునా తీరే అన్న విధంగా తయారయ్యారు. నేడు పలువురు నేతలు బిజెపిలో చేరడంతో ఇంకా వర్గ విభేదాలు పెరిగిపోతున్నాయని, పలువురు పార్టీ శ్రేణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా బిజెపి పార్టీలో పెరుగుతున్న వర్గ విభేదాలతో పార్టీకి నష్టం జరిగే ప్రమాదం ఉందని,అధిష్టానం దృష్టి సారించి నష్ట నివారణ చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.



## గట్టెపల్లిలో వనమహోత్సవం

సుల్తానాబాద్,ఆగస్టు 25(జనంసాక్షి) : మండలంలోని గట్టేపెల్లి గ్రామంలో మంగళవారం వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ గుండేటి దేవేందర్,గ్రామ కార్యదర్శి మీనా,పాలకవర్గం ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటారు.పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి,వాటిని సంరక్షించాలని సర్పంచ్ కోరారు.గ్రామాన్ని పచ్చదనంతో నింపేందుకు అందరూ భాగస్వాములు కావాలని సూచించారు.

## బెల్ట్ షాపుల మూసివేతకు సహకరించండి

## - సర్పంచ్ కాంపల్లి సతీష్



**సుల్తానాబాద్,ఆగస్టు 25 ( జనంసాక్షి) :**
మండలంలోని నీరుకుల్ల గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బెల్టు షాపుల మూసివేతకు స్వచ్ఛందంగా అందరు సహకరించాలని గ్రామ సర్పంచ్ కాంపల్లి సతీష్ కుమార్ కోరారు. సెప్టెంబర్ 1 నుండి నీరుకుల్ల గ్రామంలో గ్రామస్తులందరి ఏకాభిప్రాయం మేరకు బెల్టు షాపులను మూసివేస్తామన్నారు. మధ్య రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని సర్పంచ్ కాంపల్లి సతీష్ కుమార్ పిలుపునిచ్చారు.

## విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని..

### - ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రభుత్వం విడుదల చేయాలి..

### - బీజేపీ నాయకురాలు సోమారపు లావణ్య డిమాండ్..



గోదావరిఖని, జనంసాక్షి :
'తెలంగాణ రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వేలాది మంది విద్యార్థుల ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని,వారు ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆధారపడి చదువులు కొనసాగిస్తున్నారని బీజేపీ రాష్ట్ర నాయకురాలు సోమారపు లావణ్య-అరుణ్ అన్నారు. మంగళవారం ఎఫ్‌సీఐ గౌతమ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను సకాలంలో విడుదల చేయాలని లావణ్య-అరుణ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకపోవడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె తెలిపారు.కాలేజీలకు బకాయిలు చెల్లించకపోవడం వల్ల విద్యార్థుల చదువులు, పరీక్షలు, సర్టిఫికెట్లు,తదుపరి విద్యావకాశాలపై ప్రభావం పడే పరిస్థితి ఏర్పడకూడదని ఆమె సూచించారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని,కాలేజీలకు బకాయిలను పారదర్శకంగా చెల్లించాలని, విద్యార్థులకు సకాలంలో స్కాలర్‌షిప్‌లు అందేలా చర్యలు తీసుకోవాలని,రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించిన సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలన్నారు.విద్యార్థుల భవిష్యత్తు రాజకీయాలకు అతీతంగా నడువాలన్నారు.బీజేపీ విద్యార్థుల పక్షాన నిలబడి,ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల విడుదల కోసం ప్రభుత్వంపై ప్రజాస్వామ్య పద్ధతిలో ఒత్తిడి తీసుకువస్తుందని తెలిపారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ ఆలస్యం వద్దు-విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కావాలి అనేది బీజేపీ డిమాండ్ అని లావణ్య అన్నారు.బీజేపీ నిర్వహిస్తున్న 48 గంటల బీజేపీ లాడైకి పెద్దపల్లి జిల్లా తరఫున పూర్తి మద్దతు తెలిపారు.ఈ సమావేశంలో బీజేపీ నాయకులు ఆర్గెల్ శ్రవణ్, కుమారస్వామి, రజిత హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితులను అన్‌ఫిట్ చేయాలి..

### టీబీజీకేఎస్ డిమాండ్..

**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి గని ప్రమాదాలలో గాయపడి, ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్మికులను, కాలుష్యం కోరల్లో చిక్కుకొని అనారోగ్యంతో చికిత్స పొందుతూ మెడికల్ బోర్డు కు హాజరవుతున్న కార్మికులందరికీ (ఇన్వాల్యుడేట్) అన్ ఫిట్ చేయాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా బొగ్గు గనుల్లో జరుగుతున్న ప్రమాదాల నివేదికలో సింగరేణి సంస్థ అగ్రభాగాన ఉందని వారు పేర్కొన్నారు.ప్రకృతి విరుద్ధంగా పనులు నిర్వహించే గని కార్మికులు ప్రమాదాల బారిన పడినప్పుడు, అవయవాలకు,కండరాలకు తగిలిన దెబ్బల వలన కార్మికుడు నిత్యం తీవ్రమైన నొప్పులను అనుభవిస్తూనే విధులకు హాజరవుతున్నారని వారు పేర్కొన్నారు.భూగర్భ గనుల్లో వెలువడే విషవాయువులు,బొగ్గు, బండ దుమ్ము, పని స్థలాలలో అధిక వేడి, గాలి కొరత వలన అనేక ఆరోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని వెల్లడించారు.ఓపెన్ కాస్ట్ గనులలో నడిచే భారీ యంత్రాలు మరియు డిపార్ట్మెంట్ పని స్థలాలలో కూడా విపరీతమైన దుమ్ము, ధూళి వెలువడుతున్నాయని పేర్కొన్నారు. ఇవి కూడా కార్మికుడిని ఊపిరితిత్తులు,కాలేయం, గుండె,నరాల బలహీనత, ఎముకల గట్టితనం లోపించడం,కండరాలు బలహీనపడటం లాంటి అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు.

## ఫోన్ పోయిందా..

# దొంగిలించబడిందా..

- సీఈఐఆర్ పోర్టల్‌ను సద్వినియోగం చేసుకోండి..
- రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా..
- రూ.27.40లక్షల విలువైన 142 సెల్‌ఫోన్లు బాధితులకు అందజేత..

**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సెల్‌ఫోన్‌ను పోగొట్టుకున్నా లేదా దొంగిలించబడినా వెంటనే స్పందించి సీఈఐఆర్ (సీఈఐఆర్) పోర్టల్‌ను సద్వినియోగం చేసుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు.మంగళవారం సెల్‌ఫోన్ల రికవరీకి సంబంధించి పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు సీసీఎస్ ఏసీపీలు రవీందర్,ప్రవీణ్‌కుమార్ నేతృత్వంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ సీసీఎస్,ఐటీ సెల్ బృందాలు సెల్‌ఫోన్ రికవరీ మేళా నిర్వహించాయి. ఈ సందర్భంగా పోగొట్టుకున్న, దొంగిలించబడిన సెల్‌ఫోన్ల ఆచూకీని గుర్తించి,పోలీసులు స్వాధీనం చేసుకున్న 142 సెల్‌ఫోన్లను వాటి యజమానులకు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ దొంగిలించబడిన లేదా పోగొట్టుకున్న సెల్‌ఫోన్ల ఆచూకీని గుర్తించేందుకు సీసీఎస్‌తోపాటు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇప్పటివరకు




10,420 మంది సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదులు నమోదు చేయగా,అందులో 3,717 సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకుని వాటి యజమానులకు అందజేసినట్లు తెలిపారు.గత కొంతకాలంగా సీసీఎస్,ఐటీ సెల్ పోలీసులు ప్రత్యేకంగా శ్రమించి మరో 142 సెల్‌ఫోన్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.సెల్‌ఫోన్ దొంగతనాలు, పోగొట్టుకున్న ఫోన్ల సమస్యల పరిష్కారానికి భారత ప్రభుత్వ టెలికమ్యూనికేషన్స్ విభాగం సీఈఐఆర్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకువచ్చిందని తెలిపారు.ప్రస్తుత జీవనశైలిలో మొబైల్ ఫోన్ అత్యంత కీలకమైన సాధనంగా మారిందని అన్నారు.ఏదైనా సమాచారం తెలుసుకోవాలన్నా, నగదు చెల్లింపులు చేయాలన్నా,ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నా మొబైల్ ఫోన్‌పైనే ఎక్కువగా ఆధారపడుతున్నామని పేర్కొన్నారు.
ఎవరైనా తమ మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకున్నా లేదా దొంగిలించబడినా వెంటనే సీఈఐఆర్ పోర్టల్‌లో సంబంధిత ఫోన్‌ను బ్లాక్ చేయడంతోపాటు,సంబంధిత పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని సీపీ ప్రజలకు సూచించారు.సీఈఐఆర్ పోర్టల్ ముఖ్యంగా పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన మొబైల్ ఫోన్‌లను గుర్తించడంలో ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. పోర్టల్‌లో నమోదు చేసిన ఫోన్ వివరాల ఆధారంగా, ఆ మొబైల్ ఫోన్‌ను ఇతర రాష్ట్రాల్లో లేదా ఇతర నెట్‌వర్క్‌లలో ఉపయోగించకుండా నిరోధించవచ్చని చెప్పారు.దీంతో దొంగిలించబడిన ఫోన్‌ను వినియోగించడం కష్టతరమవుతుందని పేర్కొన్నారు.ఈ విధానం ద్వారా సెల్‌ఫోన్ చోరీలను తగ్గించడంతోపాటు, పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన ఫోన్లను తిరిగి గుర్తించి యజమానులకు అందించే అవకాశం మరింత పెరుగుతుందని సీపీ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (పరిపాలన) కె.శ్రీనివాస్, సీసీఎస్ ఏసీపీలు రవీందర్, ప్రవీణ్‌కుమార్, వై.కృష్ణారెడ్డి, టి.గోపి, పి.బాలాజీవరప్రసాద్,ఐటీ కోర్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్‌గౌడ్, ఎస్ఐలు బి.జీవన్, ఎం.చంద్రశేఖర్, ఎంఏ.నసీర్, ఎం.శివకేశవులు, కె.భాస్కర్ రావు, బి.భూమన్న, బి.శిరీష, శెట్టి లలిత, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యంతో వాహనం నడపాలి

- బాధ్యతతో విధులు నిర్వహించాలి..
- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా..

**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిదిలో పోలీస్ వాహనాలను నడిపే డ్రైవర్లు మరింత నైపుణ్యం, అప్రమత్తత, బాధ్యతతో విధులు నిర్వహించాలనే ఉద్దేశంతో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు "నైపుణ్యంతో వాహనం నడపాలి..బాధ్యతతో విధులు నిర్వహించాలి" అనే నినాదంతో పోలీస్ డ్రైవర్లకు భద్రత, నైపుణ్యం మరియు సేవపై పునశ్చరణ శిక్షణ ఒకరోజు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమానికి పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా హాజరై పోలీస్ డ్రైవర్లకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ పోలీస్ డ్రైవర్లు ఎల్లప్పుడూ ఫిట్‌నెస్,అప్రమత్తత, క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని సూచించారు. డ్రైవర్‌పై అధికారి, సిబ్బంది, ప్రజల భద్రత ఆధారపడి ఉంటుందని, అందువల్ల ఒత్తిడి, భయం, కోపం లేదా అనారోగ్య పరిస్థితుల్లో వాహనం నడపకూడదని స్పష్టం చేశారు.వాహనాన్ని సొంత వాహనంలా భావించి పరిశుభ్రత, నిర్వహణ, సాంకేతిక స్థితిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. వాహనం శుభ్రంగా, క్రమబద్ధంగా ఉండటం డ్రైవర్ క్రమశిక్షణకు ప్రతిబింబమని తెలిపారు.అదేవిధంగా, విధి నిర్వహణలో మాటపై నియంత్రణ, గోప్యత, మంచి ప్రవర్తన పాటించాలని, వాహనంలో జరిగే విషయాలను బయటకు వెల్లడించకూడదని సూచించారు.
పోలీస్ వాహనాలను నడిపే సమయంలో ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, వేగాన్ని నియంత్రిస్తూ అప్రమత్తంగా వాహనాలు నడపాలని సూచించారు.వాహనాల నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి ఉండటంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో సమయస్ఫూర్తితో వ్యవహరించేలా డ్రైవర్లకు శిక్షణ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.పోలీస్ విధుల్లో డ్రైవర్ల పాత్ర ఎంతో కీలకమని కమిషనర్ తెలిపారు.అధికారులు, సిబ్బందిని సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడంతో పాటు అత్యవసర సమయాల్లో వేగంగా స్పందించాల్సిన బాధ్యత డ్రైవర్లపై ఉంటుందన్నారు.ప్రతి ప్రయాణంలో భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, నైపుణ్యంతో, అప్రమత్తతతో మరియు పూర్తి బాధ్యతతో వాహనాలు నడపాలని పోలీస్ కమిషనర్ డ్రైవర్లకు సూచించారు.డ్రైవర్ల సంక్షేమం, వైద్య సదుపాయాలు తదితర అవసరాలను తీర్చేందుకు శాఖ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. మంచి డ్రైవింగ్, క్రమశిక్షణతో పోలీస్ శాఖకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలన్నారు.వీఐపీ కాన్వాయ్‌లో అప్రమత్తతతో వాహనం నడిపి ప్రమాదాన్ని నివారించిన డ్రైవర్ శ్రీనివాస్‌ను సీపీ గారు అభినందించారు.శిక్షణ కార్యక్రమంలో ఎఆర్ ఎసిపిలు ప్రతాప్, రమేష్,ఆర్ఐ



ఎంటిఓ మల్లేశం, రమేష్, ఆర్ఎస్ఐ సరిత, సిసి సందీప్, పోలీస్ అధికారులు, డ్రైవర్లు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



# బిజెపి పోరాట ఫలితమే మూడు వేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల

**- 12 వేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి**

**- ఇచ్చిన హామీలను విస్మరిస్తున్న కాంగ్రెస్. ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోతే బిజెపి ఆందోళన**

**- విలేకర్ల సమావేశంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి యాదవ్,మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ ధ్వజం**



**సుల్తానాబాద్,ఆగస్టు 25(జనంసాక్షి) :** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు 48 గంటల ఆందోళనతో, దిమ్మ తిరిగిన కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి 3000 వేల కోట్ల ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేశారని, వెంటనే మిగతా 12 వేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్, బిజెపి మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ ధ్వజమెత్తారు.మంగళవారం స్థానిక ఎస్ఆర్ గార్డెన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకపోగా,రాష్ట్ర వ్యాప్తంగా నిరుపేద విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు 15 వేల కోట్లు ఇవ్వకుండా విద్యార్థిని విద్యార్థులతో చెలగాటం ఆడుతున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి రాకముందు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చకుండా, విదేశాలకు వెళుతూ, బిజెపి పై విమర్శలు చేయడానికి సరిపోతుందన్నారు. పెట్టుబడుల కోసం వెళ్లి వివాహ కార్యక్రమానికి హాజరు కావడం సీఎం రేవంత్ రెడ్డికే చెల్లుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వం అని చెప్పుకుంటూ నే ప్రజా సమస్యలను పట్టించుకోకుండా, కాలం వెళ్ళదీస్తున్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలను ఇందిరమ్మ ఇండ్ల పేరుతో మభ్యపెడుతున్నారని, ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు సీఎం రేవంత్ రెడ్డి కేవలం ప్రధాని నరేంద్ర మోడీపై విమర్శలు చేయడానికి పరిమితమై పోయారన్నారు. విద్యార్థిని విద్యార్థులకు శాపంగా మారిన ఫీజు రియంబర్స్మెంట్ పథకం నిర్వీర్యమై పోవడంతో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జిల్లా అధ్యక్షుల ఆదేశాల మేరకు ఫీజు బకాయి బిజెపి లడాయి 48 గంటల ఆందోళన కార్యక్రమాలకు రాష్ట్ర బిజెపి కార్యాలయంలో పూ నుకున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా బిజెపి పార్టీ శ్రేణులు విద్యార్థిని విద్యార్థులకు అండగా ఉంటూ ఫీజు రియంబర్స్మెంట్ బ కాయిల కోసం ఉద్యమాలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ బిజెపి పార్టీ ప్రజా ఉద్యమాలు చేయకుండా అనుమతులు ఇవ్వకుండా అణచివేస్తున్నారని ధ్వజమెత్తారు. దీంతో బిజెపి పార్టీ కార్యాలయంలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై తాడో పేడో తెలుసుకోవడానికి 48 గంటల ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుట్టడం తో కాంగ్రెస్ పార్టీలో కదలిక మొదలైందని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్రవ్యాప్తంగా నిరుపేద విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు బకాయిలను వెంటనే కళాశాలల యాజమాన్యాలకు విడుదల చేసి వారిని ఆదుకోవాలని సూచించారు. విద్యార్థుల బకాయిలు విడుదల కాకపోవడంతో విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వక అభ్యర్థిని విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు సర్టిఫికెట్లు ఇవ్వాలని ఆదేశాలు జారీచేసినా, యాజమాన్యాలు స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. జీవో నెంబర్ 97 ను వెంటనే ఉపసంహరించుకొ ని పాలిటెక్నిక్ డిప్లమా విద్యకు ఉన్న ప్రత్యేక గుర్తింపు ఉన్నత విద్య ఉద్యోగ అవకాశాలను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్ తో పాటు, బిజెపి మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్, మాజీ బిజెపి మండల అధ్యక్షులు వేల్పుల రాజన్న పటేల్, మండల ప్రధాన కార్యదర్శులు కోట నాగేశ్వర్ కొల్లూరి సంతోష్ కుమార్ కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు మెండే శంకరయ్య యువ మోర్చా మండల అధ్యక్షులు కొ మ్మిడి రాజేందర్ రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు మల్కా భాగ్యలక్ష్మి, ఓ బి సి మోర్చా అధ్యక్షులు వడ్లకొండ మహేష్ గౌడ్, నాయకులు తీగల అశోక్ గౌడ్, బండారి లత, నల్లవెల్లి శంకర్, ఆకుల శ్రీనివాస్, దాసరి వెంకటేష్, కనుకుంట్ల జోగేందర్, వడ్లకొండ శశివర్ధన్, దాసరి పూర్ణచందర్, ఆగండ్ల శంకర్, నూనె మహేష్ పటేల్,కారంగుల హరీష్, సుబ్బని సురేష్,ఆకుల లక్ష్మణ్, నేరెళ్ల శ్రీనివాస్,సాయి, ఇర్ల ప్రశాంత్,తదితర నేతలు పాల్గొన్నారు.

# పెండింగ్ అభివృద్ధి పనుల ప్రతిపాదనలకు అనుమతులు ఇవ్వాలి..

## రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి..

**గోదావరిఖని, జనంసాక్షి :** పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనుల ప్రతిపాదనలకు వెంటనే అనుమతులు ఇవ్వాలని పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగం ఇంజనీర్-ఇన్-చీఫ్ వై.సాయపరెడ్డిని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి కోరారు.మంగళవారం హైదరాబాద్ లోని పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగం ప్రదాన కార్యాలయంలో స్వయంగా ఆయనను కలిశారు.ఈ సందర్భంగా రామ గుండం నగరంలో యుఐడిఎఫ్ పథకం ద్వారా రూ.50 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ప్రతిపాదించిన పలు రివైజ్డ్ పనులకు సాంకేతిక అనుమతులు, పరిపాలనా మంజూరు ఇవ్వాలని కోరారు.అలాగే డిఎం ఎఫ్‌టి నిధులు రూ.6.85 కోట్లతో ప్రతిపాదించిన నూతన జూనియర్ కళాశాల భవన నిర్మాణం, టియుఎఫ్ఐడిసి పథకం ద్వారా రూ.4 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదించిన శ్మశాన వాటిక అభివృద్ధి పనులకు సంబందించి త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని కోరారు.అంతే కాకుండా గత కొంత కాలంగా నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగంలో ఖాళీగా ఉన్న పోస్టులను కూడా వెంటనే భర్తీ చేసి అభివృద్ధి పనులు చురుగ్గా కొనసాగడానికి సహకరించాలని కోరారు.ఈ మేరకు పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగం ఇంజనీర్-ఇన్-చీఫ్ సానుకూలంగా స్పందించారని మేయర్ తెలిపారు. కాగా మేయర్ అంతకుముందు హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన రాజకీయ, సంస్థాగత అంశాలతో పాటు జిల్లాలో పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలు,ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, నియోజకవర్గాల వారీగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించారని మేయర్ తెలిపారు.కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం,పార్టీ శ్రేణుల మధ్య సమన్వయాన్ని పెంచడం, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించే దిశగా



నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాల్సిన అవసరంపై కూడా చర్చ జరిగిందని తెలిపారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సమావేశంలో సూచించారని తెలిపారు.

ఈ సమావేశానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రామగుండం శాసనసభ్యులు ఎంఎస్ రాజ్‌ఠాకూర్, పిసిసి ప్రదాన కార్యదర్శి శ్రీనుబాబు, నాయకులు ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి,గంప వేణుగోపాల్ హాజరయ్యారని ఆయన తెలిపారు.



### పల్లె దవఖాన పనులు పరిశీలించిన కౌన్సిలర్ వర ప్రదీప్

**సుల్తానాబాద్,ఆగస్టు 25(జనంసాక్షి) :** మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డులో నూతనంగా నిర్మాణం అవుతున్న పల్లె దవఖాన పనులను మంగళవారం ఏడవ వార్డు కౌన్సిలర్ ఉట్ల పర ప్రదీప్ సందర్శించి పలుసూచనలు చేశారు.పల్లె దవకాన నిర్మాణం నాణ్యతతో జరగాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. పల్లె దవాఖాన నిర్మాణంతో ఏడవ వార్డుతో పాటు ఆరవ వార్డు ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణ రావు ఆదేశాల మేరకు పల్లె దవఖాన నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్నట్లు వర ప్రదీప్ తెలిపారు.

## శాసనసభ ప్రాంగణంలో బీసీ సంక్షేమ కమిటీ ప్రాథమిక సమావేశం..

గోదావరిఖని, జనంసాక్షి : తెలంగాణ శాసనసభ ప్రాంగణంలో వెనుకబడిన తరగతుల (బీసీ) సంక్షేమ కమిటీ ప్రాథమిక సమావేశం అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశానికి వెనుకబడిన తరగతుల సంక్షేమ కమిటీ ఛైర్మన్ మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అధ్యక్షత వహించారు.ఈ సమావేశానికి తెలంగాణ శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి,శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు,శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు.ఈ సమావేశంలో శాసనసభ, శాసనమండలికి చెందిన కమిటీ సభ్యులైన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.సమావేశ అనంతరం వెనుకబడిన తరగతుల సంక్షేమ కమిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్‌కు ముఖ్య అతిథులు, కమిటీ సభ్యులు, ప్రజాప్రతి నిధులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కమిటీ ఛైర్మన్ మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ తనను ఈ కమిటీ చైర్మన్‌గా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ప్రజలు ఎదుర్కొంటున్న సామాజిక,ఆర్థిక సవాళ్లను నిశితంగా గుర్తించి,సభ్యులందరి సమిష్టి వివేకం మరియు సహకారంతో ఆచరణాత్మకమైన, శాశ్వత పరిష్కారాలను కనుగొనడం మనందరి బాధ్యత అని ఆయన అన్నారు.రాబోయే రోజుల్లో ప్రస్తుత సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు సమీక్షించడం, విద్య, ఉపాధి, ఆరోగ్య సౌకర్యాలలో ఉన్న లోపాలను గుర్తించడం, వెనుకబడిన తరగతుల సామాజిక,ఆర్థిక సాధికారత కోసం కొత్త చర్యలను సిఫార్సు చేయడం, అలాగే ప్రభుత్వ ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆలస్యం లేకుండా చేరేలా చూడటమే తమ ప్రధాన ప్రాధాన్యతలని ఆయన వివరించారు.

# సింగరేణి కార్మికులతో ముందస్తు రాఖీ వేడుకలు..



**గోదావరిఖని, జనంసాక్షి :** రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని జీడీకే.2వ గని ఆవరణలో సింగరేణి కార్మికులతో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి ముందస్తు రాఖీ వేడుకలను మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా సింగరేణి కార్మికులకు రాఖీలు కట్టారు.రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆమె మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో ఎంతో విశిష్టమైన పండుగ అని అన్నారు.అన్నాచెల్లెళ్లు,అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమ,ఆప్యాయత,అనుబంధం,పరస్పర రక్షణకు రాఖీ పండుగ ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.రాఖీ కేవలం ఒక దారం కాదని, ఆత్మీయ బంధాలకు, పరస్పర నమ్మకానికి ప్రతీక అని అన్నారు.'సింగరేణి కార్మికులు భూమి పొరల్లోకి వెళ్లి, ప్రాణాలను ఫణంగా పెట్టి బొగ్గును వెలికి తీస్తారన్నారు.వారు సురక్షితంగా తిరిగి బయటకు వచ్చే వరకు వారి ప్రాణాలకు ఎలాంటి గ్యారెంటీ ఉండదని పేర్కొన్నారు.అలాంటి అత్యంత ప్రమాదకరమైన పరిస్థితుల్లోనూ తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా బొగ్గును వెలికి తీసి దేశానికి,రాష్ట్రానికి వెలుగునిచ్చే సింగరేణి కార్మికుల సేవలు, త్యాగాలు వెలకట్టలేనివని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనగామ మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య,లక్ష్మీనగర్ మండల అధ్యక్షురాలు ఊరగొండ అపర్ణ, కోడూరి రమేష్, తడగొండ నరసయ్య, బండారి, ఆకునూరి రమేష్, శ్యామ్, బియ్యాల మహేందర్, బూడిద హర్ష, జక్కుల పద్మ-ప్రవీణ్, కొట్టే నరేష్, చింతం అంజి, ఎల్తూరి సరిత-రాజయ్య, మీసవికాస్ తదితరులు పాల్గొన్నారు.